


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 114: బుధవారం 10 డిసెంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

## ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి

భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రకటన

ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ

స్వాగతించిన ప్రధాని నరేంద్రమోడీ



మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్‘ నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్ల అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు.

3

## రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు

“ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించిన అసైన్డ్ భూములపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5,74,908 ఎకరాల అసైన్డ్ భూముల వివరాలను పునఃపరిశీలించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం అమరావతిలో రెవెన్యూ శాఖ పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఫ్రీహోల్డ్ విధానంతో పాటు 22ఏ (బి-ఫారం) రీసర్వే, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై ఈ సమీక్షలో చర్చించారు.”



### రెవెన్యూ సేవలను మరింత సులభతరం

**ఆటో మ్యుటేషన్ జరగాల్సిందే**

**2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి**

**రెవెన్యూ అధికారులతో సీఎం చంద్రబాబు**

**పాస్‌పోర్ట్ తరహా కార్యాలయాలను ఏర్పాటు చేస్తామన్న మంత్రి**

**అమరావతి :** రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయాలని ఆ శాఖ ఉన్నతాధి కారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఆటో మ్యుటేషన్ జరగాలని ఆయన పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలని ఆయన ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తోపాటు ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని ఈ సందర్భంగా వారికి సూచించారు. రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని వారికి తెలిపారు. ప్రతి నెలా రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహిస్తానని వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో

మిగతా 2 లో



## నాలుగు నెలల్లో వృద్ధిరేటు పెంపు

నేడు అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

2

## 11 నుంచి అటల్ సందేశ్ యాత్ర

అభినందనలు తెలిపిన చంద్రబాబు

ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్

2



## నన్ను కూర్చోబెట్టేది ఎవరు?

మీ వల్లే వందేమాతరానికి అన్యాయం

కాంగ్రెస్‌వి బుజ్జగింపు రాజకీయాలు

ప్రతిపక్షాలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్

లోక్‌సభలో సహనం కోల్పోయిన రక్షణ మంత్రి

3లో



## రాజ్యాంగాన్ని గుప్పిట్లో పెట్టుకునే కుట్ర

ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి రాజ్యాంగ వ్యవస్థలు

సర్‌పై చర్చలో రాహుల్ ఘాటు విమర్శలు

3లో



## వ్యక్తిగత వైరమే టారీఫ్ పెంపుకు కారణం

రష్యా చమురు కొనుగోళ్లు కారణం కాదు

ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

3లో

## ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత

పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు

ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సీఈవో



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన

మిగతా 3 లో




## ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి

ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మను కోరిన లోకేష్

విజయవంతంగా లోకేష్ పర్యటన

**అమరావతి :** మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు

మిగతా 2 లో

## సంస్కృత విశ్వవిద్యాలయంలో దారుణం



లైంగిక వేధింపుల కేసులో ఇద్దరు ప్రొఫెసర్ల అరెస్ట్

2లో

## తిరుమల పరకామణి చోరీ కేసు





హైకోర్టుకు మరో నివేదికను సమర్పించిన సీఐడీ

2లో

## జపాన్‌లో భారీ భూకంపం





రిక్టార్ స్కేల్‌పై 7.2 తీవ్రత నమోదు

భారీగా ఎగసిపడుతున్న రాకాసి అలలు

సునామీ హెచ్చరికలు జారీ!

**హొక్కైడో :** జపాన్ తీరంలో తీవ్ర భూకపం తలెత్తింది. భూకంపం తీవ్రత రిక్టార్ స్కేల్‌పై దాదాపు 7.2గా నమోదైంది. సముద్రం అలలు 10 అడుగుల మేర ఎగసిపడుతున్నాయి. దీంతో

మిగతా 3 లో

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక


# రెవెన్యూ సేవలను మరింత సులభతరం

మొదటి పేజీ తరువాయి

జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తం అయ్యేలా వ్యవస్థను రూపొందిస్తు న్నామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. గత పాలకులు చేసిన పాపాల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగు తున్నాయని మండిపడ్డారు. ఏడాదిన్నరగా వైసీపీ ప్రభుత్వ పాపాలు కడిగేందుకు కృషి చేస్తున్నందు వల్లే ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకునేందుకు గత పాలకులు అస్తవ్యస్తం చేసిన విధానాలు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తున్నాయని పేర్కొన్నారు. 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశామని వివరించారు. అవినీతి,అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం చంద్రబాబు సూచించారన్నారు. జాయింట్ కలెక్టర్లు లేని జిల్లాలకు వెంటనే వారిని నియమించాలని సీఎం ఆదేశించారని చెప్పారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పని చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. భూ సమస్యలన్నింటికీ ఇకపై జాయింట్ కలెక్టర్లదే బాధ్యత అని మంత్రి అనగాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 'జీరో ఎర్రర్ రెవన్యూ వ్యవస్థ' ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సచివాలయంలో రెవెన్యూశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి.. కీలక సూచనలు చేసినట్లు తెలిపారు. స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్యమని సీఎం చెప్పారని మంత్రి తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్టు కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం ఆదేశించారన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా.. అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన తప్పుల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగుతు న్నాయని విమర్శించారు. ' గత పాలకులు చేసిన అస్తవ్యస్తవిధానాలు ఇప్పుడిప్పుడే ఓ కొలిక్కి




వస్తున్నాయి. మొత్తం 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశాం. జేసీలు లేని జిల్లాలకు వెంటనే జేసీలను నియమించాలని సీఎం ఆదేశించారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. భూ సమస్యలన్నింటికీ ఇక జేసీలదే బాధ్యత చెప్పారు' అని అనగాని వెల్లడించారు. 22ఏ, ఫ్రీ హోల్డ్ సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉ న్నామని అనగాని పేర్కొన్నారు. భూ వివాద రహిత ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దేందుకు ప్రతి బుధవారం కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై గురువారం మంత్రి వర్గ ఉ పసంఘం భేటీకానున్నట్లు తెలిపారు.

## నాలుగు నెలల్లో వృద్ధిరేటు పెంపు

### నేడు అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి :** రానున్న నాలుగు నెలల్లో వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు చేయాల్సిన ప్రణాళికలపై సిఎం చంద్రబాబు దృష్టి సారించారు. ఈ మేరకు అధికారులతో చర్చించనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులతో పాటు వివిధ విభాగాల హెచ్‌వోడీలతో బుధవారం వెలగపూడి సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో కీలక సమావేశం జరగనుంది. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.45 వరకూ వారితో సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. రానున్న నాలుగు నెలల్లో వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు చేయాల్సిన ప్రణాళికలపై ఈ సందర్భంగా చర్చించనున్నారు. జీఎస్డీపీ, కేపీఐ, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్, డేటా డ్రివెన్ గవర్నెన్స్ అంశాలపై సీఎం చంద్రబాబు అధ్యక్షతన చర్చ జరగనుంది. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల్లో సాధించిన ఆర్థిక ఫలితాలపై సైతం ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఇక మూడు, నాలుగు త్రైమాసికాల్లో సాధించాల్సిన లక్ష్యాలపై అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేయనున్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు, ప్రభుత్వం అందించే పౌరసేవలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో సంతృప్త స్థాయిపై చర్చించనున్నారు. ఫైళ్ల క్లియరెన్సు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, అవేర్, డేటా లేక్, ఐటీ అప్లికేషన్లపై ఈ సమావేశంలో ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఇక ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులు వాటి పరిష్కారంపై హెచ్‌ఓడీలకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేయనున్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు వాటి ఫలితాలపై కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న రుణాలు, వాటి రీస్ట్రక్చరింగ్ అంశంపై శాఖల వారీగా సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు.

# 11 నుంచి అటల్ సందేశ్ యాత్ర

### అభినందనలు తెలిపిన చంద్రబాబు

### ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్

**అమరావతి :** వాజ్ పేయి స్ఫూర్తిని యువతలో నింపేలా 'అటల్ సందేశ్... మోదీ సుపరిపాలన' యాత్ర తలపెట్టిన బీజేపీ కార్యవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. మంగళవారం ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు చేపట్టే 'అటల్ సందేశ్ - మోదీ సుపరిపాలన' యాత్రలో పాల్గొనాలని నేతలకు పిలుపునిచ్చారు. రాజకీయ భీష్మునిగా భావించే అటల్ జీ శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషమన్నారు. దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయి నాంది పలికారని... ఆయన తీసుకొచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి మంచి పునాదిని వేశాయని గుర్తుచేశారు. వాజ్ పేయి అజాత శత్రువని, ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని దేశానికి ఇచ్చారని అన్నారు. ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన వాజ్ పేయి.. కష్టంతో ఎదిగి దేశానికి నాయకత్వం వహించార న్నారు. 9 సార్లు లోక్‌సభకు, 2 సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యా రంటేనే ఆయన గొప్పతనం తెలుస్తోందని సీఎం వెల్లడించారు. 18 ఏళ్ల వయసులో క్విట్ ఇండియా ఉ ద్యమంలో పాల్గొన్నారని.. 1998లో పోఖ్రాన్?2 అణు పరీక్షలు జరిపి భారతదేశ శక్తిని చాటారని కొనియాడారు. కార్గిల్ యుద్ధంతో శత్రువుకు తిరుగులేని సమాధానం ఇచ్చారన్నారు. వాజ్ పేయి హయాంలో వచ్చిన స్వర్ణ చతుర్భుజి హైవే ప్రాజెక్టు దేశ దశ దిశ మార్చిందన్నారు. తనకు వ్యక్తిగతంగా కూడా ఆయనతో అనుబంధం ఉందని.. రాష్ట్రాభివృద్ధిలో ఆయన నాడు ఎంతో సహాయం చేశారని తెలిపారు. రాష్ట్రం కోసం ఏది అడిగినా కాదనేవారు కాదన్నారు. ప్రజలకు పనికొచ్చే పనులు ఏం చెప్పినా చేస్తారని.. పాలసీల రూపకల్పన గురించి చాలా త్వరగా నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. టెలీ కమ్యూనికేషన్ రంగం, విమానయాన రంగంలో సంస్కరణలకు నాంది పలికారన్నారు. సుపరిపాలన ఏ విధంగా ఉండాలో ఎన్టీఆర్, వాజ్ పేయిను చూస్తే అర్థమవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ కూడా విశిష్టమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని... పట్టుదల, అనునిత్యం మంచి చేయాలనే ఆలోచనతో ఉ ండేవారని ముఖ్యమంత్రి అన్నారు. నాడు అణు పరీక్షలు అయినా, నేడు సింధూర్ అయినా... నాడు చతుర్భుజి అయినా నేడు సాగరమాల అయినా అవి ఎన్డీయే పాలనలో విజయవంతమైన కార్యక్రమాలని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా దేశాన్ని 2047కు నెంబర్ వన్ చేసేందుకు పని చేస్తున్నారన్నారు. 2047 నాటికి ఇండియా, ఇండియన్స్ నెంబర్ వన్ స్థానానికి వెళ్తారని ధీమా వ్యక్తం చేశారు. వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొని విజయవంతం చేయాలని... 'అటల్ సందేశ్ - మోదీ సుపరిపాలన' కార్యక్రమాన్ని విజయంతం చేయాలని నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

# ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి

మొదటి పేజీ తరువాయి

మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు. ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ స్యాస్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో ఎస్ఎంఈలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 5000 సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు.

ఏపీ ప్రతిపా దనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొ న్నారు. అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా హబ్‌గా శరవేగంగా అభివ ృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్



రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమై న సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిరీ?త సమయంలో నేరుగా ప్రోత్సా హకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టిసారిస్తున్నామని సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్ తెలిపారు. సెమీకండక్టర్లు, ఏఐ, రోబోటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి డీప్ టెక్ రంగాలు, సాస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి ఎంటర్ ప్రైజింగ్ సాఫ్ట్ వేర్, గ్లోబల్ మార్కెట్‌లను అనుసంధానించే స్టార్టప్‌లలో పెట్టుబడులకు తాము ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అరుణ్ కుమార్ వెల్లడించారు.

# శ్రీవారి దర్శనం ఇక మరింత సులభం

### ఏఐ ఆధారిత ఐసీసీసీ కేంద్రం ఏర్పాటు




**అమరావతి :** శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టీటీడీ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను (ఐసీసీసీ) అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలే బ్రహ్మోత్సవాల సందరంగా సీఎం చంద్రబాబు ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కొత్త వ్యవస్థ ద్వారా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలో భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఏ కంపార్ట్‌మెంట్‌లో భక్తులు ఎంతసేపటి నుంచి వేచి ఉన్నారనే వివరాలను ఏఐ టెక్నాలజీతో గుర్తిస్తారు. ఎక్కువసేపు నిరీక్షిస్తున్న వారికి ప్రాధాన్యతనిచ్చి, వారిని త్వరగా దర్శనానికి పంపేలా చర్యలు తీసుకుంటారని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్‌వో మురళీకృష్ణ వివరించారు. భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించినప్పటి నుంచి దర్శనం పూర్తయ్యే వరకు పూర్తి సమాచారం డాష్‌బోర్డులో కనిపిస్తుంది. దర్శనమే కాకుండా, అన్నప్రసాదాల వితరణను కూడా ఈ కేంద్రం సమర్థవంతంగా నిర్వహిస్తుంది. ఎంతమంది భక్తులకు అన్నప్రసాదం అందించారు, ఇంకా ఎంతమందికి అవసరం అనే వివరాలను తెలుసుకుని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తుంది. భద్రతను పెంచేందుకు 250 ఫేస్ రికగ్నిషన్ కెమెరాలను కొనుగోలు చేయనున్నారు. నేర చరిత్ర ఉన్నవారి డేటాను దీనికి అనుసంధానం చేసి, అనుమానితులను సులువుగా గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే తిరుమలకు వచ్చే వాహనాల సమాచారాన్ని పర్యవేక్షిస్తూ, కాలుష్య నియంత్రణకు పాత వాహనాలను నిలిపివేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ.16 కోట్లు ఖర్చు చేయగా, మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.30 కోట్లకు చేరుతుందని అంచనా. ఏడుగురు దాతలు ఈ కేంద్రం నిర్మాణానికి సహకారం అందించారు. ఏడాది పాటు దీని నిర్వహణ బాధ్యతలను కూడా వారే చూసుకోనున్నారు. మొత్తం మీద భక్తులకు ఈ ఆధునిక సాంకేతికతతో తిరుమలలో పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది.

# తిరుమల పరకామణి చోరీ కేసు

### హైకోర్టుకు మరో నివేదికను సమర్పించిన సీఐడీ

**అమరావతి :** తిరుమల పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి మరో నివేదికను హైకోర్టుకు సీఐడీ సమర్పించింది. తిరుమల శ్రీవారి పరకామణి చోరీ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంపై సీఐడీ అదనపు నివేదికను వేసింది. అదనపు నివేదికను మరో రెండు సెట్లను సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు సమర్పించాలని సీఐడీకి హైకోర్టు ఆదేశించింది. లోక్ అదాలత్ అవార్డ్ చట్టబద్ధతను తేల్చేందుకు విచారణ జరువుతున్న సీజే నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలన నిమిత్తం నివేదికలు వారి ముందు ఉంచాలని రిజిస్ట్రీక్రి న్యాయస్థానం స్పష్టీకరించింది. అదనపు నివేదికను పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేసేందుకు తదుపరి విచారణను బుధవారం నాటికి హైకోర్టు వాయిదా వేసింది.కాగా.. అంతకు ముందే పరకామణి చోరీ కేసు రాజీ వ్యవహారం, రవికుమార్ ఆస్తులపై నివేదికలను సీఐడీ అధికారులు సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు అందజేసిన విషయం తెలిసిందే. సీఐడీ నివేదికను తమకు అందజేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న రవికుమార్ తరఫు సీనియర్ న్యాయవాది అభ్యర్థనను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. కాగా.. 2023 ఏప్రిల్ 29న పరకామణి విధుల్లో రవికుమార్ అమెరికన్ డాలర్లను అపహరిస్తూ దొరికిపోయాడు. అయితే తొలిసారి దొంగతనం చేశానంటూ రవికుమార్?తో క్షమాపణ చెప్పించి ప్రభుత్వ లెక్కల ప్రకారం అప్పట్లో 14 కోట్ల 43 లక్షల విలువైన రవికుమార్ ఆస్తులను టీటీడీకి గిఫ్ట్ డీడ్?గా ఇచ్చేలా చేశారు. 2023 జూన్ 19న ఆ మేరకు తీర్మానం చేయడం ఆ తర్వాత 3 నెలలకే కేసును రాజీ కుదర్చడం వెనుక ఉన్న మతలబుపై విచారణ జరిపిన సీఐడీ హైకోర్టుకు నివేదిక సమర్పించింది.

# సంస్కృత విశ్వవిద్యాలయంలో దారుణం

### లైంగిక వేధింపుల కేసులో ఇద్దరు ప్రొఫెసర్ల అరెస్ట్

**తిరుపతి :** తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఒడిశాలోని బాధితురాలి ఇంటి వద్ద విచారణ చేపట్టిన తిరుపతి వెస్ట్ పోలీసులు,యువతి ఇచ్చిన వీడియో స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. ఈ విచారణలో పోలీసులు కీలక వివరాలను రాబట్టినట్టు సమాచారం. ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్.. తనను పలుమార్లు లైంగికంగా వేధించారంటూ.. స్టేట్‌మెంట్‌లో కీలక విషయాలను బాధితురాలు వెల్లడించింది. ఆ వేధింపులు తాళలేక ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైనట్టు చెప్పారు. అయితే.. 'ప్రొఫెసర్ శేఖర్ రెడ్డి వద్ద మన ఇద్దరి వీడియోలు ఉన్నాయి. ఆ వీడియో ఎలా వెళ్లింది' అని ప్రశ్నిస్తూ వేధింపులకు పాల్పడ్డాడని తెలిపింది. కానీ, ప్రొ.శేఖర్ రెడ్డి తనతో ఎప్పుడూ మాట్లాడలేదని పోలీసుల విచారణలో పేర్కొంది బాధితురాలు. బాధిత యువతి ఫిర్యాదు మేరకు వెస్ట్ పోలీసులు తదుపరి చర్యలు చేపట్టారు. విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసులో ప్రధాన నిందితుడైన ప్రొ.లక్ష్మణ్ కుమార్ సహా మరో ప్రొఫెసర్శేఖర్ రెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లోని డీఎస్పీ కార్యాలయానికి తరలించారు.

# నగరి వద్ద రోడ్డు ప్రమాదం

### రెండు కార్లు ఢీకొని ముగ్గురు మృతి

### ఇద్దరు తిరుచానూరు పోటు కార్మికులుగా గుర్తింపు

**తిరుపతి :** రాష్ట్రంలో వరుసగా రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదాల్లో తమ వారిని కోల్పోయి.. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న పరిస్థితి. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నప్పటికీ కూడా అతివేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటిని ప్రమదాలకు కారణాలుగా నిలుస్తున్నాయి. తాజాగా తిరుపతిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం తిరుపతిలోని నగరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు కార్లు పరస్పరం ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతి చెందారు. వీరిలో ఇద్దరు తిరుచానూరు అమ్మవారి ఆలయ పోటు వర్కర్లుగా గుర్తించారు. కార్మికులు ఇద్దరు తిరుపతి నుంచి తిరుత్తనికి కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో నగరి మండలం తడుకు పేట వద్ద ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే మరో కారు డ్రైవర్ కూడా సంఘటనా స్థలంలోనే చనిపోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే ముగ్గురు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పోటు కార్మికుల మృతి.. తిరుచానూరులో ఉన్న మిగిలిన పోటు కార్మికుల్లో విషాదాన్ని నింపింది.

# ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి

**భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి**

**మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రకటన**

**ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ**

**స్వాగతించిన ప్రధాని నరేంద్రమోడీ**



న్యూఢిల్లీ : మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్లు అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఎఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి 17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు. గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026-29) మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యనాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ ఆపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించుకుంటుందని ఆకాంక్షించారు.

# ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

మొదటి పేజీ తరువాయి



సేవలను స్థిరీకరించడం సాధ్యమవు తుందన్నారు. ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈలోగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించేందుకు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. డిసెంబర్ 6 వరకు ప్రభావితమైన విమానాలకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు నూరు శాతం రిఫండ్లు పూర్తి చేసినట్లు ఇండిగో సీఈఓ మంత్రికి వివరించగా.. మిగిలిన మొత్తాలను కూడా త్వరగా వాపస్ చేయాలని ఆదేశించారు. ఇండిగో సేవల్లో ఈ పరిస్థితి తలెత్తకుండా అన్ని మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయానికొచ్చినట్లు మంత్రి తెలిపారు. మునుపటిలానే అన్ని గమ్యస్థానాలను కవర్ చేయాలని విమానయాన సంస్థను ఆదేశించారు. ఛార్జీలపై పరిమితి, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించి మంత్రిత్వశాఖ ఇచ్చిన అన్ని ఆదేశాలను పాటించాలని ఆదేశించారు. ఇదిలావుంటే ఇండిగో సంస్థ తాజా పరిస్థితుల నుంచి బయటపడి సాధారణ స్థితికి చేరుకుందని ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఇండిగో సంస్థలో తలెత్తిన ఇబ్బందుల వల్ల.. అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వేల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయమై క్షమాపణలు కోరారు సీఈఓ. ఇండిగో విమాన సర్వీసుల్లోఇకపై ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని పీటర్ హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇండిగో విమానయాన సిబ్బంది అంతా తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రయాణికులే తమ తొలి ప్రాధాన్యమని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా విమాన సర్వీసులు రద్దవడంతో.. ఇప్పటికే లక్షలాది మంది ప్రయాణికులకు రీఫండ్ చెల్లింపు పక్రియ పూర్తి చేశామని సీఈఓ పేర్కొన్నారు. అలాగే సదరు ప్రయాణికులకు చెందిన లగేజీ సైతం వారి నివాసాలకు చేరవేశామని తెలిపారు. మిగిలిన మరికొన్ని బ్యాగేజీలనూ త్వరలోనే ఆయా ఇళ్లకు చేరుస్తామని, దీనికోసం తగిన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. తీవ్ర ఇబ్బందుల నడుమ.. డిసెంబర్ 5న 700 ÷÷-లట్లైను మాత్రమే నడపగలిగామని సీఈఓ వెల్లడించారు. అయితే.. సోమ, మంగళవారాల్లో పరిస్థితులు కాస్త మెరుగవ్వడంతో మొత్తం 1800 విమానాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుతం.. 138 గమ్య స్థానాలకు ఇండిగో ప్రయాణాలు కొనసాగుతు న్నాయన్న ఆయన.. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం(అ।నిబిసజీ ఉనీలబి)తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. కేంద్రంతో పూర్తి సహకారంతో ముందడగు వేస్తున్నట్టు తెలిపారు.

## ప్రయాణికులు కేంద్రంగా విమానయాన రంగం

**కొలిక్కి వస్తున్న ఇండిగో కార్యకలాపాలు**

**డీజీసీఏ నివేదిక ఆధారంగా ఇండిగోపై చర్యలు**

**లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

**న్యూఢిల్లీ :** భారతదేశ విమానయాన రంగాన్ని ప్రయాణీకుల కేంద్రీకృతంగా మార్చడానికి దీర్ఘకాలిక చర్యలు చేపట్టామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఇండిగో సంక్షోభంపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మంగళవారం లోక్‌సభలో కీలక ప్రకటన చేశారు. ఇండిగో కార్యకలాపాలు వేగంగా స్థిరీకరించబడుతున్నాయని తెలిపారు. భద్రత పూర్తిగా అమలులో ఉందని అన్నారు. సంక్షోభానికి ఇండిగో విమానయాన సంస్థే జవాబుదారీగా ఉందని స్పష్టం చేశారు. ఇండిగో సంస్థకు షోకాజ్ నోటీసులు కూడా ఇచ్చామన్నారు. ఇండిగో సంస్థ ప్రణాళికా వైఫల్యాలు, నిబంధనలను పాటించకపోవడం వల్లే ప్రయాణీకులకు ఇంత ఇబ్బంది కలిగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని ఇతర విమానయాన సంస్థలు సజావుగా నడుస్తున్నాయని అన్నారు. అన్ని విమానాశ్రయాల్లో సాధారణ పరిస్థితులు ఉన్నాయని, రద్దీ ఇబ్బందులు లేవని చెప్పారు. రీఫండ్, బ్యాగేజ్ ప్రయాణీకులకు అందజేయడం వంటి సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. డీజీసీఏ ఇండిగో సంస్థకు షో-కాజ్ నోటీసులు జారీ చేసి దర్యాప్తు చేపట్టిందని వెల్లడించారు. నివేదిక ఆధారంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. నిత్యం వందకుపైగా విమాన సర్వీసులు రద్దు అవుతూనే ఉన్నాయి. ఈ రోజు (మంగళవారం) కూడా అదే పరిస్థితి ఉంది. ఇప్పటి వరకు 92 విమాన సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. దేశంలో ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, గోవాలకు సంబంధించిన సర్వీసులు రద్దయ్యాయి. ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# జపాన్‌లో భారీ భూకంపం

మొదటి పేజీ తరువాయి

అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర జపాన్ అంతటా సునామీ హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. జపాన్ తూర్పు తీరంలో సంభవించిన భారీ భూకంపం కారణంగా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9.13 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించింది. ఇది 30 మైళ్ల కంటే ఎక్కువ లోతులో కేంద్రీకృతమై ఉంది. దీంతో అక్కడి అధికారులు హొక్కైడో, అమోరి, ఇవాటే ప్రిఫెక్చర్ల పసిఫిక్ దీవులకు ముందస్తు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే మాత్రం దీని తీవ్రత 7.6గా అంచనా వేస్తుంది. ఇది సాధారణంగా రాబోయే పెద్ద భూకంపాన్ని సూచించే సంకేతం. సాధారణంగా ఈ స్థాయి భూకంపాలు తలెత్తితే తీవ్రమైన నష్టాన్ని, గణనీయమైన విధ్వంసాన్ని, ప్రాణ నష్టాన్ని కలిగిస్తాయి. సునామీలు ఎంత వినాశకరమైనవో జపాన్‌కు బాగా తెలుసు. 2011 టోహోలో వచ్చిన భూకంపం, సునామీ విపత్తు చరిత్రలో అత్యంత దారుణమైన విపత్తులలో ఒకటి. దీని వలన 375 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. 20 వేల మంది మరణించినట్లు అంచనా. ఇది ఫుకుషిమా అణు ప్రమాదానికి సమానం. అంతర్జాతీయ అణు సంఘటన స్కేల్‌లో చెర్నోబిల్‌తో పాటు ఏడవ రేటింగ్ పొందిన ఏకైక సంఘటన ఇది. ఈ ప్రమాదం పరిణామాలు కనీసం 2051 వరకు కొనసాగుతాయని భావిస్తున్నారు.



# నన్ను కూర్చోబెట్టేది ఎవరు?

**మీ వల్లే వందేమాతరానికి అన్యాయం**

**కాంగ్రెస్‌వి బుజ్జగింపు రాజకీయాలు**

**ప్రతిపక్షాలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్**

**లోక్‌సభలో సహనం కోల్పోయిన రక్షణ మంత్రి**



**న్యూఢిల్లీ :** లోక్‌సభలో 'వందేమాతరం' గీతంపై జరిగిన చర్చ తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. చర్చ సందర్భంగా తన ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యులు పదేపదే అడ్డుతగలడంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నన్ను కూర్చోబెట్టేది ఎవరు? ఎవరు కూర్చోబెడతారు?" అంటూ వారిపై విరుచుకుపడ్డారు. "ఏం మాట్లాడుతున్నారు మీరు... కూర్చోండి!" అని గట్టిగా హెచ్చరించారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని సభ్యులను శాంతపరచాల్సి వచ్చింది. సోమవారం లోక్‌సభలో 'వందేమాతరం' అంశంపై చర్చ జరిగింది. రాజ్‌నాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన బుజ్జగింపు రాజకీయాల కోసం జాతీయ గీతమైన 'వందేమాతరం'ను ముక్కలు చేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుంచే ఈ అన్యాయం మొదలైందని విమర్శించారు. వందేమాతరం గీతానికి జరిగిన అన్యాయం కేవలం ఒక పాటకు మాత్రమే కాదని, యావత్ స్వతంత్ర భారత ప్రజలకు జరిగిందని ఆయన అన్నారు. అంతకుముందు, ప్రధాని నరేంద్ర మోదీ ఈ చర్చను ప్రారంభిస్తూ వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడం చారిత్రాత్మకమని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. వందేమాతరం వందేళ్లు పూర్తి చేసుకున్న సమయంలో కాంగ్రెస్ దేశంలో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అణచివేసిందని విమర్శించారు. ఈ చర్చపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా స్పందించారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీజేపీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చిందని, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నమే ఇదని ఆరోపించారు. నెహ్రూను విమర్శించడానికి సమయం కేటాయించడం మానేసి, ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించాలని ఆమె సూచించారు.

# రాజ్యాంగాన్ని గుప్పిట్లో పెట్టుకునే కుట్ర

**ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి రాజ్యాంగ వ్యవస్థలు**

**సర్‌పై చర్చలో రాహుల్ ఘాటు విమర్శలు**



**న్యూఢిల్లీ :** రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఎజెండా అని, ఆ ఎజెండానే ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై మంగళవారం నాడు లోక్‌సభలో జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదని, అన్ని వ్యవస్థలపైనా ఆధిపత్యం చూపుతున్నారని విమర్శించారు. ఎన్నికల వ్యవస్థను సైతం ఆర్ఎస్ఎస్ తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపించారు. ఇప్పటికే దేశంలోని విద్యావ్యవస్థను మార్చేశారని, దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యతిరేకులను ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకే ఈసీని వాడుకుంటున్నారని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సంస్కరణలు అమలు కావడం లేదని రాహుల్ ఆరోపించారు. ఈసీ నియామకంలో మోదీ, అమిత్‌షాకు ఎందుకంత ఆసక్తి అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్లకు మోదీ, అమిత్‌షా బహుమతులిస్తున్నారని, సీబీఐ, ఈడీలను ప్రభుత్వం తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపణలు గుప్పించారు. కేంద్రం, ఎన్నికల సంఘం కుమ్మకయ్యాయని, తాను నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. తాను ఏదీ తప్పుగా మాట్లాడలేదని, పూర్తి ఆధారాలతోనే మాట్లాడుతున్నానని చెప్పారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రం గొప్పలు చెప్పుకుంటోందని రాహుల్ విమర్శించారు. ఉత్తరప్రదేశ్, హరియాణాలో పలు చోట్ల 'ఓట్ చోరీ' జరిగిందన్నారు. ఎన్నికల సీసీ ఫుటేజ్‌ను ధ్వంసం చేశారని, ఫేక్ ఓట్లపై ఈసీ క్లారిటీ ఇవ్వలేదని చెప్పారు. తాను అడిగిన ప్రశ్నలకు ఇప్పటికీ ఈసీ సమాధానం ఇవ్వలేదని అన్నారు.

# వ్యక్తిగత వైరమే టారీఫ్ పెంపుకు కారణం

**రష్యా చమురు కొనుగోళ్లు కారణం కాదు**

**ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్**


**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీ మొత్తంలో సుంకాలు విధించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడమే కారణమని ట్రంప్ చెప్పినప్పటికీ అసలు కారణం మాత్రం ఇది కాదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లు కేవలం ఒక సాకు మాత్రమేనని, వ్యక్తిగత వైరమే అసలు కారణమని ఆయన చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కోసం ఎంతగా పాకులాడారో అందరికీ తెలిసిందేనని ఆయన గుర్తుచేశారు. శాంతి బహుమతి పొందడానికి ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను తానే ఆపానంటూ ట్రంప్ ప్రచారం చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే భారత్, పాక్ మధ్య అణు యుద్ధాన్ని నిలువరించినట్లు ట్రంప్ చెప్పుకున్నారు. ఇరు దేశాలనూ టారిఫ్ లతో బెదిరించి కాల్పుల విరమణకు అంగీకరించేలా చేశానని ప్రచారం చేసుకున్నారు. ఈ ప్రచారానికి పాక్ వంతపాడగా.. భారత్ మాత్రం ఎప్పటికప్పుడు ఖండించింది. పాకిస్థాన్ సైన్యం ప్రాధేయపడడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ప్రధాని మోదీ పలు సందరాల్లో స్పష్టం చేశారు. ఈ విషయంలో అమెరికా సహా మరే ఇతర దేశ ప్రమేయం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో తనకు క్రెడిట్ ఇవ్వలేదనే ఆగ్రహంతో భారత్ పై ట్రంప్ కక్ష పెంచుకున్నారని, ఆ కోపంతోనే భారీగా టారీఫ్ లు విధించారని రఘురామ్ రాజన్ ఆరోపించారు. ఈ విషయంలో ట్రంప్ ప్రచారానికి వంత పాడడం ద్వారా పాక్ ప్రయోజనం పొందిందని చెప్పారు. పాకిస్థాన్ పై 19 శాతం టారీఫ్ లు విధించిన ట్రంప్.. భారత్ పై మాత్రం 50 శాతం సుంకాలు వడ్డించడానికి ఇదే కారణమని చెప్పారు. రష్యా చమురు కొనుగోళ్లు అమెరికాకు ఎప్పుడూ ప్రధాన సమస్య కాదని రఘురామ్ రాజన్ చెప్పారు. తాజాగా హంగేరీలో విక్టర్ ఓర్బన్ రష్యా నుంచి చమురు కొనుగోలుపై ట్రంప్ మినహాయింపు ఇవ్వటాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## 'ఎంపానెల్ లేకుంటే అక్రిడిటేషన్ రాదు'

# ఎవరు.. ఎవరికోసం రాసుకున్న చట్టం ఇది ?

## జర్నలిస్టులంటే చులకనా..! నిర్లక్ష్యమా ?













అనధికారిక షరతులను చేర్చడం పాలకుల పారదర్శకతకు విరుద్ధం

అక్రిడిటేషన్, ఎంపానెల్మెంట్ ప్రక్రియలను తక్షణమే వేరు చేయాలి

అక్రిడిటేషన్ కు పాత, పారదర్శక ప్రమాణాలైన సర్క్యులేషన్,

రెగ్యులారిటీ, ఈ-ఫైలింగ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి

చట్టబద్ధత లేని కొత్త షరతుల పేరుతో అక్రిడిటేషన్ ప్రక్రియను అడ్డుకోవడాన్ని అధికారులు ఆపాలి

మీడియా సంస్థలు ఇచ్చే సిఫార్సును బట్టి వచ్చే అక్రిడిటేషన్ లకు కొత్తగా ఈ నిబంధనలు ఎందుకు? ఎవరి మెప్పుకోసం..?

పాలకుల కుయుక్తులు పత్రికా స్వేచ్ఛకు బంధాలు వేయడానికేనా..?

గుర్తింపు కార్డు ఇవ్వడానికి కూడా ప్రభుత్వ కొలువు ఇచ్చినట్లు ఏమిటో ఈ వింత వైఖరి ?

అక్రిడిటేషన్ వృత్తిపరమైన డిమాండ్ కాదు, ప్రజాస్వామ్య విలువలు, జర్నలిస్టుల ఆత్మగౌరవం

తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు

**అమరావతి :**

సమాజంలో చెప్పుకోవడానికి, వినడానికి 'ఫోర్త్ ఎస్టేట్' గా చెప్పుకునే మీడియా రంగం అంటే ప్రభుత్వాలకు బాగా చులకన. జర్నలిస్టులకు అంత చేస్తాం..ఇంత చేస్తామని గొప్పలు చెప్పడం తప్పిస్తే..ఏ ప్రభుత్వం కూడా ఇప్పటి వరకూ చేసిన మేలేమీ లేదు. ప్రభుత్వం ఏ చిన్న కార్యక్రమం చేసినా, ప్రజాప్రతినిధి ఎక్కడకు వచ్చినా.. ముందు చూసేది మీడియానే. అటువంటి జర్నలిస్టుల సంక్షేమం విషయానికి వచ్చే సరికి సవాలక్ష నిబంధనలు. ఎవరైనా ప్రశ్నిస్తే..చూస్తాం, చేస్తామని పనికిమాలిన వాగ్దానాలు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్ పాలనలో జర్నలిస్టులకు ఇచ్చే అక్రిడిటేషన్ విషయంలో ఎన్నో కొరివిలు పెట్టి..వంద మంది జర్నలిస్టులలో పదీ పదిహేను మందికి ఇచ్చారు. మిగతా వారు అనర్హులేనని ధృవీకరించేసింది జగన్ ప్రభుత్వం. మళ్ళా ప్రతిపక్షం లోకి వచ్చాకా మీడియో సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు మాత్రం ప్రజలకు సమాచారాన్ని చేరవేసేందుకు ఈ పాత్రికేయులు కావాలి. పనిచేసే జర్నలిస్టులకు ఏ ప్రభుత్వం అయినా ఇచ్చే గుర్తింపు కార్డు అక్రిడిటేషన్ మాత్రమే. అంతకు మించి ఇచ్చేదీ లేదు..జర్నలిస్టులు నోరు తెరచి అడిగేదీ లేదు. అక్రిడిటేషన్ అంటే..అదేదో ప్రభుత్వ కొలువు ఇచ్చేసినట్టు భావించి..అర్హతలు, కొలమానాలూ ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదు.




### పత్రికలపై ఏమిటీ వివక్ష ?

చిన్న పత్రికలకు అక్రిడిటేషన్ ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు జర్నలిస్టులపై వివక్ష చూపుతున్నాయని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఆరోపించారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించారు. అక్రిడిటేషన్ కోసం ప్రభుత్వం మారినప్పుడల్లా కొత్త కొత్త నిబంధనలు తీసుకొచ్చి ఇబ్బందులు పెట్టడం పరిపాటిగా మారిందని విమర్శించారు. చిన్న పత్రికలు నిలబడితేనే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. జర్నలిస్టుల గొంతు మూగపోవడం అంటే దేశం కూడా మూగపోయినట్లే..అనేది పాలకులు తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ ప్రకటనల కోసం ఉద్దేశించిన 'ఎంపానెల్‌మెంట్' ప్రక్రియ, జర్నలిస్టుల వ్యక్తిగత గుర్తింపునకు సంబంధించిన అక్రిడిటేషన్ కు ముడిపెట్టడం ఎంతవరకు సమంజసం..అని ప్రశ్నించారు. జర్నలిస్టులకు ప్రభుత్వ కార్యాలయాలలో వార్తా సేకరణకు వీలు కల్పించే వృత్తిపరమైన గుర్తింపు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలంటే పత్రిక యొక్క రెగ్యులారిటీ, సర్క్యులేషన్, ఈ-ఫైలింగ్ వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని ఇవ్వాలి. అంతేగానీ ప్రభుత్వ ప్రకటనల కోసం ఉద్దేశించిన ఎంపానెల్‌మెంట్ అంశాన్ని చేర్చి సమస్యను జఠిలం చేస్తున్నారని సమాచార శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పత్రికలకు ప్రకటనలు రాకపోయినా.. వారి జర్నలిస్టులకు అక్రిడిడేషన్ నిరాకరించడం కేవలం 'వివక్ష ' చూపడమేనని, చిన్న పత్రికల మనుగడకు ఇది తీవ్రమైన సవాలుగా మారుతుందన్నారు. గతంలో, అక్రిడేషన్ సర్క్యులేషన్, రెగ్యులారిటీ, ఈ-ఫైలింగ్, ఆడిట్ స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఇచ్చేవారు. అదే సమాచార శాఖ ప్రభుత్వం మారాక విధించిన "ఎంపా-నెల్మెంట్ ఉంటేనే అక్రిడేషన్" అనే కొత్త షరతు, చట్టబద్ధతపై అనుమానం వ్యక్తం చేశారు. కేంద్ర మార్గదర్శకాలు, గత జీవోలు లేదా చట్టాల్లో ఎక్కడా ఈ నిబంధన లేదు. కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడల్లా "కొత్త షరతులు వచ్చే వరకూ అక్రిడేషన్‌లు ఆపండి" అనే ధోరణి కొనసాగడం వృత్తిపరమైన అవమానంగా భావిస్తున్నమన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వడం వలన ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని.., ఇది కేవలం వృత్తిపరమైన గౌరవం మాత్రమేనని పాలకులు గుర్తించాలని మనవి చేశారు. జర్నలిస్టులకు ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలు, స్టేట్ బస్సు పాస్, రైల్వే పాస్, రిస్క్ ఇన్సూరెన్స్, పెన్షన్ లేదా సబ్సిడీ వంటి సౌకర్యాలు లేవు. అక్రిడిటేషన్ విషయంలో ఇంత కఠినంగా వ్యవహరించడం అంటే జర్నలిస్టులపై కూటమి ప్రభుత్వానికి గౌరవం లోపించినట్లు ఉందని అభిప్రా-యబడ్డారు. చిన్న పత్రికలు, చిన్న రిపోర్టర్లకు సరైన గౌరవం ఇవ్వకపోతే, సమాజంలో 4వ స్తంభం అనబడే మీడియా బలహీనపడుతుంది. వైవిధ్యభరితమైన వార్తలు, స్థానిక సమస్యలు వెలుగులోకి రావడం కష్టమవుతుంది. చిన్న పత్రికలు బతికి, జర్నలిస్టులు నిలబడితేనే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. జర్నలిస్టుల గొంతు మూగపోవడం అంటే దేశం కూడా మూగపోయినట్లేనని పాలకులు గుర్తించుకోవాలి. ఇది కేవలం వృత్తిపరమైన డిమాండ్ కాదు, ఇది ప్రజాస్వామ్య విలువలు, ఆత్మగౌరవం, మీడియా స్వేచ్ఛకు సంబంధించిన హక్కుల ఉద్యమం. ఇప్పటికైనా పాలకులు ఈ విషయమై ఆలోచించి చిన్న పత్రికలను ప్రోత్సహించడంతో పాటు జర్నలిస్టులకు సరైన గౌరవాన్ని ఇవ్వాలి. వృత్తిని గుర్తించి అక్రిడిటేషన్ లు ఇవ్వాలని ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని జర్నలిస్టుల తరఫున తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు డిమాండ్ చేశారు.



మేడవరపు రంగనాయకులు




సంపాదకీయం

# గుదిబండగా మారిన వీసాల జారీ

ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో వీసాల జారీ గుదిబండగా మారింది. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటుంటే వారి కలలకు అమెరికా అడ్డుకట్ట వేస్తోంది. అర్థంలేని ఆంక్షలతో భారతీయ విద్యార్థులపై కొరడా ఘులిపిస్తుంది. ప్రపంచ దేశాలకు పెద్దన్న అయిన అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది ఏటా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, స్థిర నివాసం కోసం అమెరికా వెళ్తూ ఉంటారు. కానీ ఇప్పుడు అమెరికా అంటేనే స్టూడెంట్స్, పేరెంట్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ట్రంప్ ఎప్పుడు ఏం బాంబ్ పేలుస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసు కుంటారో.. దాని వల్ల తమకేం ఇబ్బందులు వస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో అమెరికా ఇచ్చే స్టూడెంట్ వీసాలకు అప్లై చేసుకునే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయింది. ఎంతలా అంటే కొవిడ్ సమయంలో కూడా ఇంతకు పడిపోవడం జరగలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకోసం చాలా కష్టపడి చదివి.. అర్హత పరీక్షలు రాస్తారు. ఈసారి కాకపోతే వచ్చేసారి అంటూ ఏళ్ల తరబడి అమెరికా యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికాలో చది వించాలనే బలమైన పట్టుదలతో ఉంటారు. కానీ.. ప్రస్తుతం ఆ క లలు మొత్తం కల్లలు అవుతున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, విధిస్తున్న ఆంక్షలు, ప్రస్తుతం అక్కడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. అమెరికాలో చదవాలని భావించే భారత విద్యార్థులు.. వెనకడుగు వేస్తున్నారు. గతంలో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో కంటే తక్కు వగా.. ఈసారి స్టూడెంట్ వీసాలకు దరఖాస్తులు వచ్చినట్లు అమెరికా దౌత్య అధికారులు చెబుతున్నారు. అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే ఇండియన్ స్టూడెంట్స్ కలలు ఈ ఏడాది ఆరంభంలోనే సవాళ్లు ఎదుట సాధారణంగా అమెరికా స్టూడెంట్ వీసాల సీజన్‌కు.. ప్రతీ ఏడాది మార్చి నుంచి జూలై నెలలు చాలా కీల కంగా ఉంటుంది. ఆగస్టు/సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ఫాల్ సెమిస్టర్‌కు సిద్ధమయ్యే విద్యార్థులు.. మార్చి నుంచి జూలై మధ్య వీసాల కోసం భారీగా దరఖాస్తు చేసుకుంటారు. అయితే తాజా గణాంకాలు భారతీ-య విద్యార్థులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నా యి. అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచి మే మధ్య కాలంలో జారీ అయిన ఎఫ్-1 (అకాడమిక్) (ఎఫ్-1) వీసాల సంఖ్య గణనీయంగా పడిపోయిం ది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 27 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది కేవలం 9,906 ఎఫ్-1 వీసాలు మాత్రమే భారతీయ విద్యార్థులకు జారీ అయ్యాయి. అంతకుముందు 2023లో ఇదే కాలంలో 14,987 వీసాలు జారీ కాగా.. 2024లో 13,478 వీసా లు భారతీయ విద్యార్థులు పొందారు. మరీ ముఖ్యంగా.. కొవిడ్-19 మహమ్మారి తర్వాత అంతర్జాతీయ ప్రయాణాలు తిరిగి ప్రారం భమైన 2022 మార్చి నెల నుంచి మే నాటి 10,894 వీసాలతో పోలిస్తే.. ఈ ఏడాది మరింత తగ్గడం గమనార్హం. అమెరికా స్టూడెంట్ వీసాలు తగ్గడంలో కొన్ని కీలక కారణాలు ఉన్నట్లు విశ్లేష కులు భావిస్తున్నారు. అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఇందుకు ప్రధాన కారణం అని తెలుస్తోంది. మరోవైపు.. ఇజ్రాయెల్ గాజా యుద్ధంలో భాగంగా పాలస్తీనా మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల (కొందరు భారతీయ విద్యార్థులు) వీసాలను రద్దు చేయడం.. అలాగే మే 27వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు కొత్త వీసా దరఖాస్తులను 2 వారాల పాటు నిలిపివేసి.. దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలపై నిఘా (సోషల్ మీడియా వెట్టింగ్) పెట్టడం వంటి ఆంక్షలతో విదేశీ విద్యార్థులు.. అమెరికాలో చదువుకోవాలంటేనే ఆలోచించే పరిస్థితి నెలకొంది. ఈ వీసా అప్లికేషన్లు 2 వారాలు ఆపడం వల్ల కూడా వీసా దరఖాస్తులు తగ్గడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ యూనివర్సిటీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో కోతలు విధించడం, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై పెరుగుతున్న నిఘా వంటి సవాళ్లు కొత్తగా వచ్చి పడ్డాయి. పొలిటికో నివేదిక ప్రకారం.. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అమెరికా రాయబార కార్యా లయాలను, కాన్సులర్ విభాగాలను విద్యార్థి వీసా దరఖాస్తుదారు లకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను నిలిపివేయాలని ఆదేశించి.. వారి సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేయాలని ఆదేశించింది. జూన్ నాటికి.. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఎఫ్, ఎమ్, జే కేటగిరీ వీసా దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి వారి సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్‌గా ఉంచాలని సూచించింది. ఈ ఏడాది మొదట్లో వీసా దరఖాస్తులు నెమ్మదించినప్పటికీ.. గత కొన్నేళ్లుగా అమెరికాలో చదువుకునేందుకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పెరగడం గమనార్హం. ఓపెన్ డోర్స్ 2024 డేటా ప్రకారం.. 2023-24 అకడమిక్ ఇయర్‌లో చైనా విద్యార్థులను అధిగమించి.. అమెరికాలోనే అతిపెద్ద అంతర్జాతీయ విద్యార్థులుగా భారతీయ విద్యార్థులు నిలిచారు. అంతకుముందు అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థుల్లో చైనీయులు అగ్రస్థానంలో ఉండగా.. వారిని భారతీయులు అధిగమించారు. ఇది అమెరికా విద్య పట్ల భారతీయ విద్యార్థులకు ఉన్న ఆసక్తిని, పోటీని తెలియజేసింది. అయితే.. 2024లో మొత్తం విద్యార్థి వీసా జారీల్లో తగ్గుదల కనిపించింది. ఆ తర్వాత ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో ఆ సంఖ్య మరింత తగ్గింది. కొవిడ్ మహమ్మారి తర్వాత.. 2024లో భారతీయ పౌరులకు అమెరికా విద్యార్థి వీసాలు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. జనవరి నుంచి సెప్టెంబర్ 2024 వరకు.. భారతీయ విద్యార్థులకు కేవలం ఎఫ్-1 వీసాలు 64,008 మాత్రమే జారీ అయ్యాయని తెలుస్తోంది. ఇదే 2023లో 1.03 లక్షలు.. 2022లో 93,181 నుంచి గణనీయమైన తగ్గుదల కనిపించింది.



కంచర్ల అచ్యుత్ రావు

ఎడిటర్

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
బుధవారం 10 డిసెంబర్ 2025




## ఏటికొప్పాక కళాకారుడు సంతోష్ కుమార్ కు

# జాతీయ అవార్డు

**– న్యూ డిల్లీ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చే ప్రతిష్టాత్మక పురస్కారం ప్రదానం**

**– అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం. రమేష్ అభినందన**

**అనకాపల్లి, డిసెంబర్ 9 (మనసు లో మాట):** అనకాపల్లి జిల్లాలోని ఏటికొప్పాక లక్కబొమ్మల కళకారుడు సంతోష్ కుమార్ కు జాతీయ అవార్డు లభించింది. లక్కబొమ్మల కళ దేశవ్యాప్తంగా పేరొందేలా సంతోష్ కుమార్ జాతీయ అవార్డు అందుకోవడం పట్ల రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇటీవల న్యూ ఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన నేషనల్ హ్యాండీక్రాఫ్ట్ స్ అవార్డు కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సంతోష్ కుమార్ ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవడం అనకాపల్లి జిల్లా ప్రతిభ కు ముఖ్యంగా ఏటికొప్పాక లక్కబొమ్మల కళారూపాలకి లభించిన విశిష్ట గౌరవమని ఎంపీ సిఎం రమేష్ పేర్కొన్నారు. ఏటికొప్పాక లక్కబొమ్మల ఖ్యాతి ని ఆధునికత తో మేళవించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిపెడుతున్న సంతోష్ కుమార్ లాంటి యువ కళాకారులు భవిష్యత్ తరాలకు ప్రేరణని అభినందించారు. ఏటికొప్పాక కళను ప్రపంచ స్థాయిలో ప్రోత్స హించేందుకు, స్థానిక కళాకారుల జీవనోపాధిని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందన్నారు. అదే విధంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో 582 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద గ్లోబల్ టాయ్ పార్క్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఈ భారీ ప్రాజెక్ట్ ఏటికొప్పాక వంటి సాంప్రదాయ కళలకు కొత్త ఆర్థిక విలువను అంతర్జాతీయ మార్కెట్‌ను అందిస్తుందని దీని ద్వారా అనకాపల్లి జిల్లా భారతదేశం యొక్క టాయ్ మాన్యు ఫ్యాక్చరింగ్ హబ్ గా మార్చే అవకాశం ఉందన్నారు. గొర్స సంతోష్ కుమార్ సాధించిన ఈ జాతీయ గుర్తింపు అనకాపల్లి జిల్లా ప్రతిభను మరింత ఎత్తుకు తీసుకుపోవడం తోపాటు భవిష్యత్తు కళా ప్రయాణానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రధానమంత్రి భూసార సంరక్షణ

**ఎలమంచిలి డిసెంబర్ 10 మనసులో మాట..** ఎలమంచిలి మండలం బాలిక ఉన్నత పాఠశాలలో మండల వ్యవసాయ అధికారి మోహనరావు ఆధ్వర్యంలో జిల్లా భూసార పరీక్ష వ్యవసాయ అధికారిని ఎం విజయలక్ష్మి , జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని మాధురి శరణ్య ప్రధానమంత్రి భూసార సంరక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమమును ఉపాధ్యాయుల ఆధీనంలో 8 మరియు 9వ తరగతి చదువుతున్న బాలికలకు భూసార సంరక్షణ మీద అవగాహన కార్యక్రమం ప్రజెంటేషన్ ద్వారా మరియు మట్టి నమూనా సేకరణ డెమో పద్ధతిలో భాగంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగినది. దీనిలో భాగంగా బాలికల ఉన్నత పాఠశాల నుంచి పిల్లలు వారి యొక్క పొలములలో లేదా తెలిసిన రైతుల నుంచి 50 వరకు మట్టి నమూనాలు సేకరించాలని, సేకరించిన మట్టి నమూనాలను ఆన్లైన్ లో పొందుపరిచి తద్వారా స్కూల్ పరిధిలోని పరీక్షా కిట్టుల ద్వారా నమూనాలను ఎనలైజ్ చేసుకోవాలని తద్వారా భూమిని కెమికల్ ఎరువులు నుంచి కాపాడుకోవాలని వాటి ఆవశ్యకత గురించి తెలుసుకోవాలని ప్రతి ఒక్క విద్యార్థినితో మాట్లాడి భూసార సంరక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా వరలక్ష్మి,అరుణ కుమారి ఉపాధ్యాయులు, వ్యవసాయ సహాయకులు అరుణ మరియు బాలికలు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు నేటి సమాజం



విజయనగరం, (మనసులో మాట): డిసెంబర్ 9:: గాంధీ సూచించిన అహింస,శాంతి,పరమత సహనం వంటి ఆశయాలు మన దేశానికి ఎల్లవేళలా అవసరమని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎంవిఎన్ వెంకట్రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో గాంధీజీ ఆశయాలు–నేటి సమాజం అన్న అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ ఉద్యమం ఒక్క అడుగుతో మొదలవుతుందని,ఉద్యమంలో ఎంతమంది ఉన్నా,ఆ ఉద్యమాన్ని ఒకే ఒక్కడు నడిపిస్తారని, ఆ ఒక్కడే గాంధీ అని, గాంధీ చేసిన అహింస పోరాటం ఫలితంగానే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని కొనియాడారు.మతం మనుషుల మధ్య ఐక్యతను పెంచాలే తప్ప విద్వేషాలు పెంచకూడదని విజ్ఞప్తి చేశారు.మతాలు మనుషుల మధ్య ఐక్యతను కాకుండా విద్వేషాలు పెంచితే అది దేశానికి ఎంతో ప్రమాదకరమని గాంధీ ఆనాడే సూచించారని పేర్కొన్నారు. దురద ృష్టం కొద్దీ పాలకుల వల్ల దేశంలో మత విద్వేషాలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రొంగలి పోతన్న మాట్లాడుతూ దేశ స్వాతంత్రంలో గాంధీ పాత్ర ఎంతో కీలకమైనదని, ఆయన స్ఫూర్తిని పాలకులు కొనసాగిస్తే దేశానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం గాంధీ స్మారక నిధి పట్టణ శాఖ పూర్వ కార్యవర్గ సభ్యులను సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి పట్టణ శాఖ అధ్యక్షుడు కర్రోతు సత్యం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులు జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దింటి అప్పారావు, ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు, కోశాధికారి జి.నారాయణ,ధవళ సర్వేశ్వరరావు, పి.షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి

# ఉదారంగా విరాళాలు ఇవ్వాలి

**– జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి, డిసెంబర్ (మనసులో మాట):** దేశ రక్షణలో అసువులు బాసిన, విధి నిర్వహణలో గాయపడిన మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి ఉద్దేశించిన సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ ఉదారంగా విరాళాలు అందించాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పిలుపునిచ్చారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సైనిక సంక్షేమ వింగ్ కమాండర్ చంద్రశేఖర్ తో కలిసి సాయుధ దళాల జెండా , గోడపత్రిక లను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆవిష్కరించారు. ముందుగా కలెక్టర్ విజయ కృష్ణన్ పతాక దినోత్సవ నిధికి విరాళం అందించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ పౌరులు, వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలు ఈ మహొత్తర కార్యానికి పెద్ద మనసుతో సహకరించాలని కోరారు. రక్షణకు పాటుపడిన వీరుల పట్ల కృతజ్ఞతగా, వారి కుటుంబాల కోసం విరాళాలు ఇవ్వడం సామాజిక బాధ్యత అని కలెక్టర్ ఉద్ఘాటించారు. యుపిఐ/క్యూఆర్ కోడ్ ద్వారా కూడ విరాళాలు చెల్లించ వచ్చున్నారు. ఇచ్చే ప్రతి రూపాయి నేరుగా జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలోజమ అవుతాయన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 7 న సాయుధ దళల పతాక దినోత్సవం కార్యక్రమం జరుపుకోవడం జరుగు తుందన్నారు. అలాగే అనకాపల్లి లో సైనిక్ సంక్షేమ భవన నిర్మాణానికి 0.70 సెంట్లు భూమి అనకాపల్లి జిల్లాకి సంబంధించిన 09 మంది యుద్ధ వీరులు కి 300 గజాల స్థలం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి చంద్రశేఖర్, సూపరింటెండెంట్ జి. కృష్ణారావు, అనకాపల్లి సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అగ్గాల హనుమంతరావు, మాజీ సైనికుడు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమరవాణా అరికట్టేందుకు

# తనిఖీలు ముమ్మరం చేయాలి

**– ఎస్పీ తుహిన్ సిన్హా**



**ఎస్. రాయవరం, డిశంబర్ 9 (మనసులో మాట) :** గంజాయి అక్రమరవాణా, వినియోగం అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అనుమాన స్పదవ్యక్తులు, పాత నేరస్తులు పై నిఘా ఉంచాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు. మంగళవారం ఎస్. రాయవరం పోలీసుస్టేషన్ తోపాటు అడ్డు రోడ్డు సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ తనిఖీచేసారు. ఈ సందఠరేగా స్థానిక పోలీసులుకు పలు సూచనలు చేసారు. గ్రామాల్లో ని ప్రధాన కూడళ్లలో సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించేలా ఎనోర్స్మెంట్ కఠినతరం చేయాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని సూచించారు. పెడింగ్ కేసులు సి డి ఫైల్స్ ను పరిశీలించి, దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎఫ్ ఐ అర్ నుండి కోర్టు తీర్పు వరుకు వివరాలును సిసిటి ఎన్ ఎస్ వ్యవస్థలోనమోదు చేయాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడే కేసులును గుర్తించి పరిష్కారచర్యలు చేపట్టాలన్నారు. సైబర్ నేరాలపట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. మహిళలు, విద్యార్థినిలు భద్రత కోసం సచివాలయ మహిళా పోలీసులు ద్వారా చట్టాలుపై అవగాహన కల్పించి, శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకునేలా అవగాహనా కల్పించాలన్నారు. నక్కపల్లి సర్కిల్ రికార్డు లును ఎస్పీ తనిఖీచేసి గ్రేవ్ క్రైమ్స్ నియంత్రణ కుప్రత్యేక ప్రణాళిక లు రూపొదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో నర్సీపట్నం డిఎస్పీ పి. శ్రీనివాసరావు, నక్కపల్లి సి ఐ ఎల్. రామక ృష?, ఎస్. రాయవరం ఎస్ ఐ ఎ. విభీషణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పది, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో

# శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

**– జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి, డిసెంబర్ 9 (మనసు లో మాట):** జిల్లాలో పదవతరగతి, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కానారేన్స్ ద్వారా జిల్లాలో ఉన్న అన్ని వసతి గ ృహాలలో విద్యార్థుల హాజరు, పరీక్షల ముందస్తు ప్రణాళిక, మౌళిక సదుపాయాలు, విద్యాప్రమాణాల మెరుగు పరచుటకు తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై గిరిజిన, సాంఘిక, బి.సి సంక్షేమ, రెసిడెన్సియల్ స్కూల్స్, కెజిబివి, ఇంటర్మీడియట్, పాఠశాల విద్యాశాఖ అధికారులతో కలిసి జిల్లా అన్ని రెసిడెన్సియల్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అన్ని సంక్షేమ వసతి గ ృహాల అధికారుల తో వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు విజయ క ృష?న్ మాట్లాడుతూ జిల్లాలో వసతిగ ృహాలలో గల విద్యార్థులు అందరూ పరీక్షలలో ఉత్తీరు?లు అయ్యేలా చదివించాలన్నారు. పది, ఇంటర్ లో శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు వంద రోజులు కార్యాచరణ ప్రణాళిక అమలుచేయాలని, మ్మెదటి ప్రయత్నంలోనే ఉత్తీరు?లు అయ్యేలా సాధన చేయించాలని సూచించారు. సెలవులకు ఇంటికి వెళ్లిన విద్యార్థులు వెంటనే వసతి గ ృహాలకు తీసుకు రావాలని, అందుకు వసతిగ ృహ అధికారులు బాద్యత తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులు అందరూ వసతిగ ృహాలలోనే ఉండాలని, పరీక్షలకు సన్నద్ధం కావాలని, పరీక్షలు పూర్తయిన పిదప మాత్రమే ఇంటికి పంపించాలన్నారు. విద్యార్థుల రక్షణ, సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వసతిగ ృహం నుంచి పాఠశాలలకు వెళ్లు విద్యార్థులు పాఠశాలలలకు క్షేమంగా వెళ్లిన విషయం ఉపాద్యాయులను అడిగి తెలుసు కోవాలని, నిత్యం పర్యవేక్షణ చేసుకోవాలని తెలిపారు. బాలికల హాస్టలు లోనికి సిబ్బంది తప్ప ఇతరులకు ప్రవేశం అనుమతించ కూడదన్నారు. విద్యార్థులకు రక్షిత మంచినీరు, నాణ్యమైన బోజనం, నిరంతర వైద్యపరీక్షలు అందించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శద్ధ తీసుకొని సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శిక్షణ అందించాలన్నారు. ప్రతి రోజు చదవటం వ్రాయటం తరోదు చేయాలని, మోడల్ పేపర్లతో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పని సరిగా పరీక్షలకు హాజరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వసతిగ ృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షంనీరు, మురుగునీరు నిల్వలేకుండా చూడాలని, తుప్పలు లేకుండా శుభ్రం చేయాలని, కుక్కలు, కోతులు వసతి గ ృహం లోనికి రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు షెడ్యూలు ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. తుఫానుకు భవనాలు మరమత్తులకు గురైతే వెంటనే బాగుచేయించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ ఆధికారి జి. అప్పారావునాయుడు, జిల్లా ఇంటర్ విద్యా శాఖ అధికారి జి వినోద్ బాబు, జిల్లా బి.సి.,సాంఘ్నిక, గిరిజన సంక్షేమ అధికారులు కె. శ్రీదేవి, బి.రామనాథం, జి.మంగవేణి. వీడియో కానారేన్స్ ద్వారా రెసిడెన్సియల్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అన్ని సంక్షేమ వసతి గృహాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వైద్య సదుపాయాలను

# మెరుగుపర్చాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**

**జిజిహెచ్ అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు**

విజయనగరం, (మనసులో మాట): డిసెంబర్ 9:: జిల్లా ప్రభుత్వ సర్వజన భోదనాసుపత్రిలో, అనుబంధ ఘోషాసుపత్రిలో వైద్య సదుపాయాలను మెరుగు పర్చేందుకు, అదనపు వసతులు కల్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న నిధులతో అత్యవసర వైద్య పరికరాలను వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. భవనాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. భవనాలు ఇతర మౌలిక సదుపాయాల కోసం మరో సమావేశం ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. టిబి ఆసుపత్రి, ఆవరణను అభివ ృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ మరియు సొసైటీ ఛైర్మన్ రాంసుందర్ రెడ్డి, కో ఛైర్మన్ మరియు విజయనగరం ఎంఎల్‌ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఆధ్వర్యంలో ఆసుపత్రి అభివ ృద్ధి సొసైటీ సమావేశం జిజిహెచ్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివ ృద్ధికి, వైద్య సేవలను మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సమస్యల పరిష్కారం, నిధుల వినియోగంపై చర్చించారు. ప్రధానంగా మౌలిక వసతుల కల్పనపై చర్చ జరిగింది. జిజిహెచ్‌లోని అత్యవసరేతర విభాగాలను గాజులరేగ సమీపంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలోనికి తరలించే అంశంపై త్వరలో కలెక్టర్ ఆద్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని నిర?యించారు. జిజిహెచ్‌లో ఉన్న డిసిహెచ్ఎస్ కార్యాలయం, హోమియో వైద్యశాల, ఏఆర్‌టి సెంటర్ తరలింపుపై చర్చించారు. ఆసుపత్రిలో కొత్తగా ఒక లైఫ్ సపోర్టు అంబులెన్స్ ఏర్పాటు, సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం, నెఫ్రాలజీ విభాగంలో డయాలసిస్ యూనిట్, దానికి అనుబంధంగా ఆర్‌ఓ ప్లాంటు, దినసరి వేతనంపై ఇద్దరు క్షురకుల నియామకం, జనరిక్ మందులషాపు ఏర్పాటు, ఘోషాసుపత్రిలో పలు భవనాల నిర్మాణం, 15 సిసి కెమేరాల ఏర్పాటుకు, రూ.20లక్షలు విలువైన దయాథెర్మీ పరికరం ఏర్పాటు, వివిధ ధ ృవపత్రాలకు ఛార్జీల పెంపు, డేటా ఎంట్రీ అపరేటర్ల నియామకం, మరియు వేతనాల పెంపుపై చర్చించి ఆమోదించారు. ఎంఎల్‌ఏ అదితి విజయలక్ష్మి మాట్లాడుతూ, ఆసుపత్రి అభివ ృద్ధికి పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో రోగులకు వసతి సరిపోవడం లేదని, అందువల్ల తక్షణమే డిసిహెచ్ఎస్ కార్యాలయాన్ని తరలించాలని కోరారు. బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటిండెంట్, సొసూటీ మెంబర్ కన్వీనర్ డాక్టర్ అల్లు పద్మజ, సొసైటీ సభ్యులు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.దేవి మాధవి, ఇన్‌ఛార్జి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.రాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎన్‌పి పద్మశ్రీరాణి, ఎపిఎంఎస్ఐడిసి ఈఈ ఎన్.భారతి, మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఎం.జయచంద్రనాయుడు, డాక్టర్ వంకాయల అశోక్, ఇమ్మిడి సుధీర్, ఎస్.అనురాధాబేగం, పలువురు డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 85 వ వార్డులో ఉన్న సమస్యలు పై శాసన సభ్యులకు

# కూటమి నాయకుల వినతి



**గాజువాక (మనసులోమాట )డిసెంబర్ 9..** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జీవీఎంసీ 85వ వార్డు అభివ ృద్ధి పథంలో నడుస్తుంది అయినప్పటికీ వార్డులో మరికొన్ని పెండింగ్ సమస్యలు పై శాసన సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ని కూటమి నాయకులు అందరు కలిసి ముఖ్య సమస్యలు అయిన అగనంపూడి రైతు బజార్, స్పోర్ట్స్ గ్రౌండ్, నిర్వసితులకు ప్రత్యేక సబ్ స్టేషన్, స్మశాన వాటికలు అభివ ృద్ధి, అగనంపూడి ప్రత్యేక రెవిన్యూ మండలం, జీవీఎంసీ అగనంపూడి జోన్ కు కార్యాలయం ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ అగనంపూడి సబ్ నిర్మాత కేంద్ర స్థలములో ఏర్పాటు చేయాలని మొదలగు అంశాలు మీద చర్చించడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి గాజువాక నియోజకవర్గం లో 85వ వార్డు అంటే ఎంతో అభిమానం ఉందని వార్డు మీద ప్రత్యేక ద ృష్టి పెట్టి పనులు జరిపించడం అవుతుందని పెండింగ్ సమస్యలు కూడా త్వరలో క్లియర్ చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఏడిసి బలిరెడ్డి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాద్, 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దసేంద్ర, వార్డు తెలుగుయువత అధ్యక్షులు బండారు చందు రమేష్, సీనియర్ నాయకులు పలక అచ్యుత్, 19వ బూత్ ఇంచార్జి హైస్కూల్ కోఆప్షన్ మెంబర్ వడ్డాది శ్రీనివాస్, జనసేన నాయకులు పామల వసంత్ కుమార్, సీనియర్ టీడీపీ నాయకులు తలారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## కొయ్యూరు మండలంలో ఆశ్రమ పాఠశాలకు టాయిలెట్లు, బాత్రూంలు కొత్త ఆర్ఓ ప్లాంట్లు మంజూరు

**కొయ్యూరు డిసెంబర్ 9 (మనసులో మాట):** మండల పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల పరిశుభ్రత, ఆరోగ్య రక్షణను ద ృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పెద్ద ఎత్తున సౌకర్యాలను మంజూరు చేసింది. విద్యార్థుల సంఖ్య పెరగడం, పాత సదుపాయాలు దెబ్బతినడం, తాగునీటి సమస్యలు తీవ్రంగా మారడంతో సంబంధిత శాఖకు పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం కొత్త టాయిలెట్లు, బాత్రూంలు,ఆర్ఓ ప్లాంట్లు ఆమోదించినట్లు కొయ్యూరు ఏటీడబ్ల్యుఓ క్రాంతి కుమార్ వెల్లడించారు.

మండలంలోని పాఠశాలలకు శాంక్షన్ అయిన టాయిలెట్లు – బాత్రూంలు

కొయ్యూరు బాయ్స్–1:(టాయిలెట్లు 5, బాత్రూంలు 5),
నడింపాలెం: (టాయిలెట్లు 8, బాత్రూంలు 8),
డౌనూరు: (టాయిలెట్లు 5, బాత్రూంలు 5),
కొయ్యూరు బాయ్స్–2 : (బాత్రూంలు 5),
చిట్టంపాడు:(టాయిలెట్లు 3, బాత్రూంలు 3),
శరభన్నపాలెం: (టాయిలెట్లు 4, బాత్రూంలు 4),
పి.మాకవరం: (టాయిలెట్లు 3, బాత్రూంలు 3),
రావణాపల్లి: (టాయిలెట్లు 12, బాత్రూంలు 12),
రాజేంద్రపాలెం:(టాయిలెట్లు 7, బాత్రూంలు 7),
కొమ్మిక:(టాయిలెట్లు 5, బాత్రూంలు 5),
వై.ఎన్.పాకలు: (టాయిలెట్లు 10, బాత్రూంలు 9),
మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల:(టాయిలెట్లు 8, బాత్రూంలు 8). ఈ మంజూరుతో పాఠశాలల్లో పరిశుభ్రత సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కొత్త ఆర్ఓ ప్లాంట్లు మంజూరు అయిన పాఠశాలలు
మంప,కొయ్యూరు–1,ఎం. బీమవరం, డౌనూరు, పి.మాకవరం, రావణాపల్లి, రాజేంద్రపాలెం, వై.ఎన్. పాకలు. ఈ ఆర్ఓ ప్లాంట్లు ప్రారంభం తరువాత విద్యార్థులు శుద్ధమైన తాగునీటిని పొందుతారని ఏటీడబ్ల్యుఓ పేర్కొన్నారు. ఏటిడబ్ల్యుఓ క్రాంతి కుమార్ మాట్లాడుతూ "విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పాఠశాలల్లో అవసరమైన సదుపాయాలు అందించేందుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయి." అని తెలిపారు.

### పవన్ కళ్యాణ్ గారు లాంటి నిజాయితీ పరుడైన నాయకుడుంటే రాష్ట్రమే కాదు

# దేశం అభివృద్ధి చెందుతుంది



**గూడెం/సీలేరు డిసెంబర్ 09:(మనసు లో మాట)..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు స ృజనాత్మకత అకాడమీ చైర్మన్, జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య...లి అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం పత్రిక ప్రకటన: జానపద కళలు స ృజనాత్మకత అకాడమీ చైర్మన్ డా!! వంపూరు గంగులయ్య మాట్లాడుతూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,బూడి ముత్యాలనాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రులుగా చేసినప్పుడు బదిల్లి కూడా లంచాలు పిండారని,చిన్నపాటి పంచాయతీ సెక్రటరీ స్థాయికి వసూలు చేశారని విమర్శించారు... అప్పట్లో వైసీపీ వాళ్ల పేషీలు అవినీతి కంపు కొట్టాయి..10 వేల ప్రమోషన్లకు టారిఫ్ కార్డులు పెట్టేసేవారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు... నిజాయితీ పరుడైనా నాయకుడు బాధ్యతల్లో ఉంటే ఎలా ఉంటుందో తొలిసారిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు నిరూపించారని, పంచాయతీ సెక్రటరీ నుంచి ఎంపీడీవో స్థాయి వరకూ అందరికి ప్రమోషన్స్ ఇచ్చారనీ ఇలాంటి గొప్ప నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండడం అందరూ గర్వించదగ్గ విషయం అని తెలిపారు...పారదర్శకతకు ప్రశంసలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధి శాఖ బాధ్యతలు చూస్తూ ఉద్యోగులకు ప్రమోషన్స్ కల్పించిన విధానంలో పారదర్శకత ఉండటంపై అంతటా ప్రశంసలు లభిస్తున్నాయి అని పాలనలో ప్రజలంతా ఆశించిన మార్పు ఇదే కదా అని సంతోషాన్ని వ్యక్తం చేశారు...

# గాజువాకలో వైయస్ భరతమ్మ జన్మదిన వేడుకలు



**గాజువాక (మనసులో మాట) డిసెంబర్ 9..** గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాజువాక నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మారేడుపూడి పరదేశి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి సతీమణి వైయస్ భారతమ్మ పుట్టినరోజు సందర్భంగా గాజువాక నియోజవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిప్పల దేవన రెడ్డి గారి చేతుల కేక్ కట్ చేసి అనంతరం దేవన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ అర్ధాంగిగా,సాక్షి చైర్మన్ గా,మహిళా పారిశ్రామిక వేత్తగా,వేలాది మంది కి చదువు చెప్పిస్తున్న గురువుగా, సేవ కార్యక్రమాలు చేసే మనసున్న మనిషిగా, మాత ృమూర్తిగా ఇలా ఏ బాధ్యత అయినా ఎన్ని కష్టాలు ఎదురైనా భూదేవి అంత సహనంతో ఓర్పుగా ఎదుర్కొనే భారతమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేసారు.

యొక్క కార్యక్రమంలో మారేడుపూడి పరదేశి , ధర్మాల శ్రీనివాస్ రెడ్డి, గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), గొందేశి వెంకటరమణారెడ్డి మంత్రి శంకర్ నారాయణ, జలకర్ర నాగేంద్ర, మలకలపల్లి అప్పారావు వెంకటేష్, అండి బోయిన రామలక్ష్మి, క ృష?, తదితరులు పాల్గొన్నారు

# స్క్రబ్ టైపస్ వ్యాధి పట్ల ఉపాధ్యాయులు కు అవగాహన



**ఎస్. రాయవరం, డిశంబర్ 9,(మనసులో మాట):** ఇటీవల వ్యాపిస్తున్న స్క్రబ్ టైపస్ వ్యాధిపై మండలంలోని ఉపాధ్యాయులు కు మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జెరిగిన సమావేశం ఎం ఇ ఓ–2 కర్రి శ్రీరామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు స్క్రబ్ టైపస్ వ్యాధి భారి నుండి ఉపాధ్యాయులు కాపాడాలని చెత్త, మురికి బట్టలు దట్టమైన పొదలకు దూరంగా విద్యార్థులు ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. స్క్రబ్ టైపస్ వ్యాధి సోకిన వారి శరీరం మీద దద్దుర్లు నల్లని మచ్చలు, వాంతులు జ్వరం, తలనొప్పి మొదలగు లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. ఈ వ్యాధి పట్లఅప్రమత్తంగా ఉండాలని వెనువెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వెళ్లి వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 94వ వార్డులో ఘనంగా వైఎస్ భారతి జన్మదిన వేడుకలు



**పెందుర్తి (మనసులో మాట) డిశంబరు 09..** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి మహిళా పారిశ్రామికవేత్త వైఎస్ భారతి జన్మ దిన వేడుకలను జీవిఎంసీ 94 వ వార్డులో ఆ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, వేపగుంట మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి చల్లయ్యమ్మ, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు గోవిందపట్నాయక్ ఆధ్వర్యాన పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. అలాగే పేదలకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటు పారిశ్రామిక వేత్తగా బిజీగా ఉంటూనే, ఇటు వైసీపీ కార్యక్రమాలు నిర్వహిస్తూ శ్రేణులను చైతన్యవంతం చేస్తున్న వైఎస్ భారతి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి మంగావతి, బట్టి విజయ, జ్యోతి, మాధురి, దేవి, భాగ్యం, సత్యవతి, దాసరి సత్తిబాబు, ఆర్ త్రినాథ్, వెంకటేష్, చిన్నబాబు, సూర్యనారాయణ, సోమ నాయుడు, రవిపట్నాయక్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

### ఆధునిక వ్యవసాయ యాజమాన్య పద్ధతులను ఆచరించడం ద్వారా

# ఆశించిన దిగుబడులు




**సబ్బవరం ,డిసెంబర్ 9, ( మనసులో మాట) :** రైతులందరూ ఆధునిక వ్యవసాయ యాజమాన్య పద్ధతులను ఆచరించడం ద్వారా ఆశించిన దిగుబడులు సాధించవచ్చునని అనకాపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఎం. ఆశా దేవి పేర్కొనడమైనది. అమ ృతపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం పంట పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడడమైనది. ఈ రవి సీజన్కు అవసరమయ్యే విత్తనాలను రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందించడం జరుగుతున్నది. త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరించిన జరుగుతుంది ..సంబంధిత రైతులకు రావలసిన సొమ్మును వెంటనే 24 గంటల్లో చెల్లించడం జరుగుతుంది జరుగుతుందని తెలియజేయడమైనది అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ సంబంధించి ఏమైనా గ్రీవెన్స్ ఉంటే వ్యవసాయ అధికారుల్ని సంప్రదించాలని కోరడమైనది . ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరీ రామారావు , ఎంపీటీసీ శ్రీనివాస్ స్థానిక వ్యవసాయ అధికారి పోతుల సత్యనారాయణ , ఏఈఓ బాలరాజు వి హెచ్ భావన , వి ఎ లు రేణుక. అలేఖ్య పలువురు రైతులు పాల్గొనడం అయినది.

# ప్రభుత్వ మెడికల్ కాలజీ లు ప్రయివేటీ కరణకు వ్యతిరేకంగా భారీ సంతకాలు



**గాజువాక (మనసులో మాట ) డిసెంబర్ 9** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం నియోజకవర్గం కార్యాలయంలో పార్టీ నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గాజువాక నియోజకవర్గంలో సుమారు అరవై వేల మంది ప్రజలు, విద్యార్థుల నుండి సంతకాలు సేకరించామని, ప్రతి వార్డు నుండి సేకరించిన సంతకాలను బుధవారం ఉదయం 09 గంటలకు పాత గాజువాక జంక్షన్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరి జిల్లా పార్టీ కార్యాలయానికి అందచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, ధర్మాల శ్రీను, మంత్రి శంకర్ నారాయణ, గొందేసి శ్రీనివాస రెడ్డి, జీలకర్ర నాగేంద్ర, గొందేసి వెంకటరమణ రెడ్డి, అండుబోయిన అప్పారావు, రామలక్ష్మి, వెంకటేష్, క్రిష? తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన మందిరం ప్రారంభం

### మెగా ఫోన్ బహుమానంగా అందించిన భారత్ గ్యాస్ ప్రొప్రైటర్ దుడ్డు.ఈశ్వరమ్మ

**అనంతగిరి (మనసులోమాట) డిసెంబర్ 9..** మండలం లోగల కొత్తూరు పంచాయతీ మారుమూల బూసుపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన బేతేలు దేవుని మందిరని సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం ప్రారంభించారు ఈ ప్రారంభ ఆరాధనలో పాస్టర్ పాల్ సుధాకర్ వాక్య సందేశాన్ని అందించారు, ఈ ప్రారంభోత్సవానికి కొత్తూరు పంచాయతీ శివలింగపురం గ్రామానికి చెందిన భారత్ గ్యాస్ ప్రోపరేటర్ దుడ్డు.ఈశ్వరమ్మ మెగాఫోన్ ని మందిరానికి బహుమతిగా అందించారు, ఈ కార్యక్రమంలో ఆహ్వానం మేరకు పాల్గొన్న టీ.డీ.పీ మాండల ప్రధానకార్యదర్శి గాలి నరేంద్ర మాట్లాడుతూ మారుమూల గ్రామం లో ఇంత అదుతేంగా మందిరాన్ని నిర్మించడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు, ఇక్కడ పాల్గొన్న పాస్టర్స్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, దేవుని ప్రేమతో అందరు కలిసి మెలసి నడవాలని అయన అన్నారు, అలాగే మెగాఫోన్ బహుమానంగా అందించిన దుడ్డు ఈశ్వరమ్మ కు పాస్టర్స్ సంగస్థులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమం లో పాస్టర్స్ సూర్యారావు, దానియేలు, యాకోబు,జాన్, యేషయ్య,వారితో పాటు టీడీపీ నాయకులు కపాటి వీరబాద్రరావు, శెట్టి వెంకట రావు, దిలీప్, ఆనంద్, శంకరావు, బాకా నగేష్, తదితరులు పాల్గొన్నారు,








### రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో

# బాత్రూమ్ సౌకర్యాల ఆందోళనకర స్థితి

కొయ్యూరు డిసెంబర్ 9 (మనసులో మాట): అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లోని రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో బాత్రూమ్ సౌకర్యాలు దయనీయ స్థితిలోకి చేరాయి. బాలికలు రోజువారీగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నా,ఈ పరిస్థితి పై అధికారుల ద ృష్టి పడకపోవడం బాధాకరం.

**పాడైపోయిన బాత్రూమ్‌లు – విద్యార్థినులకి తీవ్ర ఇబ్బందులు:**
పాఠశాలలో ఉన్న బాత్రూంలు చాలావరకు పాడైపోవడంతో బాలికలు అసౌకర్యానికి గురవుతున్నారు. కొద్ది రోజుల క్రితం ఐటీడీఏ పాడేరు పీఓ పాఠశాలను సందర్శించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై డిప్యూటీ వార్డెన్‌ను సస్పెండ్ చేయడం,హెడ్‌మాస్టర్‌కు షోకాజ్ నోటీసులు ఇవ్వడం వంటి కఠిన చర్యలు తీసుకున్నారు.అయితే అదే సందర్శనలో బాత్రూమ్‌ల దయనీయ పరిస్థితిని ఎందుకు పట్టించుకోలేదన్న ప్రశ్న ఇప్పుడు తల్లిదండ్రుల నుండి వస్తోంది. కేవలం "ఆహార సమస్య మాత్రమేనా? మిగతావి కనిపించలేదా?" "బాలికల ఆరోగ్యానికి బాత్రూమ్‌లు కూడా ముఖ్యమే. ఫుడ్ పాయిజన్ విషయం మాత్రమే చూసారా? బాత్రూంల పరిస్థితి ఎందుకు కనిపించలేదు?"అని పలువురు నోటి వెంట ఇది చర్చనీయాంశంగా మారింది.అధికారులు తక్షణ చర్యలు తీసుకొని విద్యార్థినుల ఆరోగ్యం ద ృష్ట్యా వెంటనే బాత్రూంలు రిపేర్ చేయాలని విద్యార్థినిల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గంజాయి నిర్మూలనపై

## 'మనసులో మాట' ప్రత్యేక కథనం

**- గంజాయి నిర్మూలనలో పోలీసుల దృఢ సంకల్పం**

**- సమాజం ముందుకొస్తేనే శాశ్వత పరిష్కారం**



**డిసెంబర్ 9 (మనసులో మాట):** దేశవ్యాప్తంగా యువతను తప్పుదోవ పట్టిస్తున్న గంజాయి వంటి నిషేధిత మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. గ్రామాలు, మేడలు, పర్వత ప్రాంతాల్లో దాగి సాగుతున్న అక్రమ గంజాయి పంటలను నిర్మూలించేందుకు పోలీసులు గట్టిగా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఈ పోరాటంలో పోలీసుల సేవా భావం, నిబద్ధత ప్రత్యేకంగా నిలుస్తోంది.

**గంజాయి వల్ల కలిగే తీవ్రమైన నష్టాలు:**
గంజాయి వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలకు, గ్రామాల అభివ ృద్ధికి, సమాజ శాంతికి పెద్ద ముప్పుగా మారుతోంది.

1.ఆరోగ్య సమస్యలు:
తీవ్రమైన మానసిక సమస్యలు.
భయం–అశాంతి–డిప్రెషన్.
జ్ఞాపకశక్తి దెబ్బతినడం.
ఊపిరితిత్తుల సమస్యలు.
ఆలోచనా శక్తి తగ్గిపోవడం.

2.యువత భవిష్యత్తు నాశనం:
చదువు దెబ్బతినడం.
కెరీర్ లో దారితప్పడం.
తప్పుడు స్నేహాలు ఏర్పడటం.
నేర ప్రపంచంలోకి అడుగు పెట్టే ప్రమాదం.

3. కుటుంబాలకు కలిగే హాని:
ఆర్థిక నష్టం.
కుటుంబ కలహాలు.
సభ్యులపై ఒత్తిడి.
సమాజంలో అవమానం.

4. సమాజానికి నష్టం:
గ్రామాల్లో అక్రమ కార్యకలాపాల పెరుగుదల.
అభివ ృద్ధి కార్యక్రమాలు ఆగిపోవడం.
పోలీస్ వ్యవస్థపై భారం పెరగడం.
పోలీసుల అవగాహన. కార్యక్రమాలు – గ్రామాల్లో చైతన్యం.
గంజాయి ప్రమాదాలను ప్రజలకు వివరించటంలో పోలీసులు ముందుండి పనిచేస్తున్నారు.
స్కూళ్లు, కాలేజీలు, గ్రామ సభలు, సచివాలయ సమావేశాల ద్వారా వారికి అవగాహన కల్పిస్తున్నారు.
"గంజాయి ప్రమాదాలపై జాగ్రత్త" అవగాహన సమావేశాలు.
పోస్టర్లు, బ్యానర్లు, ప్రచార వాహనాల ద్వారా సమాచారం.
రైతులకు చట్టబద్ధమైన పంటలపై సూచనలు.
యువతలో వ్యసన నివారణ సందేశాలు.
ఈ చర్యల వల్ల ప్రజల్లో అవగాహన పెరుగుతోంది.

అక్రమ సాగు నిర్మూలనలో పోలీసులు ముందంజ:
అడవుల లోపల దాగి సాగిస్తున్న గంజాయి పంటలను పోలీసులు ప్రత్యేక దళాలతో తవ్వి ధ్వంసం చేస్తున్నారు.
డ్రోన్‌ల ద్వారా సాగు గుర్తింపు.
ప్రత్యేక ఎరాడికేషన్ డ్రైవ్‌లు.
పంటలను పూర్తిగా నాశనం చేయడం.

అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు:
కొన్ని ప్రమాదకర ప్రాంతాల్లో కూడా పోలీసులు ప్రాణాల్ని పణంగా పెట్టి నిర్మూలనలో పాల్గొంటున్నారు. వారి సేవా భావం నిజంగా అభినందనీయమైనది.

ప్రజలు–పోలీసులు కలిసి పోరాటం కొనసాగాలి:
గంజాయి నిర్మూలన ఒక ప్రభుత్వ యజ్ఞం మాత్రమే కాదు – ప్రతి పౌరుడి బాధ్యత కూడా.
గ్రామాల్లో అనుమానాస్పద సాగును వెంటనే పోలీసులకు తెలియజేయాలి.
యువతకు డ్రగ్స్ ప్రమాదాలపై తల్లిదండ్రులు అవగాహన కల్పించాలి.
లాభదాయకాసాధ్యమైన చట్టబద్ధ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి.
ప్రజలు–పోలీసులు ఒకే దారిలో నడిస్తేనే సమాజం డ్రగ్స్ ముప్పు నుంచి రక్షించబడుతుంది.

గంజాయి రహిత సమాజం మనందరి లక్ష్యం:
గంజాయి నిర్మూలనలో పోలీసులు చేస్తున్న సేవలు, వారి నిబద్ధత ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. అయితే ఈ పోరాటం శాశ్వత ఫలితం ఇవ్వాలంటే గ్రామాలు, యువత, కుటుంబాలు–అందరూ కలిసి పనిచేయాలి. గంజాయి రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఒక అడుగు ముందుకు వేయాలి.

# గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

## రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి. అరుణ్ బాబు



**విజయనగరం, (మనసులో మాట:) డిసెంబరు 09 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.అరుణ్ బాబు మంగళవారం జిల్లాలో పర్యటించారు. రాష్ట్రవ్యాప్తంగా 5.00 లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసే లక్ష్యంలో భాగంగా ఆయన జిల్లాకు విచ్చేసి, గృహ నిర్మాణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. జిల్లాలో అమలు జరుగుతున్న గృహ నిర్మాణ కార్యక్రమం మరియు హౌసింగ్ కాలనీలను సందర్శించారు. గొల్లలపేట (విజయనగరం రూరల్) ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 1.0 లో భాగంగా ఇక్కడ నిర్మిస్తున్న 106 ఇళ్లను సందర్శించారు. లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ ఇళ్లను ఉగాది (మార్చి 2026) నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుమరాం (జామి మండలం) పిఎంఏవై 2.0 డిమాండ్ సర్వేలో భాగంగా ఉపయోగించే ఆవాస్ ప్లస్ యాప్ 2024 ద్వారా చెక్కర్ మాడ్యూల్‌లో లబ్ధిదారుల వివరాలను క్షేత్ర స్థాయిలో క్రాస్ చెకింగ్ చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ ప్రక్రియను డిశంబర్ 15, 2025 నాటికి గ్రామాల వారీగా జిల్లాలో పూర్తి చేయాలని ఆదేశించారు.గుంకలాం మెగా లే అవుట్ కాలనీ (విజయనగరం అర్బన్) కాలనీని సందర్శించి ఆప్షన్ కేటగిరీ ఇళ్లను పరిశీలించారు. అలాగే, లబ్ధిదారులు నిర్మించుకున్న ఆప్షన్- ఇళ్లను కూడా పరిశీలించారు. ఈ ఇళ్లను కూడా మార్చి 2026 నాటికి పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో తగు చర్యలు తీసుకోవాలని జిల్లా హౌసింగ్ అధికారులను ఆదేశించారు. కాలనీలోని గోదామును సందర్శించి, గృహ నిర్మాణ సామాగ్రి విషయంలో ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ రికార్డులను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి, ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు తగు సూచనలు అందజేశారు. జిల్లా స్థాయి సమీక్షా సమావేశం మరియు లక్ష్యాలపై జిల్లా హౌసింగ్ కార్యాలయంలో జిల్లా హౌసింగ్ అధికారి, డివిజన్ హెడ్స్, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనర్లు, మరియు మండల ఇన్ చార్జ్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.లక్ష్య సాధన: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 5.00 లక్షల గృహ నిర్మాణములలో భాగంగా, విజయనగరం జిల్లాకు సంబంధించిన 13,309 ఇళ్ల లక్ష్య సాధనపై మండలాల వారీగా సమీక్ష జరిపారు. ప్రభుత్వం నిర్దేశించిన 13,309 ఇళ్లను రోజువారీ ప్రగతిని దృష్టిలో ఉంచుకొని ఉగాది మార్చి 2026 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.పూర్తి అయిన ఆప్షన్- కేటగిరీ ఇళ్లను లబ్ధిదారులకు అందజేసి, తదుపరి వారికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్.సి, ఎస్.టి, బి.సి లకు అందించు అదనపు ఆర్థిక సహాయంతో గృహాలను పూర్తి స్థాయిలో పూర్తి చేసుకొనుటకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# అగ్ని ప్రమాద బాధితున్ని పరామర్శించిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరక్టర్ చిట్టిబాబు



**పాయకరావుపేట డిసెంబర్ 9 మనసులో మాట.** అరట్లకోట గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో మలకా నూకయ్య పూరిల్లు దగ్ధమైయింది. ఈ విషయాన్ని టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టా శ్రీను ద్వారా తెలుసుకున్న రాష్ట్ర కాపు కార్పోరేషన్ డైరక్టర్ చిట్టిబాబు నూకయ్యను పరామర్శించి 25 కేజీల బియ్యం బస్తా,నగదు అందజేసారు. ఈ కార్యక్రమంలో మజ్జురి నారాయణరావు,తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగేంద్ర, చింతకాయల రాంబాబు,టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా శ్రీను,వేములపూడి అప్పారావు,జనసేన అధ్యక్షులు తుమ్మల గణేష్,కుందూరు కుమార్,నడిగట్ల వరప్రసాద్,తుమ్మల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# 3 వరోజుడిగ్రీ కళాశాల విద్యార్థులచే సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరం



**వి మాడుగుల డిసెంబర్ 9 (మనసులో మాట)** మాడుగుల మండలంలో సాగరం కాలనీలో నిర్వహిస్తున్న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వి మాడుగుల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సాగరం కాలనీలో జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరం ఈనెల 6 నుంచి 12వ తేదీ వరకు జరుగుతున్న ఈ సేవా కార్యక్రమం లో భాగంగా ఈరోజు మూడో రోజు స్థానిక యువతకు విద్యార్థులకు కళాశాల సీనియర్ అసిస్టెంట్ షేక్ సులేమాన్ నానాటికి పెరుగుతున్న సైబర్ నేరాలను అదుపు చేయడానికి అవగాహన కార్యక్రమం లో భాగంగా సైబర్ సెక్యూరిటీ గురించి వివరించారు అలాగే యువతకు ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయమ్మ సన్యాసినాయుడు ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ మరియు ఎంఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం రామ్ కుమార్ పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీలు చేస్తున్న

## జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. సాయి రమేష్



**హుకుంపేట డిసెంబర్ 9 (మనసులో మాట)..** ప్రజల ప్రాణ భద్రత కోసం ప్రతి వాహనదారుడు రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సి. హెచ్. సాయి రమేష్ అన్నారు.ప్రమాదాలు నివారించడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రత్యేకంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ , జిల్లా రవాణాశాఖ అధికారి కే.వి. ప్రకాష్ రావు ఆదేశాల మేరకు, హెల్మెట్ ధరించని వాహనదారులపై ప్రత్యేకంగా చలానాలు విధించి, రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే త్రైమాసిక పన్ను చెల్లించకుండా సరుకు రవాణా చేస్తున్న గూడ్స్ వాహనాలపై చలానాలు విధించి, కొన్ని వాహనాలను సీజ్ చేసినట్లు మంగళవారం పేర్కొన్నారు. గత వారం రోజులుగా విస్తృత రవాణా తనిఖీలు నిర్వహించగా, మొత్తం 12 వాహనాలకు రూ. 80,330/- చలానాలు విధించామని చెప్పారు. చోడవరం-పాడేరు మార్గంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న జీపులను గుర్తించి చలానాలు విధించామని, అధిక ధరలు వసూలు చేస్తూ, అధిక ప్రయాణికులను తరలిస్తూ, ఫిట్‌నెస్ లేని మూడు జీపులను సీజ్ చేసి పాడేరు ఎపి ఎస్ ఆర్ టి సి డిపోకు తరలించామని ఆయన తెలిపారు.

### మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లో

# కొనసాగించే వరకు పోరాటం ఆగదు

## సమావేశంలో మాట్లాడుతున్న అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, డిసెంబర్ 9, మనసులో మాట..** మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలి మునగపాక మండలం ఉద్యమాలకు పోరాటగడ్డ రెవెన్యూ డివిజన్ పై ఉద్యమం పోరాటం రిలే నిరాహారదీక్షలురెండోవరోజు భాగంగా గ్రామాలు వాడ్రాపల్లి పేట, పాటిపల్లి,నారాయుడు పాలెంరిలే నిరాహారదీక్షలో భాగంగా ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలేసి అనంతరం ఉమ్మడి ఆంధ్రరాష్ట్రం మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ జైల్లో పెట్టిన ఉద్యమాన్ని ఆపేది లేదని, ప్రభుత్వం తన నిర?యాన్ని ఉపసంహరించుకునే వరకు పోరుబాట తప్పదని, ప్రజలంతా ఆందోళనకు సిద్ధంగా ఉన్నారని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, వైసిపి నేతలు కాండ్రేగుల నూకరాజు, దాసరి అప్పారావు, నరాలశెట్టి సూర్యనారాయణ, చీర రమణమ్మ, పిట్ట మంగరెడ్డి, ముల్లేటి నారాయణరావు, ఎంపీటీసీ సభ్యుడు సూరిశెట్టి రాము, కర్రి వెంకట సత్యనారాయణ, గ్రామ సర్పంచి దిమ్మల అప్పారావు, దిమ్మల శివ, ఆడారి రమణబాబు, బొడ్డేడ సత్యనారాయణ, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మునగపాక మండలాన్ని అనకాపల్లిలోనే కొనసాగించాలని రెండవరోజు రిలే నిరాహార దీక్షలు




**మునగపాక, డిసెంబర్ 9, మనసులో మాట..** మునగపాక మండలాన్ని యధాతథంగా అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని కోరుతూ వైఎస్సార్సీపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు రెండవ రోజు పాటిపల్లి, మూలపేట, నారాయణపాలెం వైఎస్ఆర్సిపి శ్రేణులు కొనసాగించారు. వీరికి సంఘీభావంగా రాంబిల్లి ఎక్స్ ఎంపీపీ తిరుపతిరావు, అనకాపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలిశెట్టి సురేష్ రాజ్, రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ప్రధాన కార్యదర్శి ఐడి బాబు, పార్టీ కార్యదర్శి ఎన్ పి రాజు, ఆరిపాక కన్వీనర్ బండారు రమణ సంఘీభావం ప్రకటించారు. దీక్షలో పాల్గొన్న పార్టీ శ్రేణులు ఆడారి త్రిమూర్తులు, జి రాంబాబు, కోయిలాడు సత్యనారాయణ, కే త్రిమూర్తులు, ఎం ఎం నాయుడు, సిహెచ్ అప్పారావు, చందనాటి శ్రీనివాసరావు, కే సంజీవరావు, మూలపేట సర్పంచ్ బి శెట్టి గంగప్పల నాయుడు, కాండ్రేగుల నాగేశ్వరరావు, ముల్లేటి పరమేశ్వరరావు, ఆడారి సత్యనారాయణ, కే గోవిందరావు, కే వెంకట నూక అప్పారావు, మొల్లేటి గోవిందా పలువురు పాల్గొన్నారు.



# వెంకటాపురం శ్రీ నీలకంఠ స్వామి మూడవ వార్షికోత్సవ వేడుకలు

## గ్రామ సర్పంచ్ కుందరపు తాతాజీ ఆధ్వర్యంలో



**మునగపాక, డిసెంబర్ 9, మనసులో మాట..** మునగపాక మండలం వెంకటాపురం గ్రామంలో గల శ్రీ నీలకంఠేశ్వర స్వామి సన్నిధిలో మూడవ వార్షికోత్సవం గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ ఆధ్వర్యంలో చాలా ఘనంగా జరిగినది. ఈ వార్షికోత్సవ సందర్భంగా సుందరపు కొండబ్బాయి గారి కుటుంబ సభ్యులు అనగా సుందరపు వెంకట కాసుల బాబు లక్ష్మీ దంపతులు మరియు సుందరపు మహాలక్ష్మి అమ్మ వారి ఆర్థిక సహాయంతో స్వామివారి సన్నిధిలో భారీ అన్న అన్న సంతర్పణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మాజీసర్పంచ్ సుందరపు వెంకట కనక అప్పారావు, మరియు రాష్ట్ర విఆర్ఓ సంఘం నాయకులు బొమ్మరెడ్డిపల్లి శ్రీనివాసరావు, బుద్ధరాజు, మాధవ వర్మ, కరణం రమేషు, పందూరు కనక అప్పారావు మరియు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటుకరణ కాకుండా ఉండేందుకు

# కోటి సంతకాలు



**వి మాడుగుల డిసెంబర్ 9 (మనసులో మాట)** నియోజకవర్గం,దేవరాపల్లి మండలం,తారువ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు శ్రీ బూడి ముత్యాలనాయుడు నాయకత్వంలో క్యాంపు కార్యాలయం వద్ద అతను చేతుల మీదుగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు (మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ జరగకుండా ప్రజల మద్దతుతో కోటి సంతకాలు జరిగిన దస్త్రాలును)జిల్లా పార్టీ కార్యాలయంనకు పెద్ద ఎత్తున ర్యాలీతో తరలించే కార్యక్రమం జరుగుచున్నందున దేవరాపల్లి మండలంలో ఉన్న ఎంపీపీలు,జడ్పీటీసీలు,వైస్ ఎంపీపీలు,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు,జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీలు,మాజీ జడ్పీటీసీలు,ఎంపీటీసీలు,సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్లు,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు, తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేస్తారని కోరుచున్నాము.

# గుడివాడను పంచాయతీ గా చేయాలి



**చీడికాడ, డిసెంబర్ 9, (మనసులో మాట)..** కోణం పంచాయతీలో ఉన్న గుడివాడ గ్రామాన్ని పంచాయతీ గా చేయాలని గిరిజన నాయకులు తేడా కృషా?రావు గాలి దయరావు దుప్పి దాసు జన్ని దారకొండ కంతెల ఈశ్వర రావు యెడల రాంబాబుడల రాంబాబు ఇరట నరసింహమూర్తి అధికారులను కోరారు గుడివాడను పంచాయతీగా చేయాలని వారు సోమవారం ఇదికాడలో ఎంపీడీవో కు మంగవారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ అనుకొని జాజులపాలెం గుడివాడ వాకపల్లి పనస గడ్డ చెరుకుపల్లి మల్లిపాడు గొడుగుమా



# స్వామిత్వా సర్వే పరిశీలన

**ఎస్. రాయవరం, డిశంబర్ 9,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలంలో మూడవ విడత స్వామిత్వ సర్వే జరుగుతున్న గ్రామాలలో మంగళవారం డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ సర్వే పనులను పరిశీలించారు.ఎస్. రాయవరం, తిమ్మాపురం, వాకపాడు,దార్లపూడి గ్రామ పంచాయతీ లలో మూడవవిడత సర్వే ప్రారంభమైందని, సర్వే సిబ్బంది శాస్త్రీయంగా ఇంటికొలతలను చేపట్టి ఇంటియాజమానులుకు ఆస్తి కార్డు లను అందచేయాలన్నారు. స్వామిత్వ సర్వేకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. దార్లపూడి గ్రామసర్పంచ్ సుభాషిణి, పంచాయితీ కార్యదర్శి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 13న నాగులాపల్లి శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం



**మునగపాక, డిసెంబర్ 9, మనసులో మాట..** ఈ నెల 13వ తేదీ శనివారం నాగులాపల్లి గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ వారు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఉత్సవ పోస్టర్ను యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఉత్సవం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ఉత్సవానికి వచ్చేవారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయకుమార్ ఉత్సవ కమిటీ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాగులాపల్లి పీఏసీఎస్ చైర్మన్ యల్లపు వెంకట భాస్కరరావు, పెతకంశెట్టి రాజునాయుడు, కాండ్రేగుల ఎమోదినాయుడు, శరగడం సత్యనారాయణ, భీమరశెట్టి భాస్కరరావు పాల్గొన్నారు.

# 163 పోన్లు రికవరి: ఎస్పీ దామెదర్



**విజయనగరం, (మనసులో మాట) డిసెంబరు 09:** విజయనగరం సోషల& మీడియా సైబర్ సెల్ బృందం మంగళవారం 163 చరవాణిలను రికవరీ చేసిందని జిల్లా ఎస్పీ ఎం.దామోదర్ తెలిపారు. ఈ మేరకు పాత్రికేయులతో పోలీస్ సమావేశ భవనంలో ఆయన మాట్లాడుతూ వీటి విలువ 26లక్ష78వేల 792 రూపాయలని తెలియజేశారు. రికవరి చేససిన చరవాణిలు వివిధ కంపెనీలకు చెందినవని వాటిని సంబంధిత ఫిర్యాదుదారులకు వారిచ్చిన సమాచారం మేరకు కొన్ని మొబ్కెల్స్‌ను అమ్మగించారు. జిల్లా సోషల& మీడియా సైబర్ సెల్ ప్రారంభించిన నాటినుండి నేటివరకు 3వేల 463 పైచిలుకు ఫోన్లను రికవరి చేయడం జరిగిందని తెలిపారు. వాటి విలువ సుమారు, 6కోట్ల 26 లక్షల రూపాయలని వివరించారు. ఎవరి చరవాణిలు పోతే వెంటనే ఆ పోర్టర్‌కు ఫిర్యాదు చేయాలని, అలాగే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయవచ్చని వారి సూచనలు పాటించాలని కోరారు.

# హుకుంపేటలో ఆకస్మిక తనిఖీలు



**హుకుంపేట డిసెంబర్ 9 (మనసులో మాట)..** హుకుంపేట ప్రభుత్వ గ్రంథాలయంలో మంగళవారం వార్షిక పరిశీలన నిమిత్తం జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారి బి. కుమార్ రాజు ఆకస్మిక పరిశీలనలు నిర్వహించారు. గ్రంథాలయం నిర్వహణను స్వయంగా పరిశీలించిన ఆయన, పాఠకులకు అందించాల్సిన సేవలపై సిబ్బందిని అప్రమత్తం చేశారు. గ్రంథాలయంలో చదువుల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం విద్యార్థులు, యువత, పోటీ పరీక్షల అభ్యర్థులు మరింతగా గ్రంథాలయాన్ని వినియోగించేలా ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా గ్రంథాలయం ఆవరణ, పుస్తకాల పట్టికలు మరియు పఠనశాల ప్రాంతం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, శుభ్రపరిచినట్లుగా ఉండాలని ఆదేశించారు. గ్రంథాలయ అభివృద్ధి, పుస్తకాల సంరక్షణ, పాఠక సేవల మెరుగు దలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వి. ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్.వి. రమణ, గ్రంథపాలకురాలు ఎం. సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైపస్ వ్యాధి నివారణే ప్రధానం



**చోడవరం, డిసెంబర్ 09(మనసులో మాట ):** ప్రస్తుతం ప్రపంచాన్ని వణికిస్తున్న స్క్రబ్ టైపస్ వ్యాధి నివారణ కన్నా వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గవరవరం ప్రాథమిక వైద్యాధికారి భారతి సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఇన్ఛార్జి ఎంపిడిఓ సంతారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ భారతి మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు వివరించారు. వ్యాధి కారణమైన కీటకాన్ని గుర్తించడం, వాటి ఆవాస ప్రదేశాలు, వాటి వ్యాప్తిని అరికట్టేందుకు విధానాలను వివరించారు .కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సింహాచలం, జిఎస్ డబ్ల్యుఎస్ సత్యనారాయణ, జిల్లా కన్సల్టెంట్ లోవరాజు, ఎంపిహెచ్ఈవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు . మండలంలోని పలు పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది హాజరయ్యారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్, బొడ్డేటి ప్రసాద్ లను

# మర్యాద పూర్వకంగా

కలిసిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలిశెట్టి సురేష్ రాజ్



**సబ్బవరం, డిసెంబర్ 9,( మనసులో మాట):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ ను మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్ లను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మరియు అనకాపల్లి జిల్లా సెల్ అధ్యక్షులు పాలిశెట్టి సురేష్ రాజ్ ఈ మేరకు నూతనంగా అనకాపల్లి జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గా నియమితులైన సందరరేగా పాలిశెట్టి సురేష్ రాజ్ మంగళవారం గాజువాకలో గుడివాడ అమర్ నాథ్ స్వగ ృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి డా.బి.ఆర్ అంబేడ్కర్ గారి విగ్రహాన్ని జ్ఞాపికను అందజేశారు మరియు అనకాపల్లి జిల్లా వైసీపీ పార్లమెంట్ అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్ మునగపాక తన క్యాంప్ కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు . ఈ సందరరేగా రానున్న 2029 ఎన్నికలలో గెలిపే ధ్యేయంగా జగనన్న ను మళ్ళీ ముఖ్యమంత్రినీ చేయటమే లక్ష్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి జిల్లా సెల్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ప్రతి దళిత గ్రామానికి వెళ్ళి వైయస్సార్సిపి బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని గుడివాడ అమర్ నాథ్ దిశ నిర్దేశం చేశారని పాలిశెట్టి సురేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెల్ కార్యదర్శి ఇందుగుబిల్లి దేముడు బాబు,అరిపాక మాజీ సర్పంచ్ పాలిశెట్టి పైడిరాజు,ఎన్ పి.రాజు,బందారు రమణ,బి.ఏ.స్వామి, దువ్వ దుర్గాలు,బండ వెంకటరావు, గణేష్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ధ్రువ పత్రాలు తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు



**మునగపాక, డిసెంబర్ 9 మనసులో మాట..** మునగపాక పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 162/2025, యూ బై ఎస్ 319(2), 318(4), 336(2), 337, 338, 336(3), 340(2) ఆర్/ డబ్ల్యు 3(5) బి ఎన్ ఎస్ కేసులో నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ (ఎఫ్ఎంసి), తప్పుడు మరణ ధ ృవీకరణ పత్రాలు, మరియు భూ రిజిస్ట్రేషన్ల కోసం నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసిన వ్యవహారంలో ఈ రోజు ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగింది. నిందితులు దౌర్ల అనురాధ, భర్త శ్రీనివాసరావు , వడ్డీ వ్యాపారం, జ్ఞానాపురం గడ్డ వీధి, ఫ్లాట్ నం. , ఆర్ కే ఎస్ రెసిడెన్సీ, ముబారక్ కాలనీ, గొల్లల ఎండాడ, విశాఖపట్నం. తూము రాజా, తండ్రిధర్మరాజు, వయసు 39 సంవత్సరాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారి, తగరపువలస, కొండపేట. పై ఇద్దరు సహా మొత్తం 11 మందితో కలిసి, నకిలీ ఎఫ్ ఎం సిలు మరియు తప్పుడు మరణ ధ ృవీకరణ పత్రాలు తయారు చేసి, వాటి ఆధారంగా మధురవాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రెండు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జిపిఏ డాక్యుమెంట్లు రిజిస్టర్ చేసినట్లు ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసి విచారించడం అయినది . సదరు వ్యక్తులకు ఎటువంటి సంబంధం లేని ఒక ఆస్తిని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు ముందస్తు కుట్రతో ఈ నకిలీ పత్రాలు రూపొందించినట్లు తేలింది. ఈ కేసులో మొత్తం 11 మందిపై కేసు నమోదు చేసి, ఈ రోజు పై ఇద్దరు నిందితులను రిమాండ్‌కు పంపడం జరిగిందని మునగపాక ఎస్ ఐ ప్రసాద్ తెలిపారు

## కొత్తూరు శిరసపల్లి జాతీయ రహదారి పై

# బస్సు ప్రమాదం

- గాయపడిన 12 మంది కి ఎన్టీఆర్ హస్పెటల్ లో చికిత్స
- తక్షణ చర్యలు చేపట్టాలని కూటమి నేతలకు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచన





**అనకాపల్లి, డిసెంబర్ 9 (మనసులో మాట):** అనకాపల్లి మండలం కొత్తూరు సిరసపల్లి జాతీయ రహదారి పై మంగళవారం రాత్రి బస్సు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం లో 12 మందికి స్వల్పగాయాలు, మరో నల్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రలందర్నీ చికిత్స నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ హస్పెటల్ కి తరలించారు. కాగా అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కు బస్సు ప్రమాద సంఘటనకు సంబందించిన సమాచారం అందిన వెంటనే జనసేన నాయకులను హాస్పటల్ లో పరిస్థితులు చూసి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇదిలావుంటే పార్వతిపురం కి చెందిన బస్సు డ్రైవర్ బొంతలకోటి సన్యాసిరావు కు స్టీరింగ్ పొట్టకి బలంగా తాకడం వల్ల పొట్టలో నొప్పితో బాదపడుతున్నారు. సోమవరం గ్రామానికి చెందిన కండక్టర్ దుంగా సన్యాసిరావు కు స్వల్ప గాయాలయ్యాయి. అలాగే మొరకాల కి చెందిన ప్రగడ మహేశ్వరీ (గరిణీ), నర్సింగబిల్లి కి చెందిన మేడిశెట్టి వెంకటరమణ (74) కు భుజానికి గాయపడ్డారు. కాగా క్షతగాత్రులందరికీ డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్, సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, సివిల్ సర్జన్ డాక్టర్ గగన్ , డ్యూటి డాక్టర్ లు కృష్ణా , సురేఖ మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ఇదిలావుంటే అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామక ృష? హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ క ృషా?రావు తో ఫోన్ లో మాట్లాడి క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించమని చెప్పడం జరిగింది. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అదేశాలతో హస్పెటల్ కు హూటాహుటీన వెళ్ళిన వారిలో అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థాన ఛైర్మెన్ పీలా నాగశ్రీను, హస్పెటల్ అభివ ృద్ధి కమిటీ డైరెక్టర్ అళ్ల రామచంద్రరావు, జనసేన పార్టీ నాయకులు మంగా ఈశ్వర్, చదరం నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

# ఆటో డ్రైవర్లతో అవగాహన




**నర్సీపట్నం ,డిసెంబర్ 9 (మనసులో మాట)..** నర్సీపట్నం టౌన్ సీఐ గఫూర్ మంగళవారం నర్సీపట్నం టౌన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా సీఐ మాట్లాడుతూ ప్రయాణికులను ఎక్కించే, దించే సమయంలో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర?యించిన ఆటో స్టాండ్ల వద్దే ఆటోలను నిలపాలన్నారు. రోడ్ల మధ్య, జంక్షన్ వద్ద లేదా ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో వాహనాలను నిలుపరాదన్నారు. భద్రత నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ట్రాఫిక్ పోలీసు అధికారుల సూచనలకు పూర్తి సహకారం అందించాలని అన్నారు. డ్రైవర్లు ఖచ్చితంగా యూనిఫారం ధరించాలని, పరిమితికి మించి ప్రయాణికులను, ముఖ్యంగా ఫ్రంట్ సీట్లో ఎట్టి పరిస్థితుల్లోనూ కూర్చోబెట్టరాదన్నారు. ప్రతీ వాహనానికి అవసరమైన రికార్డులు ఉండాలని, డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉ ండాలన్నారు. ఆటో స్టాండ్లో సీరియల్ విషయంలో ఎటువంటి గొడవలు పెట్టరాదన్నారు. ఏమైనా విభేదాలు ఉంటే యూనియన్ అధ్యక్షుడు సమక్షంలో సమర్పరం చర్చించి పరిష్కరించుకోవాలని చెప్పారు. ఈ నిబంధనలను ఎవరు అతిక్రమించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో

# గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ



**నర్సీపట్నం, డిసెంబర్ 9 (మనసులో మాట)..** నర్సీపట్నం మున్సిపాలిటీ శారదానగర్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో వంద మంది గరిణీలు, బాలింతలకు స్వామివారి మహా ప్రసాదం, పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవాసమితి కన్వీనర్ రామకృష రామకృష మాట్లాడుతూ సత్యసాయి బాబా ఆశీస్సులతో వివిధ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా గరిణీలకు పౌష్టికాహారాన్ని అందజేసే కార్యక్రమాన్ని గత ఏడాది నవంబర్ నెలలో ప్రారంభించామన్నారు. ప్రతీ నెల 9వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ నెల నిర్వహించిన గరిణీలకు పౌష్టికాహారం పంపిణీకి ముందుకు వచ్చిన దాతలు గొలుగొండ మండలం, చోద్యం గ్రామానికి చెందిన ఆదపురెడ్డి సత్యనారాయణ(నాయుడుబాబు) కుందన కమలశ్రీ దంపతులు విరాళంగా అందజేశారని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు గంగాభవాని, వరలక్ష్మి పలువురు మహిళలు, ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సిబ్బంది, ఫార్మసీ సూపరిండెంటెంట్ కనకరాజు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో

# పంచకర్ల రంగనాథ్ జన్మదిన వేడుకలు



**పరవాడ డిసెంబర్ 9, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరవాడ జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు తనయుడు యువ నాయకులు పంచకర్ల రంగనాథ్ బాబు జన్మదిన సందరరేగా పరవాడ మండల ఎ న్డీ ఏ కూటమి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పరవాడ ఎన్డీఏ కార్యాలయంలో కేక్ కటింగ్, మరియు పరవాడ బీసీ కాలనీ మండల పరిషత్ స్కూల్లో పిల్లలకి పుస్తకాల పంపిణీ, మరియు పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పరవాడ మండలం ఇంచార్జ్ పంచకర్ల ప్రసాద్ రావు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, చింతకాయల సుజాత ముత్యాలు, పరవాడ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు, ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, కూటమి నాయకులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.



# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**చీడికాడ, డిసెంబర్ 9, (మనసులో మాట)..** రైతు సంక్షేమానికి ప్రభుత్వం క ృషి చేస్తుందని టిడిపి నాయకులు గౌరీపట్నపు నానాజీ అన్నారు మండలంలో దిబ్బపాలెం గ్రామంలో రైతులకు మినుము విత్తనాలను కూటమి నాయకులు మంగళవారం పంపిణీ చేశారు ఈ సందరరేగా నానాజీ మాట్లాడుతూ రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసిందన్నారు విత్తనాలు కావలసిన రైతులు సచివాలయం వచ్చి తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు డి మండిలు ఎంపీటీసీ దారపు పెద్ది నాయుడు గ్రామ టిడిపి యూత్ నాయకుడు గౌరి నాయుడు పిఏసిఎస్ డైరెక్టర్ మరగల సోము నాయుడు సచివాలయం వ్యవసాయ సహాయకులు కళ్యాణ్ పాల్గొన్నారు

# నర్సింగబిల్లి జెడ్పి హైస్కూల్ లో విద్యాశక్తి

డిప్యూటీ డిఇఓ పి. అప్పారావు పర్యవేక్షణ



**అనకాపల్లి, డిసెంబర్ 9 (మనసు లో మాట):** జిల్లా లోని కశింకోట మండలం నర్సింగబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఉపవిద్యాశాఖాధికారి పి. అప్పారావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయురాలు బి.వి లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో నిమ్మగడ్డ నాటిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



**చోడవరం, డిసెంబర్ 09(మనసులో మాట ):** గ్రామంలో పెచ్చు మీరి పోతున్న దోమల నివారణకు నిమ్మగడ్డ ఎంతగానో ఉపకరిస్తుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విద్యార్థులు నినదించారు . ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ విద్యార్థులచే అంకుపాలెం గ్రామంలో సేవా శిబిరం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామంలో నిమ్మగడ్డి ఉపయోగాలు, పెంపకం గురించి అవగాహన కల్పించారు . ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్థులకు నిమ్మగడ్డి మొక్కలు పంపిణీ చేయడంతోపాటు పంచాయతీ ఖాళీ స్థలం లో నిమ్మగడ్డిని నాటారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగులాపల్లి పరమేశ్వరి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రంథాలయ డిప్యూటీ ఆఫీసర్ దమయంతి ముఖ్య అతిథిగా పాల్గొని డిజిటల్ లైబ్రరీ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు . కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో డి.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు .

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

రైతులకు టార్పాలిన్ పంపిణీ చేస్తున్న కూటమి నేత కాండ్రేగుల గాంధీ




**మునగపాక, డిసెంబర్ 9, మనసులో మాట..** రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రైతులకు అనుకూలమైన నిర?యాలు అమలు చేస్తుందని మూలపేట కూటమినేత కాండ్రేగుల గాంధీఅన్నారు. మూలపేటలో 85 మంది రైతులకు టార్పాలిన్ పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మిగతా రైతులకు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులకు ఎంత అవసరమైన టార్పాలిన్ గత ప్రభుత్వంలో పంపిణీ చేయకపోవడం వల్ల రైతులన్నీ ఇబ్బందులు పడ్డారని ఆయన సందరరేగా గుర్తు చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు



# పోరుబాటలో.. బహిష్కరణకు గురైన జర్నలిస్టులు!



- 'రాజమండ్రి ప్రెస్ క్లబ్' అనాలోచిత చర్య పట్ల నిరసన
- కమిటీయే లేనప్పుడు ఈ నిర్ణయాలేమిటని ఆగ్రహం
- 'రాజమండ్రి ప్రెస్ క్లబ్' ఎన్నికలు జరిపించాలని డిమాండు
- 12న కలెక్టర్, ఎస్పీలను కలిసేందుకు ఒక వర్గం నిర్ణయం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9:** ఇక్కడ 'వెలి' అంటే చట్టరీత్యా నేరం కాబట్టి 'బహిష్కరణ' అనే పదం వాడాల్సి వచ్చింది కానీ..ఈ రెండు పదాల కంటే అత్యంత దారుణంగా అవమానాలకు రాజమహేంద్రవరం పాత్రికేయులలో 'కొంతమంది' గురవుతున్నారు. మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. నిజంగా 'రాజమండ్రి ప్రెస్ క్లబ్' పాలకవర్గం అంటూ ఒకటి నిబంధనలకు అనుగుణంగా, క్లబ్ స్థాపన సమయంలో రూపొందించుకున్న బైలా ప్రకారం సక్రమంగా అమలు జరుగుతుంటే ఎవరూ బాధపడరు. కానీ..ఈ క్లబ్ కు గత కొన్నేళ్ళుగా రెన్యువల్ కాకుండా, గత కొన్నేళ్ళుగా ఎన్నికలు జరపకుండా కొందరి చేతుల్లో మొత్తం ప్రెస్ క్లబ్ వ్యవహారాలు కొనసాగడం పట్ల చాలామంది జర్నలిస్టులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఏటా ఎన్నికలు నిర్వహించాలి. కనీసం రెండేళ్ళకు ఒకసారైనా ఎన్నికలు నిర్వహించాలి. అటువంటిది ఆరేడు సంవత్సరాలుగా నిబంధనలకు తూట్లు పొడుస్తూ..నేనే రాజు, నేనే మంత్రి అన్న తీరుగా కొందరు వ్యవహరించడాన్ని 'బహిష్కరణ'కు గురైన జర్నలిస్టులు నిరసిస్తున్నారు. తాము ప్రెస్ క్లబ్ నుండి బహిష్కరణకు గురవటం పట్ల ఆవేదన చెందడం లేదని, బహిష్కరించడానికి వీరికేమి అర్హత ఉందని ప్రశ్నిస్తున్నామని అంటున్నారు. తొలి జాబితా, మలి జాబితా అంటూ క్లబ్ లో సభ్యులుగా ఉన్న వారి జాబితాలు విడుదల చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జర్నలిస్టు అన్న ప్రతీ ఒక్కరికీ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం ఉండాలని, అర్హతలేని వ్యక్తులకు సభ్యత్వం కల్పించి..అర్హులను అనర్హులుగా ప్రకటించడాన్ని పలువురు జర్నలిస్టుల తూర్పారబడుతున్నారు. సభ్యులను రెండుగా చీల్చి..ఆ రెండు వర్గాలను నాలుగు గ్రూపులుగా చీలేలా విభేదాలు సృష్టించి 'కొందరు స్వార్థపరులు' ఆనందిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన పాత్రికేయులను లక్ష్యంగా చేసుకుని 'ప్రెస్ క్లబ్' లోకి అడుగు పెట్టకుండా, తమ దాదాగిరికి అడ్డు లేకుండా..'బహిష్కరణ' నిర్ణయం తీసుకున్నారనేది పలువురు పాత్రికేయులు అభిప్రాయం.

అసలు ఇటువంటి నిర్ణయం రాష్ట్రంలో కాని, దేశంలో మరెక్కడా..జర్నలిస్టుల విషయంలో తీసుకున్న దాఖలాలు లేవు. అందులోనూ అధికారంలో లేని వ్యక్తులు ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమని, చట్ట రీత్యా కూడా నేరమని జర్నలిస్టులకు మద్దతు ఇస్తున్న పలువురు న్యాయవాదులు చెబుతున్నారు.

**ప్రెస్ క్లబ్ ఎన్నికలే అజెండాగా..**

రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు నిర్వహించాలన్నదే ప్రధాన అజెండాగా పలువురు జర్నలిస్టులు ఉద్యమ బాటకు సమాయత్తం అవుతున్నారు. ఈ మేరకు సోమవారం రాత్రి స్థానిక ఆర్పీసీ కార్యాలయంలో సుమారు 30 మంది పాత్రికేయులు సమావేశమై, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించుకున్నారు. ఈ సమావేశానికి ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది మేడా శ్రీనివాస్ అధ్యక్షత వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకంగా ఎన్నికలు జరగకుండా గత ఆరేళ్లుగా అనధికారంగా కొనసాగుతున్న

ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ కార్యవర్గం, పెద్దల వ్యవహార శైలిని నిరసిస్తూ వెంటనే ఎన్నికలు జరిపించాలని డిమాండు చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీకు ఈ నెల 12న వినతి పత్రాలు సమర్పించాలని తీర్మానం చేశారు. ఈ తీర్మానానికి సభ్యులందరూ ఆమోదం తెలపడమే కాకుండా, ఐక్యతగా పోరాటం చేయడానికి సంసిద్ధమవుతున్నట్లు స్పష్టం చేశారు. మెజారిటీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే యూనియన్లకు అతీతంగా ప్రెస్ క్లబ్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టడానికి కూడా సంసిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. తమ ఉద్యమం వ్యక్తిగతంగా ఎవరికీ వ్యతిరేకం కాదని, సంస్థాగతంగా జరుగుతున్న లోపాల పైన, ఎన్నికలు జరగాలని, కార్యవర్గం ఏర్పడాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న పోరాటమేనని మెజారిటీ సభ్యులు స్పష్టం చేశారు. గత ఆరేళ్లగా జవాబుదారీ తనం లేకుండా వ్యవహరించడం, క్లబ్బుకు వచ్చిన ఆదాయ వ్యయాల లెక్కలను సమర్పించక పోవడం, వృత్తిలోకి నూతనంగా ప్రవేశించిన సభ్యులకు సభ్యత్వం ఇవ్వకపోవడం ప్రధాన కారణాలుగా ఈ సమావేశానికి హాజరైన సభ్యులు ఐక్య పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి అయిదుగురితో స్టీరింగ్ కమిటీ ఏర్పాటుకు సభ్యులు నిర్ణయం తీసుకున్నారు.

**జర్నలిస్టుల పేరుతో దందాలను అరికట్టేందుకే ఈ నిర్ణయం..**

రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు సరైన నాథుడు లేకపోవడాన్ని అలుసుగా తీసుకుని ఎవరికి వారే జాబితాలను తయారు చేసుకుని దందాలు చేయడాన్ని ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. ఇటువంటి జాబితాల కారణంగా అసలైన జర్నలిస్టులకు కార్యక్రమాలకు సంబంధించి సమాచారం అందటం లేదన్నారు. నగరంలో ఎవరైనా మీడియా సమావేశం లేదా సమాచారం ఇవ్వాలంటే ఎవరిని సంప్రదించాలో కూడా చాలామందికి తెలియక..సందిగ్ధంలో ఉంటున్నారని, ఇదే అవకాశంగా భావించి కొందరు దళారీలు, బ్రోకర్లు ఇష్టానుసారంగా వ్యవహరించి పాత్రికేయ రంగానికి ఉన్న విలువలను దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల డెల్టా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం, నగరంలో ఒక మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం, విద్యా సంస్థలు నిర్వహించే మీడియా సమావేశాలలో బ్రోకర్లు రంగప్రవేశం చేసి..మేమున్నాం, మేము చూసుకుంటాం, పిచ్చి పబ్లిసిటీ ఇచ్చే బాధ్యత మాదంటూ నిర్వాహకులను బురిడీ కొట్టించి అధిక మొత్తంలో సొమ్ములు వసూలు చేస్తున్నారని పాత్రికేయులు చెబుతున్నారు. కనీసం మీడియా సమావేశానికి వచ్చిన పాత్రికేయులకు నిర్వాహకులు సిద్ధంగా ఉంచిన కానుకలను కూడా..ఈ బ్రోకర్లు 'ఇప్పుడు కాదు..మేమే వారి ఇళ్ళకు, కార్యాలయాలకు పంపిస్తాం' అంటూ గుత్తంగా తరలించుకు పోతున్నారని..ఇలా ఒకటీ రెండూ కాదు..ఎన్నో దారుణాలు చోటు చేసుకుంటున్నాయని అంటున్నారు. ఇటువంటి మోసాలు, అరాచకాలు, దోపిడీల వల్ల జర్నలిస్టులపై ఉన్న గౌరవం పోతోందని, చులకన అవుతున్నామని..ఎవరు జర్నలిస్టో, ఎవరు యర్నలిస్టో కూడా తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పోరాటం ప్రెస్ క్లబ్ హస్తగతం చేసుకోవాలనో, ఆధిపత్యం చెలాయించాలనో మాత్రం కాదన్నారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు ఉన్న విలువ, పాత్రికేయులకు గౌరవాన్ని కాపాడటం కోసమే తమ ఉద్యమం అని పలువురు పాత్రికేయులు చెప్పారు. మరి వీరు ఆందోళనకు చేతులు కలిపేది ఎంతమంది?, అదృశ్య హస్తాలతో అడ్డుకునేది ఎంతమందో చూడాలి. ఏది ఏమైనా రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు గత వైభవం రావాలని పాత్రికేయులే కాదు..నగరంలో ఉన్న అన్ని రంగాల వారు, మేధావులు, ప్రజాప్రతినిధులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. సంఘటితమైన జర్నలిస్టులు ఒక అడుగు ఉద్యమ దిశగా వేశారు.. వారి వెనుక మరెన్నో అడుగులు పడాలని, చేతులు కలిపి ముందుకు కదలాలని..అధికారులు, ప్రజాప్రతినిధులు అందుకు అనుగుణంగా స్పందించాలన్నదే పాత్రికేయుల అందరి 'మనసులో మాట'.



## రైతులను దోచుకుంటున్న ధాన్యం వ్యాపారులు

**- బస్తాకు 100 నుండి 300 కోత -**

**అమలాపురం( మనసులో మాట) డిసెంబరు 9 :** రాష్ట్ర ప్రభుత్వం రైతుకు అండగా ఉండి గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన పంటను అమ్ముకోవాలని అధికారులు,ప్రజా ప్రతినిధులు ఊదరకొడుతున్నా వ్యాపారులు మాత్రం రైతులను దోచుకుంటూనే ఉన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన రైతుకు ఏ విధంగా కూడా లాభం పొందలేకపోతున్నాడు. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వమేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం కోనసీమ జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వరి కోతల ప్రారంభమయ్యాయి. దీంతో ధాన్యం కొనుగోలు ఊపందుకుంది. రైతుపండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లడానికి గోనెసంచులు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన ప్పటికీ రైతు తన కళ్ళాల నుండి ధాన్యాన్ని తీసుకెళ్ల లేకపోతున్నాడు దీనికి ప్రధాన కారణం ట్రాన్స్ పోర్ట్ లేకపోవడమే. అయితే ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ చార్జీలు అమలాచార్జీలు చెల్లించినప్పటికీ రైతుకు మాత్రం అవి అందటం లేదు . వ్యాపారులు ఇక్కడే రైతులను దారుణంగా మోసం చేస్తున్నారు. రైతు కళ్ళంలో ధాన్యం కొనుగోలు చేసిన వ్యాపారులు బస్తాకు 100 రూపాయలు తీసుకుంటున్నారు. దీని వారు చెప్పే కారణం ధాన్యం తూకం, ట్రాన్స్పోర్ట్ కోసం అని,అలాంటప్పుడు రైతులకు ప్రభుత్వం ఇచ్చే ట్రాన్స్పోర్ట్, హామాలి చార్జీలు లెక్క ప్రకారం ఇవ్వాలి కాని ఇవ్వడంలేదని రైతులు బహిరంగ చెబుతున్నారు. రైతు భరోసా కేంద్రంలో ఉన్న టెక్నికల్ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ చార్జీలు అ ప్రైవేట్ వాహనంలోనే కొడుతున్నారు దీంతో రైతుకు రావలసిన ట్రాన్స్పోర్ట్ చార్జీలు హామాలి చార్జీలతో పాటు బస్తాకు 100 రూపాయలు చొప్పున ధాన్యం వ్యాపారులు బస్తాకు రూ. 100 నుండి 300 వ్యాపారులు రైతు దగ్గర అడ్డంగా తీసుకుంటున్నారు. దీంతో వారి ఎటువంటి పెట్టుబడులు లేకుండా రోజుకు10వేలనుండి 20 వేల వరకూ సంపాదిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న టెక్నికల్ అసిస్టెంట్లు కూడా ఈ వ్యాపారులకే మద్దతుగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినవిల్లి మండలంలో ఈ తతంగం జోరుగా సాగుతుంది. కష్టపడి పంటను పండించిన రైతుకు మాత్రం కష్టమేమీ తప్ప ఏ విధమైన లాభం రావడం లేదని దీనిపై జిల్లా వ్యవసాయ అధికారులు అయినవిల్లి మండలంలో ఇప్పటివరకు రైతు భరోసా కేంద్రాల్లో జరిగిన ధాన్యం కొనుగోలుకు సంబంధించి ట్రాన్స్ పోర్ట్ ఛార్జీలు ఎవరికి చెల్లించారనే దానిపై తనిఖీలు నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## పెండ్యాల పంపింగ్ స్కీం ద్వారా సాగునీరు విడుదల చేసిన మంత్రి కందుల

**- హర్షం వ్యక్తం చేసిన రైతాంగం**



**నిడదవోలు (మనసులో మాట), డిసెంబరు 9:** పెండ్యాల పంపింగ్ స్కీం ద్వారా సాగునీరు విడుదల చేయటం సంతోషంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం నిడదవోలు నియోజకవర్గంలోని విజ్జేశ్వరం గ్రామంలో పెండ్యాల పంపింగ్ స్కీమ్ ద్వారా సాగునీటి విడుదల కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పెండ్యాల పంపింగ్ స్కీం ద్వారా అన్నదాతలకు సాగునీటి అవసరాలకు నీరు విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. సకాలంలో మరమ్మతులు చేయకపోవడం వల్ల, మోటార్లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల నీటి విడుదల కార్యక్రమం ఆలస్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు సాగునీటి సంఘం సహకారంతో నీరు విడుదల చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపడం సంతృప్తిగా ఉందని తెలిపారు. ఇప్పటికే మరమ్మతుల ఖర్చుల నిమిత్తం నిధులు విడుదల చేయాలని కోరుతూ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు సాగునీటి సంఘం రాసిన లేఖను అందించానని గుర్తు చేశారు. ఇందుకు దాదాపు రూ. 7.5 లక్షలు ఖర్చు అవుతుందని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కాడా)తో మాట్లాడామని, అక్కడి నుండి అనుమతి రావాల్సి ఉందన్నారు. గతంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ గా పనిచేసి ప్రస్తుతం రీహాబిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ (ఆర్ అండ్ ఆర్) లో విధులు నిర్వర్తిస్తున్న ప్రశాంతితో ఈ అంశం పై మాట్లాడానని చెప్పారు. ఈ అంశాన్ని ఆమె ఫాలోఅప్ చేస్తున్నట్లుగా మంత్రి వివరించారు. త్వరలోనే శుభవార్త వింటామని అన్నారు. స్థానిక అధికారులు ఈ విషయంపై మరింత శ్రద్ధ వహించాలని ఆదేశించారు.



సామర్థ్యవంతమైన నీటి నియంత్రణతో కూడిన నీటిపారుదల వ్యవస్థ పునరుద్ధరణకు, నిరంతర పర్యవేక్షణ నిర్వహణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంత్రి కందుల దుర్గేష్, సాగునీటి సంఘాల చొరవతో సాగునీటి సౌకర్యం లభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.



టెట్ పరీక్షల నిర్వహణకు

## పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

**ఏలూరు, డిసెంబర్, 9(మనసులో మాట)..** జిల్లాలో ఈనెల 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరగనున్న 'టెట్' పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. 'టెట్' పరీక్ష నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులపై మంగళవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ 'టెట్' పరీక్ష ఈనెల 10వ తేదీ నుండి 21 వ తేదీ వరకు రెండు కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని, రోజుకు రెండు సమయాలలో జరుగుతుందన్నారు. ఉదయం 9. 30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2. 30 నిల నుండి 5 గంటల వరకు జరుగుతుంద న్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలనీ పోలీసు అధికారులను జేసీ ఆదేశించారు.పరీక్ష సమయంలో విద్యుత్ కు ఎటువంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బస్సు సర్వీసులు ఏర్పాటుచేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యం ఉండేలా చూడాలని, పరీక్షకు హాజరయ్యే హాజరయ్యే అభ్యర్థుల ఫోటో కలిగిన హాల్ టిక్కెట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని, హాల్ టికెట్ తో తోపాటు ఫోటో ఐడి ని కూడా పరిశీలించాలన్నారు.వైద్య కేంద్రాలు ఏర్పాటుచేయాలని డిఎహెచ్ ఓ ని జేసీ ఆదేశించారు.టెట్ పరీక్షల నిర్వహణ సమయంలో అభ్యర్థుల సందేహాల నివృత్తికి గాను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలనీ డీఈఓ ని జేసీ ఆదేశించారు.

## స్క్రబ్ టైపస్ బ్యాక్టీరియా వ్యాప్తి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 9:** స్క్రబ్ టైపస్ బ్యాక్టీరియా కీట కాలు వ్యాప్తి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం వైద్యాధి కారులతో స్థాని కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బ్యాక్టీరియా పంట పొలాలు తేమ ఉన్న ప్రదేశా లలో వ్యాప్తి చెందుతుందని అదేవిధంగా పేడపురుగు నుండి లార్వా లు వ్యాప్తి చెంది కీటకాలుగా జనిస్తా యన్నారు. ఇది కుట్టిన వెంటనే 5 సార్లు జ్వరం రావడంతో పాటుగా తలనొప్పి బద్ధకంగా ఉంటుందన్నారు. అదేవి ధంగా శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుందన్నారు. ఇది కుట్టినచోట నల్లని మచ్చ ఏర్పడుతుందని సాధారణ యాంటీవైరస్ మందుల ద్వారా నివారించుకోవచ్చునన్నారు. వ్యక్తులు వారు ధరించే దుస్తులు ఒంటినిండా ఉండాలని సామాజిక పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత విధిగా పాటిం చాలన్నారు. లోషన్ పోసుకొని నేలపై కాకుండా మంచం మీద నిద్రించాలన్నారు ఇది కుట్టి న సమీపంలోని వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ భరత లక్ష్మి, డి సి హెచ్ ఎస్ కార్తీక్ డాక్టర్ ప్రతాప్ రాపిడ్ రెస్పాన్స్ టీం డాక్టర్లు తిరుమలరావు అరుణకు మారి శ్రీనివాస్ జాన్ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

'స్పార్క్' కార్యక్రమంతో యువ ఆవిష్కర్తలకు

## నూతన దిశా నిర్దేశం

- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో మూడు రోజుల బూట్ క్యాంప్ ప్రారంభం
- ఆర్టీఐహెచ్ డైరెక్టర్ మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9:** రాజమహేంద్రవరం రూరల్ మండలం పరిధిలో బొమ్మూరులోనీ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో మంగళవారం ప్రారంభమైన మూడు రోజుల స్పార్క్ (స్పెషలైజ్డ్ ప్రోగ్రామ్ ఫర్ అడ్వాన్స్‌డ్ అండ్ రియల్‌టైమ్ నాలెడ్జ్) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం స్పార్క్ కార్యక్రమం పై దిశానిర్దేశం చేశారు. డిసెంబరు 9 నుంచి 12 వ వరకు జరిగే ఈ బూట్ క్యాంప్ యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచన, సమస్యల పరిష్కారం, స్టార్టప్ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా రూపొందించబడిందన్నారు. ఈ సందర్భంగా జేసీ, ఆర్టీఐహెచ్ డైరెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ "వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్" లక్ష్యానికి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ దృష్టికోణానికి స్పార్క్ కార్యక్రమం కీలక వేదికగా నిలుస్తుందన్నారు. సమస్యలను గుర్తించటం నుండి ప్రోటోటైప్ అభివృద్ధి వరకూ యువతను మార్గనిర్దేశం చేసే సామర్థ్యం ఈ ప్రోగ్రామ్‌కు ఉందన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా పాల్గొనే వారికి నిపుణుల మార్గదర్శకత్వం, సాంకేతిక పరిజ్ఞానం, వనరులకు సులభ ప్రాప్యత, ప్రయోగశాలల వినియోగం, సామర్థ్యాభివృద్ధి వర్క్‌షాపులు వంటి ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. ఆవిష్కరణ ఆధారిత వృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని, ప్రాంతీయ అభివృద్ధితో పాటు జాతీయ పురోగతికి కూడా దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఆర్టీఐహెచ్ అందిస్తున్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకుంటూ సృజనాత్మక ఆలోచనలను వాస్తవిక పరిష్కారాలుగా మార్చాలని జేసీ మేఘా స్వరూప్ చెబుతూ విద్యార్థులను ప్రోత్సహించారు. మొదటి రోజు సెషన్లలో సమస్య నిర్వచనం, కస్టమర్ సెగ్మెంట్ల గుర్తింపు, ప్రాక్టికల్ సొల్యూషన్లపై బ్రెయిన్ స్టార్మింగ్ అంశాలపై చర్చ నిర్వహించారు. ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ హక్కులపై విఠల్ కుమార్, ఐడియా జనరేషన్‌పై ఎడ్జ్ వన్ ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన శ్రీరామ్ కుమార్ రామదేవ్ ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. పియర్ లెర్నింగ్, ఓపెన్ డిస్కషన్, ఐడియా ఎక్స్ఛేంజ్, ఇంటరాక్టివ్ చర్యలు విద్యార్థుల సృజనాత్మకతను మరింతగా రేకెత్తించాయి. సుమారు 120 మంది పాల్గొనడం ఈ కార్యక్రమంపై ఉన్న ఆసక్తికి నిదర్శనం అన్నారు. తొలుత కార్యక్రమ ప్రధాన లక్ష్యాలు, దిశా దృక్పథం, ఆవిష్కరణ అవకాశాలను ఆర్టీఐహెచ్ నోడల్ ఆఫీసర్ టీ సూర్యప్రకాశ్ వివరించారు. రాబోయే రోజుల్లో కూడా ఆవిష్కరణ, సమస్యల గుర్తింపు, సహకార అభ్యాసం పై కేంద్రీకృత సెషన్లు కొనసాగనున్నాయి. చివరి రోజు విద్యార్థులు బృందాలుగా చర్చలు, వ్యాయామాలు నిర్వహించి ఔత్సాహిక ఆలోచనను అభివృద్ధి చేసుకోనున్నారు. ఆర్టీఐహెచ్ రీజనల్ సెంటర్ పరిధిలోని తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి నమోదు చేసుకున్న స్టార్టప్ ప్రతినిధులు, ఆర్టీఐహెచ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ. 2.05 కోట్లతో శరవేగంగా పనులు

- ఎక్కడా లేని విధంగా పూలే అంబేడ్కర్ భవనం
- బడుగు బలహీనవర్గాల ఆలోచనలకు అనుగుణంగా నిర్మాణం
- భవన నిర్మాణానికి మరో రూ. 80 లక్షలు అవసరం
- అయిదారు నెలల్లో పూర్తిచేయాలన్నదే సంకల్పం
- విద్యార్థుల వసతితో స్టడీ సర్కిల్ వినియోగించుకునేలా చర్యలు
- ఇప్పటి వరకు రూ. 6 కోట్లకు పైగా సీఎస్సార్ నిధులు తెచ్చాం
- మరి గత ఐదేళ్లలో సీఎస్సార్ నిధులు ఎక్కడికి పోయాయి
- ప్రణాళికా బద్ధంగా పుష్కరాల పనులు
- పూలే - అంబేడ్కర్ భవన నిర్మాణ పనులను సమీక్షించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9:** గోదావరి గట్టున ప్రతిష్ఠాత్మకంగా రివర్ ఫ్రెంట్ అభివృద్ధి చేసుకుంటున్న నేపథ్యంలో గట్టు ఎదురుగా నిర్మిస్తున్న పూలే- అంబేడ్కర్ భవన పనులు రూ.2.05 కోట్లతో శరవేగంగా జరుగుతున్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. దేశంలో ఎక్కడైనా సరే అంబేడ్కర్ భవన్, పూలే భవన్ లు వేరు వేరుగా ఉంటాయని, రెండూ కలిపి నిర్మిస్తున్న భవనం మన రాజమహేద్రవరం నగరంలోనే అన్నారు. ఇక్కడ బడుగు బలహీన వర్గాలు ఎక్కువగా ఉండటంతో వారి ఆలోచనలకు అనుగుణంగా నిర్మిస్తున్నామని తెలిపారు. గోదావరి గట్టు ఎలక్ట్రిసిటీ ఆఫీసు సమీపంలో నిర్మాణంలో ఉన్న పూలే- అంబేడ్కర్ భవన్ ను ఎమ్మెల్యే వాసు మంగళవారం కూటమి నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. అభివృద్ధి పనులను సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సహకారంతో గత ఏడాది రూ.80 లక్షలు, ఈ ఏడాది రూ.50 లక్షలు ఎంపీ నిధులు మంజూరు కావడంతో టెండర్లు పిలిచి పనులు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏపీ పేపర్ మిల్లు నుంచి రూ. 50 లక్షలు, రాజ్యసభ సభ్యుడు బీదం మస్తాన్ రావు యాదవ్ సహకారంతో ఎంపీ నిధులు రూ.25 లక్షలు తీసుకు రావడం జరిగిందని ఆయన చెప్పారు. అవి కూడా టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నట్లు తెలిపారు.

మరో రూ. 80 లక్షలు తీసుకొస్తే మొత్తం పనులు సంపూర్ణంగా పూర్తి కాగలవని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఈ మేరకు నిధులు కావాలని పార్లమెంట్, రాజ్యసభ సభ్యులను అడిగామని ఆయన తెలిపారు. వాళ్ళు కూడా హామీ ఇచ్చారని, మరో ఐదారు నెలల్లో పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చూస్తునట్టు ఆయన చెప్పారు. పైన విద్యార్థులు వసతి పొంది, స్టడీ సర్కిల్ గా వినియోగించుకునేలా చేయాలన్నది మూల్ నివాస్ వేదిక ఆశయమని, ఈ ఆలోచనను గౌరవిస్తూ తగు కార్యక్రమాలు తీసుకుంటామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. కార్పొరేషన్ పరంగా చేసేవి చేస్తూనే, లోక్ సభ, రాజ్య సభ సభ్యుల నుంచి ఎంపీ నిధులు తీసుకు రావడంతో పాటు అధికంగా సీఎస్సార్ నిధులు కూడా సమీకరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఈ 18 నెలల్లో రాజమండ్రి సిటీ నియోజక వర్గం నుంచి రూ. 6 కోట్లకు పైగా సీఎస్సార్ నిధులు తీసుకు వచ్చి, తమ చిత్తశుద్ధి నిరూపించామని గర్వంగా చెబుతున్నామని అన్నారు. ఇప్పటి వరకూ ఏ శాసనసభ్యుడు ఇంత పెద్ద ఎత్తున సీఎస్సార్ నిధులు తీసుకు రాలేదని, ఇలా తేవడం సామాన్య విషయం కాదని ఎమ్మెల్యే వాసు అన్నారు. మరో రూ. 80 లక్షలు కూడా సీఎస్సార్ నిధులు తీసుకు రాబోతున్నామని, ఈ నిధులతో ఎక్కువగా విద్యకు, వైద్యానికి, కమ్యూనిటీ హాల్స్ కి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. ఈ 18 నెలల్లో ఇంత పెద్ద మొత్తంలో సీఎస్సార్ నిధులు తీసుకువచ్చామని, మరి గత ఐదేళ్లలో సీఎస్సార్ నిధులు ఏమైపోయాయని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. ఇప్పుడు కూటమి హయాంలో ఇచ్చిన సంస్థలు గతంలో కూడా సీఎస్సార్ నిధులు ఇచ్చే అవకాశం ఉందని, మరి ఎక్కడికి పోయాయని ఆయన అన్నారు. చేతకాని తనమా, సూట్ కేసులకు కక్కుర్తిపడి వదిలేశారా అనేది ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం గత పాలకులకు ఉందన్నారు. పుష్కరాల సమీక్ష సందర్భంగా నగరంలో డ్రెయినేజి కోసం రూ.100 కోట్లతో అంచనాలు తయారుజేయమనడం, అవి తయారవ్వడం అయిందని ఆయన చెప్పారు. ప్రతి వార్డులో పనుల అంచనాలు, ఘాట్లలో అభివృద్ధి, కొత్త ఘాట్ల ఏర్పాటు వంటివి కూడా అంచనాలు సిద్ధంగా ఉన్నాయని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇంకా ఏడాదిన్నర పైగా కాలం ఉందని, అప్పటికప్పుడు కాకుండా ప్రణాళికా బద్ధంగా పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఘాట్లు కూడా కట్టేసి వదిలేయకుండా అక్కడ టూరిజం అభివృద్ధిలో భాగంగా ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు ఆయన వెంట ఉన్నారు.



## కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

### - కిర్లంపూడి ఎంపీపీ తోట రవి

**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 9..** కోటి 80 లక్షల రూపాయలతో ఎన్.అర్.జి.ఎస్ నిధులతో కిర్లంపూడి మండలం వీరవరం నుండి భూపాలపట్నం బి టి రోడ్డు నిర్మాణం పనులను పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ ఉమాశంకర్ తో కలిసి కిర్లంపూడి ఎంపీపీ తోట రవి పనులను పరిశించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని ముఖ్యంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లు,లింక్ రోడ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని అందులో భాగంగాకిర్లంపూడి మండలం వీరవరం గ్రామం నుండి భూపాలపట్నం గ్రామం వరకు నూతనంగా కోటి 80 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులు శరవేయంగా సాగుతున్నాయని పూర్తి కావస్తున్నాయని తోటరవి తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఈ రోడ్డు పనులు చేపట్టామని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నానన్నారు.ఎన్నో సంవత్సరాలుగా నుండి భూపాలపట్నం వెళ్లే రోడ్డు ఎంతో అద్వానంగాతయారవడంతోఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి ఈ రోడ్డు పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. తొందరలోనే రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభిస్తామని అన్నారు.

## మల్లేపల్లి హైస్కూల్ లో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోహన్ రావు



**గండేపల్లి (మనసులోమాట) డిసెంబరు 9..** జీవితమనే పరీక్షను జయించటమే విద్యార్థులకు అసలైన సవాల్ కావాలని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్షల కోసం జీవితాల్ని పణంగా పెట్టొద్దని ఆయన పిలుపునిచ్చారు. గండేపల్లి మండలం మల్లేపల్లి హైస్కూల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. వంటశాలలో భోజనాలు తయారు చేసే తీరును ఆయన పరిశీలించి నాణ్యమైన నిత్యవసర వస్తువులు వంటలకు ఉపయోగిస్తున్నారో లేదో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందర్నీ స్వయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గం లో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పనిచేస్తున్నారని భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ వద్ద ఎడ్యుకేషనల్ హబ్ తీసుకువచ్చేందుకు ఆయన కృషి చేస్తున్నారని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా స్కూల్స్ కు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పిల్లలందరూ చదువుకునేందుకు తల్లికి వందనం చదువుకునే ప్రతి ఒక్కరికి 15 వేల రూపాయలు అందిస్తున్నారని మోహన రావు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలగ రెడ్డి భద్రరావు, తెలగ రెడ్డి ప్రకాష్, త్రిమూర్తులు కాటేపల్లి భద్రం, బాబులు, నూకరాజు, దుర్గారావు, రాంబాబు, కోటేశ్వరరావు, చింతపల్లి భద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహణ



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 9..** జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు హాజరై పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ ను స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లోమాదారపు వీరబాబు, కురుమళ్ళ నాగేశ్వరరావు, బొడ్డు కొండ వెంకటరమణ, సత్తి సోమరాజు, గంధం శ్రీనివాస్, మేడి బోయిన గంగ, అంకం ఓం కృష్ణ, అడబాల వీరబాబు,రామకుర్తి శ్రీమన్నారాయణ, కృష్ణాపురం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితునికి మంత్రి సుభాష్ రూ. 10 వేలు ఆర్థిక సాయం

**రామచంద్రపురం (మనసులో మాట) డిసెంబర్ 9..** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఒక వ్యక్తికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. వివరాల్లో కెలితే రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామం గ్రామపంచాయతి బియ్యం పేటకి చెందిన వాసంశెట్టి శంకర్రావు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన అనారోగ్య పరిస్థితిని స్థానిక కూటమి పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్ అతని ఇంటికి వెళ్లి పరామర్శించి వైద్య సహాయం నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించి, ధైర్యం చెప్పారు. మందులు సక్రమంగా తీసుకుంటూ మనోధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో జీవించాలని సూచించారు. మంత్రి సుభాష్ ఔదార్యానికి శంకర్రావు కుటుంబ సభ్యులు , స్థానిక కూటమి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సచివాలయ సర్వేలను సమీక్షించిన ఎంపీడీవో



**కాజులూరు (మనసులో మాట) డిసెంబరు 9..** సచివాలయంలో గల సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో జె.రాంబాబు ఆదేశించారు .మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రేడ్ 5 కార్యదర్శిలతో సర్వేలు పంచాయతీ అన్నులు వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందరరేగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ సమిత్వ సర్వే కి సంబంధించి నాలుగు గ్రామాల్లో 100% పూర్తయిందని మిగిలిన గ్రామాల్లో 57 శాతం మాత్రమే పూర్తయ్యాయని వీటిని ప్రభుత్వం నిర్దేశించిన క్రమంలో పూర్తి చేయాలని అలాగే పంచాయతీ పరిధిలో గల ఇంటి పన్ను వసూళ్లు ఇప్పటి వరకు 23% మాత్రమే వసూలు జరిగిందని మిగిలిన 77% పూర్తి చేయాలన్నారు. సచివాలయం పరిధిలో గల మరిన్ని సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణిరావు ముద్రగడ సత్యనారాయణమూర్తి పంచాయతీ కార్యదర్శులు , గ్రేడ్ 5 కార్యదర్శులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థిని పై అత్యాచారం చేసిన వ్యక్తి అరెస్ట్

- నిందితుడు పై పొక్సో యాక్ట్, పలు సెక్షన్ లు కేసులు నమోదు
- నిందితుడికి సహకరించిన మరో ఇద్దరి పై కేసు నమోదు



**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 9:** ముమ్మిడివరం మండలం ఠాణేలంక డా.బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఆసుపత్రికి తీసుకువెళ్లాలంటూ తీసుకువెళ్లి అత్యాచారం జరిపిన కేసులో ప్రదాన నిందుతుడుతో పాటు సహకరించిన మరో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు అమలాపురం డిఎస్పీ టి.ఎస్.ఆర్ కె. ప్రసాద్ మంగళవారం ముమ్మిడివరం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. డిఎస్పీ తెలిపిన వివరాలు ప్రకారం వివాహితుడైన నిందుతుడు మోకా గిరిబాబు బాలిక ఇంటి సమీపంలోనే నివసిస్తూ బాలిక కుటుంబంతో సన్నిహితంగా మెలుగుతూ బాలికను లొంగదీసుకుని ఎప్పటినుంచో అత్యాచారానికి పాల్పడేవాడని డిఎస్పీ వెల్లడించారు.ఆ క్రమంలోనే డిసెంబరు 3 వ తేదీన బాబాయ్ అనిచెప్పి బాలికను ఆసుపత్రిలో చూపించాలని గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులను నమ్మించి గిరిబాబు మరో మహిళ నేరేడుమిల్లి అర్చనా దేవి సహకారంతో తీసుకువెళ్లాడని తెలిపారు.రాత్రయినా బాలిక రాకపోవడంతో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు స్థానిక పోలీసులను ఆశ్రయించారని తెలిపారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి. శారద పిర్యాదు మేరకు ముమ్మిడివరం సి. ఐ. మోహన్కుమార్ ఆధ్వర్యంలో ముమ్మిడివరం ఎస్. ఐ. జ్వాలా సాగర్ లు నా పర్యవేక్షణ లో ప్రత్యేక బృందాలతో బాలిక ఆచూకీ గుర్తించమన్నారు.గురుకుల పాఠశాల నుండి బాలికను, మరో మహిళ అర్చన ను తీసుకుని ముమ్మిడివరం వచ్చిన తర్వాత తనకు సహకరించిన అర్చనా దేవి ని ముమ్మిడివరం లో వదలి గిరిబాబు బాలికను మోటార్ సైకిల్ పై తూర్పు గోదావరి జిల్లాలో గౌరి పట్నం తీసుకొని వెళ్లి అక్కడ కొంచెంసేపు గడపి మరలా అమలాపురం లోని శ్రీ గణపతి లాడ్జ్ లో రూమ్ను అద్దెకు తీసుకుని అత్యాచారం జరిపడాన్నారు. బాధిత బాలిక ఇచ్చిన వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేసి నిందితుడు గిరిబాబు తో పాటు అతనికి సహకరించిన మహిళ అర్చనా దేవిని, వీరికి గది అద్దెకు ఇచ్చిన లాడ్జి గుమస్తా నాగారపు వెంకటరమణ (బద్రి )ను కూడా సోమవారం అరెస్ట్ చేశామని మంగళవారం కోర్టులో హాజరు పరిచమన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ బాలికల పై ఇటువంటి అఘాత్యాలకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, రౌడీ షీట్ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. గురుకుల పాఠశాలలలో ఇటువంటి ఘటనే మొన్న కాకినాడ జిల్లా తుని లో జరిగింది. ఆ సంఘటన మరవక ముందే గురుకుల పాఠశాల లో అదే తరహా సంఘటన జరగడం పట్ల తల్లిదండ్రులలో భయందోళన నెలకొంది. ఈ సమావేశంలో ముమ్మిడివరం సి. ఐ మోహనకుమార్, ఎస్. ఐ జ్వాలా సాగర్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ భరత్



**కాజులూరు, మనసులో మాట, డిసెంబరు 9..** ఖరీఫ్ సీజన్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు జాయింట్ కలెక్టర్ అపూర్వ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ తో సంయుక్తంగా పల్లిపాలెం ధాన్యంకొనుగోలు కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ భరత్ రైతులకు కనీస మద్దతు ధర అందేలా, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగుతున్నదని గుర్తించారు. పొలాల్లోకి తరలి వచ్చిన అధికారుల బృందం కొనుగోలు కేంద్రాల్లో తేమ పరీక్షలు, తూకం యంత్రాల పనితీరు, గన్నీ సంచుల లభ్యత వంటి అంశాలను సమీక్షించింది. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ భరత్ మాట్లాడుతూ "రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందనీ మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే ప్రయత్నాలు ఏవి జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామనీ అన్ని కేంద్రాలను రోజువారీగా పరిశీలిస్తాం అని తెలిపారు. రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయడానికి అవసరమైన వాహనాల ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. చెల్లింపులు ఆలస్యం కాకుండా రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులు మాత్రం తేమ శాతం పరీక్షలో సాంకేతిక సమస్యలు, కొనుగోలు వేగం మందగింపు, సంచుల కొరత వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.



ధాన్యం కొనుగోలు సీజన్ కీలక దశలోకి ప్రవేశించడంతో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కేంద్రాలపై పర్యవేక్షణను మరింత బలపరచనున్నట్లు తెలిసింది.స్థానిక రైతులు జాయింట్ కలెక్టర్ భరత్ కు ధాన్యం కుచ్చును బహుమతి ఇవ్వగా జాయింట్ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి రైతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరప ఏడిఏ బాబురావు తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ ,ఎంపీడీవో జే .రాంబాబు , సహకార సంఘ అధ్యక్షుడు కాలా నరసింహమూర్తి , మండల వ్యవసాయ అధికారి వి .అశోక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు ,గ్రామ రెవిన్యూ అధికారులు రాధాకృష్ణ , సత్యనారాయణ, స్థానిక రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

# అధికారం చేతిలో ఉంటే ఎవ్వరి నైనా చంపవచ్చు కేసులతో పనిలేదు

### ఆర్.పి.ఐ సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్



**జగ్గంపేట (మనసులో మాట) డిసెంబర్ 9..** అధికారం చేతిలో ఉంటే ఎవ్వరిని చంపేసిన కేసులు ఉండవని ఆర్.పి.ఐ సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ పులి ప్రసాద్ అన్నారు. వైసీపీ అధికారంలో ఉంటుండగా అనంత బాబు తన డ్రైవర్ ను తన అనుచరులతో చంపేసి డోర్ డెలివరీ చేసి శవాన్ని ఇంటికి తీసుకొచ్చి అప్పగించాడు కేసు పెట్టగా నేనొక్కడినే చంపాను అని అతను కథ చెప్తే అప్పటి ఎస్.పి రవీంద్రనాథ్ పెద్ద స్టోరీ అల్లి అందరిని తప్పుదారి పట్టించి కేసున తప్పుదారి పట్టించారు అనంతబాబు ఒక్కడినే అరెస్టు చూపించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో భూపాలపట్నం లో ఒక దళితుడిని దళితుడు తోనే చంపించి వెనక ఉండి నడిపించినటువంటి వీరంశెట్టి కాశి బాబుకు అధికార పార్టీ నాయకులు కొమ్ముగాస్తున్నారు. చనిపోయిన మృతుడు కాకర అప్పారావు కాశి బాబు వలన నా ప్రాణానికి హాని ఉందని అనేకసార్లు అందరికీ విన్నవించుకున్న ఏ ఒక్క అధికారి పట్టించుకోలేదు కిర్లంపూడి ఎస్సై అప్పారావు ఫిర్యాదు ఇచ్చిన వెంటనే తీసుకుని ఉంటే ఈరోజు అతను ప్రాణం పోయేది కాదు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఎంత మందిని చంపేసిన కేసులను తప్పుదారి పట్టించడానికి చూస్తున్నారు తప్పించి న్యాయం జరగడం లేదు వీరంశెట్టి కాశి బాబు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. అప్పారావు మరణానికి కారణం అందరికీ తెలుసు పోలీసులు అధికార పార్టీలో ఉన్నవారని వాళ్ళ ఉద్యోగాలు కాపాడుకోవడం కోసమేనా అప్పారావు మరణాన్ని తప్పుదారి పట్టిస్తున్నారు దీనిపై ఉద్యమాలకు అందరూ సిద్ధంగా ఉన్నామని పులి ప్రసాద్ అన్నారు.

# టీకే ప్రసన్నమూర్తికి డాక్టర్ సంజీవరాయ శర్మ అవార్డు 2025



**రామచంద్రపురం(మనసులో మాట)డిసెంబరు09..** గణిత సేవా సంస్థ రామానుజన్ గణిత అకాడమీ ప్రతి సంవత్సరం వివిధ గణితజ్ఞులకు ప్రధానం చేసే డాక్టర్ సంజీవరాయ శర్మ అవార్డును ఈ సంవత్సరం కర్ణాటక (బెంగళూరు) చెందిన టీకే ప్రసన్నమూర్తికి అందచేయునున్నట్లు రామానుజన్ గణిత అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె వి వి సత్యనారాయణ మంగళవారం తెలిపారు. విశేష గణిత సాధన సామర్థ్యాలతో 43 సంవత్సరాలుగా విద్యార్థి లోకానికి గణిత శాస్త్రాన్ని బోధిస్తున్న వీరు కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా సెకండరీ విద్యా ప్రమాణాలు పెంపొందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని డాక్టర్ కే వి వి అన్నారు. నేషనల్ టాయ్స్ ఫెయిర్ 2021 కి టీము లీడర్ గా వ్యవహరిస్తూ గణిత శాస్త్ర సంబంధించిన 40 ప్రదర్శనలు ప్రదర్శించటం వీరి గణిత కృషికి తార్కాణమని రేవతి సైన్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు కే శ్రీ కృష్ణ సాయి అకాడమీ సభ్యులు ఎం నాగార్జున అన్నారు వీరి గణిత ప్రతిభకు గుర్తింపుగా వీరికి ఈ నెల 21వ తేదీ ఆదివారం కళాశాలలో సెమినార్ హాల్ నందు పూర్ణకుంభ స్వాగతంతో సాంప్రదాయ బద్ధంగా సన్మానిస్తూ రూ 15 వేల రూపాయలు నగదు తో సత్కరిస్తున్నట్లు తెలిపారు.

# వాడపల్లి నిత్య అన్నదాన పథకానికి రూ. 25 వేలు విరాళం



**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 9..** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన పథకానికి, సుంకరపాలెం మండలం, కాపులపాలెం కు చెందిన మొరం వీరభద్రరావు, కుటుంబ సభ్యులు రూ,25,116 వెంకటేశ్వర స్వామి,నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళం ని ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు కు అందజేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి చిత్రపటం అందజేశారు.

## విభిన్న ప్రతిభావంతులలో

# మనోధైర్యాన్ని నింపేందుకే క్రీడలు

- ఆకట్టుకున్న వారిలోని ప్రతిభ - సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కమిషనర్ రాహుల్ మీనా






**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9:** ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో నమ్మకం, ధైర్యం, ప్రతిభను వెలికితీయడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. మంగళవారం స్థానిక దానవాయిపేటలోని ఎస్కేవీటీ కళాశాల ఆవరణలో నిర్వహించిన 'చిల్డ్రన్స్ విత్ స్పెషల్ నీడ్స్' ( సీడబ్ల్యూఎస్ఎన్) విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఆర్ఎంసీ కమిషనర్ రాహుల్ మీనా ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సాయంత్రం నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి హాజరయ్యారు. చిన్నారులతో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రతిజ్ఞ చేయించి, క్రీడా మైదానంలో వారితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులైన ఈ చిన్నారుల్లో అపారమైన సృజనాత్మకత, ప్రత్యేక కౌశలాలు దాగి ఉన్నాయని, వారికి తగిన అవకాశాలు, సరైన వేదిక కలిగిస్తే ఏ స్థాయి విజయాలనైనా అందుకుంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరికి అవసరమైన అన్ని సౌకర్యాలు, శిక్షణ, మార్గదర్శకతను అందిస్తూ ఉన్నందున అవగాహనతో వినియోగించుకోవాలని సూచించారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో మానసిక బలం, సామాజిక సోపానాలు అధిగమించే ధైర్యం, ముందుకు సాగే స్ఫూర్తి కలిగిస్తాయన్నారు. క్రీడలతో పాటు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని అన్నారు. పాటలు, నృత్యాలు, నాటికల ద్వారా తమలో దాగియున్న అసాధారణ ప్రతిభను వెలికి తీయడంతో అందరినీ ఆకట్టుకున్నారని అన్నారు. శారీరక పరిమితులు ఉన్నప్పటికీ ఆత్మ విశ్వాసంతో ప్రతి ప్రయత్నం చేయడం వారిలోని నిజమైన బలం అని అభినందించారు. ఇటువంటి వేదికలు పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు గొప్ప అండగా నిలుస్తున్నాయని, ఈ అవకాశాలను పట్టుకుని రాణించడం ద్వారా వారి ఆత్మ విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. క్రీడల్లో పాల్గొనే ప్రతి చిన్నారీ విజేతే అని అభివర్ణించారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు ఎదగాలంటే అధికారులు, ఉపాధ్యాయులు మరింత ప్రోత్సాహం అందించాలని సూచించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులలో దృష్టి సంబంధిత లోపాల నమోదును పరిశీలిస్తే, మొత్తం 363 మంది విద్యార్థుల్లో 41 మంది పూర్తి దృష్టి కోల్పోయిన వారు, 321 మంది తక్కువ దృష్టి కలిగిన వారు ఈ పోటీల్లో పాల్గొడం జరిగిందని ఎస్ఎస్ఏ పీడీ ఎస్ సుభాషిణి తెలిపారు. వీరిలో రాజమహేంద్రవరం అర్బన్ (61), రాజమహేంద్రవరం రూరల్ (40), నిడదవోలు (36), రజానగరం (48), గోకవరం (18), కాకినాడకు సమీప ప్రాంతమైన కోరుకొండ (19) మండలాల్లో సంఖ్యలు ఎక్కువగా నమోదయ్యాయి. ఈ గణాంకాలు ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు క్రీడలు, విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తరింపజేయాల్సిన అవసరాన్ని స్పష్టంగా సూచిస్తున్నాయని జిల్లా పాఠశాల విద్యా అధికారి కే వాసుదేవరావు తెలిపారు. చివరిగా వివిధ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# త్యాగరాజ ఆరాధన ఉత్సవాల కరపత్ర ఆవిష్కరణ



**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 9:** శ్రీ శారద సంగీత కళా సమితి అనపర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, 27వ త్యాగరాజ ఆరాధన ఉత్సవ సాంస్కృతిక సమ్మేళన కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాన్ని, సమితి అధ్యక్షులు తమలంపూడి చినఆదిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలు జనవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు 8 రోజులు అత్యంత వైభవంగా స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని, సమితి ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలక ృషా?రెడ్డి తెలియచేశారు. బ్రహ్మశ్రీ శ్రీనివాస బంగారయ్య శర్మ, బ్రహ్మశ్రీ రాధా మనోహర్ దాస్, బ్రహ్మశ్రీ కోట వెంకట లక్ష్మీ నరసింహ వంటి ప్రముఖుల ఆధ్యాత్మిక ప్రవచనాలు, ప్రముఖ వేద పండితుల వేదగోష్టి, ప్రఖ్యాత సంగీత విద్వాంసులు పెద్దలు మల్లాది సూరిబాబు మరియు శ్రీమతి తులసీ విశ్వనాథ్ గార్ల సంగీత కచేరీలు, బెంగళూరుకు చెందిన డాక్టర్ వసంత్ కిరణ్ ఆధ్వర్యంలో శాస్త్రీయ కూచిపూడి మరియు భరతనాట్యం న ృత్య ప్రదర్శనలు, శ్రీమతి పురాణం విజయలక్ష్మి హరికథ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సమితి కార్యదర్శి రఘునాథరెడ్డి తెలియజేశారు. ఈ 27వ త్యాగరాజ ఆరాధన ఉత్సవ కార్యక్రమాలలో అనపర్తి పరిసర ప్రాంత ప్రజలు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని, సమితి కార్యవర్గం కోరుచున్నట్లు సహాయ కార్యదర్శులు కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, మారెళ్ళ శ్రీకృష్ణ ఫణేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మునీశ్వర్ రెడ్డి, సభ్యులు కర్రీ వెంకట రామకృషాష్ణరెడ్డి, కొవ్వూరివెంకట్రెడ్డి ,పాలి ఆంజనేయులు, లింగం ఫణి కుమార్, బి. వి.విరమణ, కర్రీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, నల్లమిల్లి తాతారెడ్డి,సత్తి రామారెడ్డి, కర్రి రామారెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి, చీకట్ల కృష్ణమూర్తి, కర్రీఅశోక్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ క్రీడల వలన

# మహిళల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుంది

- ఖేలో ఇండియా క్రీడలలో భాగంగా రాష్ట్ర స్థాయి 2వ ఉమెన్ ఉషు క్రీడా పోటీలు ప్రారంభం
- ముఖ్య అతిథిగా హాజరైన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ






**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9 :** మార్షల్ ఆర్ట్స్ క్రీడల వలన బాలికలకు ఆత్మస్థైర్యం పెరుగుతుందని రాజానగరం ఎమ్మెల్యే బత్తులు బలరామక ృష? అన్నారు. మంగళవారం మాజీ కార్పొరేటర్, వైఎస్ఆర్సీపీ నాయకులు అజ్జరపు వాసు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం, మోరంపూడి సెంటర్లో ఉన్న ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ ఫంక్షన్ హాల్ లో ఏపీ స్టేట్ ఉమెన్ ఉషూ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామక ృష? , మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ హాజరయ్యారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ఉమెన్ ఉషూ పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ మాట్లాడుతూ ఖేలో ఇండియా క్రీడల్లో భాగంగా మాజీ కార్పొరేటర్ వాసు ఆధ్వర్యంలో జరుగుతున్న ఉషూ పోటీలకు వందలాది మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ క్రీడల వలన బాలికలలో మానసిక స్థితి ద ృఢపడి జీవితంలో కష్టాలు, నష్టాలను ఎదుర్కొనేందుకు మానసిక స్థైర్యం ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా క్రీడలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరంలో ఉమెన్ ఉషూ పోటీలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసును అభినందించారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ రాజమండ్రిలో ఖేలో ఇండియా క్రీడలలో భాగంగా రాష్ట్ర స్థాయి ఉమెన్ ఉషూ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి క్రీడల వల్ల మహిళలలో సెల్ఫ్ డిఫెన్స్ (స్వీయ రక్షణ ) అభివ ృద్ధి చెందుతుందని అన్నారు. ఉష క్రీడా మదర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అని తెలిపారు. ఈ క్రియా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని వివరించారు. క్రీడా నిర్వాహకులు మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలను నేషనల్ అథ్లెట్ అకాడెమీ గుర్తించిందని తెలిపారు. జిల్లా సెక్రెటరీ ఆర్ సుందర్ రావు, ప్రెసిడెంట్ తాను కలిసి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో సుమారు 250 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులు చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎం ఆదిశేషు, సెక్రటరీ వీ నరసింహారావు, జిల్లా ప్రెసిడెంట్ వాసు, సెక్రటరీ ఆర్ సుందరం తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సుభాష్ ను కలిసిన రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సత్యవతి

**రామచంద్రపురం(మనసులో మాట) డిసెంబర్ 9..** రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి ( మండపేట) రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రామచంద్రపురం పట్టణంలోని 2,4 బూత్ లకు సత్యవతిని పరిశీలకులుగా పార్టీ అధిష్టానం నియమించిన నేపథ్యంలో ఆయా బూత్ లో ఉన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుసుకొని అక్కడ సంగతులను , పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విషయమై చర్చించారు. అనంతరం మంత్రి సుభాష్ ను మర్యాదపూర్వంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ అభివ ృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా, పార్టీను మరింత పటిష్టం చేసేలా క ృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు కాకినాడ రామారావు, స్థానిక నాయకుడు గడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపట్నం హత్య కేసు

### పోలీసుల అదుపులో రెండవ నిందుతుడు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 9..** జగ్గంపేట సర్కిల్ కిర్లంపూడి పోలీస్ స్టేషన్ కేసు నెంబర్:సి.అర్. 209/25 యు/ఎస్ 103(1) అర్/డబల్యూ 3(5) బి.ఎన్.ఎస్ జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, కిర్లంపూడి పోలీస్ స్టేషన్ క్రైమ్ నం. 209/2025 కు సంబంధించి,5.12.2025 రాత్రి భూపాలపట్నం గ్రామంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద జరిగిన హత్యలో ఏ 2 కుళ్ల నాగేశ్వరరావు (44) ను ఈ రోజు (9.12.2025) ఉదయం 10.00 గంటలకు వచ్చిన సమాచారం ఆధారంగా, జగ్గంపేట సీఐ,కిర్లంపూడి ఎస్.ఐ, సిబ్బంది మరియు మధ్యవర్తులు కలిసి ప్రత్యేక బ ృందంగా ఏర్పడి, గోకవరం రోడ్డు లో జగ్గంపేట గ్రామ శివారున మోడల్ డిగ్రీ కాలేజీ దగ్గర గల బస్ షెల్టర్ వద్ద మధ్యాహ్నం 2.00 గంటలకు పట్టుకున్నారు. అతను తన అన్నయ్య కుళ్ళ రాజబాబుతో కలిసి పాత కక్షల కారణంగా కాకర అప్పారావును ఐరన్ రాడ్‌తో దాడి చేసి చంపినట్టు స్వఛఛేదంగా ఒప్పుకున్నాడు. నిందితుడి చెబుతున్న ప్రకారం2024లో జరిగిన గొడవలో అదే సామజిక వర్గానికి చెందిన కాకర అప్పారావు నాగేశ్వరరావు అన్నయ పై దాడి చేసి గాయపరిచిన విషయం మీద పాత కక్ష కొనసాగుతుండేది. 5.12.2025 రాత్రి,అంబేద్కర్ బొమ్మ వద్ద అప్పారావు ఒంటరిగా కనిపించడంతో,అన్నయ్యతో కలిసి అక్కడకు వెళ్లి కాకర అప్పారావు తో వాగ్వాదం జరిగిన సమయంలో ఇద్దరు ఆ ప్రక్కనే ఉన్న రెండు వేర్వేరు ఐరన్ రాడ్లతో అప్పారావుపై దాడి చేసి అక్కడికక్కడే చంపి, రాడ్లను అక్కడే వదిలి పరారయ్యారు. ఈ ఆపరేషన్‌ను సీఐ జగ్గంపేట,ఎస్.ఐ కిర్లంపూడి ఆధ్వర్యంలో సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు.

# గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

### - ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



**రౌతులపూడి, (మనసులో మాట )డిసెంబర్ 09:** ప్రధానమంత్రి సురక్ష మాత ృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రౌతులపూడి ప్రజా వైద్యశాలలో కత్తిపూడి బుచ్చి సీతయ్య సత్రం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ప్రతిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్ తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గరి ణీులకు ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ రాజా చేతులు మీదుగా ఆహారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలని తద్వారా పుట్టే పిల్లలు ఆరోగ్యం గా పుడతారని ఆమె అన్నారు. అనంతరం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన కత్తిపూడి బుచ్చి సీతయ్యమ్మ సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 270 గరి ణీలు పాల్గొన్నారు ఉమామహేశ్వర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల అధ్యక్షురాలు గంటి మల్ల రాజ్యలక్ష్మి, రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, కొప్పుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పైల సాంబశివరావు, మాజీ ఎంపీపీ ఇట్టంశెట్టి సూర్య భాస్కర బాబు, మల్లవరం తెలుగుదేశం నాయకులు లెక్కల రాము, గవిరెడ్డి గుర్నాథ్, ఎంపీడీవో శివరామకృష్ణయ్య, తుని బ్లాక్ ఆత్మ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, రౌతులపూడి మండల జనసేన పార్టీ నాయకులు షేక్ సలీమ్, తంతపురెడ్డి జయగంట, షేక్ షరీఫ్, లంక బాబ్జి, పి. శ్రీను, కర్రీ గంగాధర్, హాస్పటల్ అభివ ృద్ధి కమిటీ డైరెక్టర్స్ బండారు సత్యనారాయణ, రెడ్డి గోవిందు మల్లంపేట తెలుగుదేశం నాయకులు శ్రీరం రెడ్డి శ్రీను మరియు రౌతులపూడి హాస్పిటల్ డాక్టర్ సిబ్బంది గర్భిణులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి

**కాజులూరు (మనసులో మాట) డిసెంబర్ 9..** గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థే పునాదిగా నిలుస్తుంది. ఈ వ్యవస్థను బలపర్చే ప్రధాన శక్తి పంచాయతీ కార్యదర్శులు. వారి కృషి, నిబద్ధత, ప్రజాసేవ పట్ల అంకితభావానికి గుర్తింపుగా పదోన్నతులు కల్పించడం అనేది చాలాకాలంగా వచ్చిన ప్రజా డిమాండ్. ఈ నేపథ్యంలో డిసెంబర్ 9న కాజులూరు మండలం ఆర్యవటం, దుగ్గుదుర్రు గ్రామాలలో గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న కే సూరిబాబు కే అనంతలక్ష్మి లను గ్రేడ్ 1 పదోన్నతి లభించింది. సూరిబాబును మండపేట మండలం వెలగతోడు గ్రామపంచాయతీకి , కే అనంతలక్ష్మిని కరప మండలం యండమూరు పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించినన్నారు. కాజులూరు మండలంలోని పలు పంచాయతీల్లో కార్యదర్శులుగా చేసిఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు సేవలందిస్తూ, సంక్షేమ పథకాల్ని ప్రజలకు చేరవేస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారనీ. గ్రామ సమసమాజ నిర్మాణంలో, ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు చేరవేయడంలో, పత్రాల నిర్వహణలో, ప్రజా సమస్యల పరిష్కారంలో వారు రాత్రింబవళ్లు తేడా లేకుండా చేసిన కృషి తోనే పదోన్నతి లభించిందని ఎంపీడీవో జె.రాంబాబు తెలిపారు. బదిలీపై వెళ్తున్న కార్యదర్శులను ఎంపీడీవో రాంబాబు డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణిరావు , ముద్రగడ సత్యనారాయణ మూర్తి, కార్య నిర్వహణ అధికారి పద్మ , జూనియర్ అసిస్టెంట్ మైథిలి సీనియర్ నాగరాజు పంచాయతీ కార్యదర్శులు సూర్య ప్రకాష్, రవి ప్రసాద్ , మల్లెల శ్రీనివాస్, కే.ఈశ్వరి, సుధారాణి, శివకుమార్, శ్రీనివాస్, చంద్రశేఖర్, హేమాదేవి, సుబ్బారాయుడు, చాందిని భాగ్య తదితరులు అభినందించారు.

## నిత్యావసర సరుకులు ధరలు పెరగకుండా పర్యవేక్షణ చేయాలి





**ఏలూరు, డిసెంబర్, 9(మనసులో మాట)..** ప్రకృతి సాగు ద్వారా పండించిన కూరగాయలు అమ్మకానికి ప్రతీ రైతు బజార్లోనూ రెండు షాపులు కేటాయించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం జరిగిన జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో కూరగాయలు, నిత్యావసర సరుకులు ధరలు పెరగకుండా నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. రసాయనిక ఎరువుల వినియోగం ద్వారా అనారోగ్యం పాలవుతారని, ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు.ప్రకృతి సాగు ద్వారా పండించిన కూరగాయలను ప్రతీ రైతుబజార్లలో అమ్మేందుకు ప్రత్యేకంగా రెండు షాపులు కేటాయించాలన్నారు.ఆహార పదార్థాలు, కూరగాయలకు ఆకర్షణీయత కోసం కృత్రిమ రంగులు వేసి అమ్ముతుంటారని, ఉదాహరణకు బఠాణి కి ఆకుపక్ష రంగు చేర్చడంతో కేన్సర్ వంటి అనారోగ్య పాలతారన్నారు. ఎటువంటి పనులు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ జేసీ అధికారులను ఆదేశించారు.వ్యాపారాలు నిత్యావసర సరుకులను అక్రమంగా నిల్వలు చేసి, బహిరంగ మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టించి, ధరలు పెంచే అవకాశం ఉన్నందున, నిత్యావసర సరుకుల అక్రమ నిల్వలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలన్నారు. వ్యాపారులు పెద్దఎత్తున అక్రమ నిల్వలకు పాల్పడితే, గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. కూరగాయలు, నిత్యావసర సరుకులు ధరలు మార్కెటింగ్ పరిస్థితులకు అనుగుణంగా ఉండాలని, అలా కాకుండా నిత్యావసర వస్తువులలో ఏ వస్తువు ధరైనా అసాధారణ రీతికి చేరుకుంటే, అందుకు గల కారణాలను తెలుసుకుని, వెంటనే ఆ వస్తువులను పెద్దమొత్తంలో మార్కెట్లో అందుబాటులో ఉంచి ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతుబజార్లలో నిర్దేశించిన రేట్ల కంటే అధిక ధరకు వస్తువులు అమ్మకుండా చర్యలుతీసుకోవాలని, త్రాగునీరు, టాయిలెట్లు వంటి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### ఉద్యాన పంటల్లో సాంకేతిక పరిజ్ఞానం

# రైతులకు అందేలా చర్యలు

- డాక్టర్ వైఎస్ఆర్ హార్టీకల్చరల్ యూనివర్సిటీ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఒప్పందం
- ఎంఓయూ ద్వారా తూర్పు గోదావరి జిల్లా హార్టికల్చర్ రంగంలో నూతన అధ్యాయానికి ఆవిష్కరణ
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9:** ఉద్యాన పంటల్లో సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించే విధంగా చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగా హార్టికల్చర్ యూనివర్సిటీతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం తాడేపల్లిగూడెం మండలం వెంకటరామన్న గూడెం గ్రామంలో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ హార్టీకల్చరల్ యూనివర్సిటీలో రాజమహేంద్రవరం రూరల్, బొమ్మూరులో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో సంయుక్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి కోసం ఒక ముఖ్యమైన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఉద్యాన ఉత్పత్తులను వాణిజ్య పరంగా ఉత్పత్తి చేసేందుకు, వినియోగదారులకు అందించే విధానాలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో తూర్పు గోదావరి జిల్లా హార్టికల్చర్ రంగంలో మరింత అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉందన్నారు. రెండు సంస్థల సహకారం ద్వారా వ్యాపారం చేసుకోవడం హార్టికల్చర్ ఉత్పత్తులపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ఒక బ్రాండింగ్ తీసుకుని రావడం వ్యాపారస్తులు ఉత్పత్తులను తక్కువ ధరలకు తీసుకుని, ఎక్కువ లాభాలు పొందే విధంగా చర్యలు చేపడుతున్నారని వివరించారు. అలాగే వినియోగదారులకు ఎగుమతి చేయడానికి అవకాశాలు కల్పించే విధంగానూ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయం, తోటి వనరుల సామర్థ్యాన్ని వివరించారు. గోదావరి నీటి వనరులతో జిల్లా ప్రాంతాలు పచ్చని, సారవంతమైన భూములు కలిగి ఉన్నాయని, వ్యవసాయం హార్టీకల్చర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి అత్యంత అవసరం, ఇది రైతుల ఆదాయాన్ని పెంచి, పెట్టుబడులను ఆకర్షిస్తుందని చెప్పారు. కోకో సాగు, ఆయిల్ పామ్ సాగు విస్తరించి ఖర్చు తక్కువ చేసే పరిష్కారాలు అందిస్తున్నట్లు వివరించారు. అదనంగా అరటి ఆకుల ఎకో–ఫైబర్, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె, జీడిపప్పు వంటి విలువ ఆధారిత ఉత్పత్తులు స్థానిక పరిశ్రమల అభివృద్ధికి దోహదపడుతాయని, గ్రామీణ ఉపాధి, జిల్లాలో ఆర్థిక వృద్ధిని వేగవంతం చేస్తాయని తెలిపారు. డాక్టర్ వైఎస్ఆర్ హార్టీకల్చరల్ యూనివర్సిటీ నుండి రిజిస్ట్రార్ డాక్టర్ బీ శ్రీనివాసులు, డైరెక్టర్ డాక్టర్ కే ధనుంజయరావు పాల్గొని, జిల్లాలో ఇన్నోవేషన్ ''ఎకో-సిస్టమ్''ను మరింతగా ప్రోత్సహించే విశేషమైన ముందడుగు అని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా జిల్లా యువత, రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానం, అగ్రశ్రేణి సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ అవకాశాలు పొందగలుగుతారని తెలిపారు. ఒప్పందం అనంతరం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి ఉద్యాన కళాశాలలోని పంట కొత, యాజమాన్య పరిశోధన స్థానం, విద్యార్థుల అభ్యాస పూర్వక విద్యా ప్రమాణాలు, జీవన ఎరువుల తయారీ కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం మరియు ఇంకుబేషన్ సెంటర్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో పాటు జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎన్ మల్లికార్జున రావు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నోడల్ అధికారి టీవీ సూర్య ప్రకాష్, సిబ్బంది పాండురంగ, చిన్ని ప్రకాష్, అరుణ, గాయత్రి, సుల్తాన్ బీబీ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో నీటి శుద్ధి యంత్రాల ప్రారంభం






**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9:** స్వచ్ఛ భారత్ అభియాన్లో భాగంగా విద్యార్థుల ఆరోగ్యం, పారిశుధ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గుంటూరు సీజీఎస్టీ ఆడిట్ కమిషనరేట్, విశాఖపట్నం జోన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని 10 ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల్లో నీటి శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేశారు. వీటిని మంగళవారం సీజీఎస్టీ ఆడిట్ కమిషనర్ పీ ఆనంద్ కుమార్, ప్రారంభించారు. సుమారు రూ.2.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ యంత్రాల ద్వారా 726 మంది విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీటి సౌకర్యం లభించనుంది. తాగునీరు అందుబాటులో ఉండటం ద్వారా విద్యార్థుల్లో త్రాగు నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించవచ్చునని అధికారులు తెలిపారు.

**ఒక నెలలో మూడు ప్రాజెక్టులు పూర్తి..**

స్వచ్ఛ భారత్ యాక్షన్ ప్లాన్ కింద రాష్ట్రంలో మొదటి ప్రాజెక్టు నెల్లూరులో, రెండవది విశాఖపట్నం ఏకలవ్య కాలనీలో, ఇప్పుడు మూడవదిగా రాజమహేంద్రవరం పాఠశాలల్లో నీటి శుద్ధి యంత్రాల ఏర్పాటు పూర్తి కావడం, కమిషనరేట్ సేవా కార్యక్రమాల పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.30 లక్షల అంచనా వ్యయంతో పది అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. నెల్లూరు, తిరుపతి ప్రభుత్వ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, శానిటరీ న్యాప్కిన్ వెండింగ్ మెషీన్లు, దోమతెరల పంపిణీకి రూ.6.8 లక్షలు కేటాయించారు. గుంటూరు జిల్లా మల్లెపాడులో శ్మశాన వాటికలో రూ.15 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**బాలికల నమోదు పెరిగే అవకాశం..**

పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో భాగంగా విశాఖపట్నం జీఎస్టీ భవన్లో శుభ్రతా కార్యక్రమం, నెల్లూరు జిల్లాలో మొక్కల నాటకం, బీచ్ రోడ్లో శుభ్రతా డ్రైవ్ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పబ్లిక్ స్కూల్లో బాలికల కోసం ప్రత్యేక మరుగుదొడ్డి, వాషింగ్ సౌకర్యాలు ఏర్పాటుచేయడం వల్ల గతంలో సౌకర్యాల లేమితో మధ్యలోనే బడి మానివేసిన బాలికలు తిరిగి పాఠశాలకు రావడం ప్రారంభమై, విద్యార్థినుల నమోదు 20 శాతం వరకూ పెరిగే అవకాశం ఉందని పాఠశాల నిర్వహణ తెలిపింది. పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం పరిరక్షణకు ప్రభుత్వం చేపట్టిన చర్యలకు సీజీఎస్టీ ఆడిట్ కమిషనరేట్ భవిష్యత్తులో మరిన్ని సేవాముఖ కార్యక్రమాలతో సహకరించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీజీఎస్టీ డిప్యూటీ కమిషనర్, కాకినాడ ఆడిట్ సర్కిల్ సీ సత్యనారాయణ, తూర్పు గోదావరి జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు, డిప్యూటీ స్కూల్ ఇన్స్పెక్షన్ అధికారి (రాజమహేంద్రవరం అర్బన్) బీ దిలీప్ కుమార్, కాకినాడ ఆడిట్ సర్కిల్కు చెందిన సూపరింటెండెంట్లు పవన్, సునీల్, గౌరవ్, విజయవాడ, శేషుబాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించిన అదనపు కమిషనర్ కేటీ సుధాకర్



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 9..** కాకినాడ నగరంలో పారిశుధ్య నిర్వహణ పనులను మంగళవారం అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భానుగుడి, రేచర్లపేట, దుమ్ములపేట, రాజు గృహకల్ప సముదాయం సహా పలు ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను ఆయన సమీక్షించారు. దుమ్ములపేట రైల్వే గేట్ వద్ద ప్రధాన డ్రైనేజీ అవుట్లెట్ను పరిశీలించిన అదనపు కమిషనర్, చెత్తను తక్షణమే తొలగించాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్కు ఆదేశాలు జారీ చేశారు. అవుట్లెట్ వద్ద పేరుకుపోయే చెత్తను ప్రతి రెండు రోజులకు ఒకసారి తప్పనిసరిగా తొలగించాలంటూ ఆయన సూచించారు. దుమ్ములపేట ప్రాంతంలో వాటర్ పైప్లైన్ లీకేజీ సమస్యను గుర్తించిన సుధాకర్, వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని వాటర్ వర్క్స్ అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా పారిశుధ్య, నీటి సరఫరా వ్యవస్థల నిర్వహణలో అలసత్వం ఉండకూడదని స్పష్టం చేశారు. అదనపు కమిషనర్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృద్వి చరణ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.





### శ్రీ త్యాగరాజ స్వామి వారి

## 19వ ఆరాధన మహోత్సవాలు

- ఆకట్టుకున్న 25 నాదస్వర బృందాలు
- కళాకారులకు చిరు సన్మానోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9:** శ్రీ త్యాగరాజ స్వామివారి 19వ ఆరాధన మహోత్సవాలు నగర వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గౌతమీ ఘాట్ వద్ద ఘనంగా నిర్వహించారు. తొలుత సరస్వతి ఘాట్ నుంచి గౌతమీ ఘాట్ సంఘ భవనం వరకు తమ వాయిద్య బృందాలతో కీర్తనలు ఆలపించారు. ముఖ్య అతిథులుగా ముంగండి సూర్య నారాయణ, గౌతమి ఘాట్ వాకర్స్ ప్రెసిడెంట్ కీర్తి అచ్చిరాజు మాట్లాడుతూ శ్రీ త్యాగరాజ స్వామి కీర్తనలు అజరామరం అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 25 నాద స్వర వాయిద్య బృందాలు పాల్గొని తమ కచేరీలతో కళా అభిమానులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత వాసిరెడ్డి లక్ష్మీనారాయణ బాబీ, ఇన్నీసుపేట బ్యాంకు డైరెక్టర్ అందనాపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. కళాకారులందరినీ ఉత్సవ కమిటీ తరఫున సన్మానించారు. ఉత్సవ కమిటీ సభ్యులు గాడిల్లి సత్యనారాయణ, రాలి పైడిరాజు మాట్లాడుతూ గత 19 సంవత్సరాలగా త్యాగరాజ స్వామి వారి ఆరాధన మహోత్సవాలు సహకరిస్తున్న కళాకారుల బృందాలకు, కళా అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. పది రోజులలో నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. ఉత్సాహవంతులు పాల్గొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ అప్పలరాజు, జాజి మొగ్గల రాము, గాడిల్లి ఈశ్వరరావు, రాలి సత్తిరాజు, గాడిల్లి కనకరాజు, విజన గిరి ప్రసాద్, బైలపూడి లోవరాజు, పెనుగుదురు సాయి, పిరిడి రామకృష్ణ, కొండేటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 19 నుంచి సూర్యారాధన మహోత్సవాలు

- రాటముహూర్తం నిర్వహించిన వడలి కుమార్ శర్మ -



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9:** మాఘమాస దశమ వార్షికంగా జనవరి 19 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు సూర్య ఆరాధన పూర్వక మహాలక్ష్మీ సహిత ఉచిత సౌభాగ్య కోటి కుంకుమార్చన కోలమూరు పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న పద్మాక్షి నగర్ లో వడలి కుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు సంకల్పించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం 7.34 గంటలకు స్థల శుద్ధి, యాగశాలకు రాట ముహూర్తం చేశారు. ప్రతీ రోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమై ఉదయం 10 గంటలకు ఉచిత కుంకుమార్చన, సాయంత్రం 4 గంటల నుంచి మహాలక్ష్మీ ఆరాధనలు, సాయంత్రం 6.30 గంటలకు విశేష హారతులు, మంత్ర పుష్పాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. రథ సప్తమి పర్వదినం రోజున సూర్య కల్యాణం, 1వ తేదీన లక్ష్మీ నారాయణ కళ్యాణం, మహా పూర్ణాహుతి అన్న సమారాధనతో పరిపూర్ణమవుతుంది. కుంకుమార్చనలో పాల్గొనే మహిళలు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని కుమార శర్మ కోరారు. కార్యక్రమంలో భద్రయ్య, లాయర్ ప్రశాంత్, కొండబాబు, రమేష్, దేవీ ప్రకాష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఇంటి స్థలాలు పెన్షన్ల సమస్యలు పరిష్కరిస్తా ఎమ్మెల్యే గిడ్డి



**అమలాపురం( మనసులో మాట) డిసెంబరు 9 :** గ్రామాల్లో ప్రధాన సమస్యలుగా ఇంటి స్థలాలు పెన్షన్లు ఉన్నాయని వాటిని త్వరలో పరిష్కరించే దిశగా ప్రత్యేక చర్యలు చేపడతానని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం అయినవిల్లి మండలం పొట్టిలంక గ్రామంలో వాడవాడకు ఎమ్మెల్యే గిడ్డి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి అనంతరం పొట్టిలంక కొండకుదురు గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి స్థలాలు పెన్షన్లు ప్రధాన సమస్యలుగా ఉన్న గ్రామాల్లో వాటిని పరిష్కరించే మార్గాలను చేపడతామన్నారు. గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను మండల స్థాయి అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కార మార్గాలకు చర్యలు చేపడుతామన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నేరుగా ప్రజలు దగ్గరకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. ఈ సమావేశంలో గ్రామంలో ఉన్న సమస్యలను అర్జీలు ద్వారా ఎమ్మెల్యే స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 80 శాతం అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని మిగిలిన 20 శాతం పనులు గ్రామాల్లో అభివృద్ధికి నోచుకోని చిట్టచివరి పనులన్నీ పూర్తిచేయడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విద్యాపతి ఎంపీడీవో సరోవర్ ఈఓపిఆర్డి బెహరా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



కాకినాడ లో భూకబ్జాలు, అక్రమ కట్టడాలు పట్టించుకోని వీఆర్వోలు..

## అక్రమ కట్టడాలను భూకబ్జాలను అరికట్టండి

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 9..** కాకినాడ రూరల్ పనసపాడు సామర్లకోట పరిధికి చెందిన ప్రాంతాల్లో భూకబ్జాలు, అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ స్థలాలను పరిశీలించడం జరిగింది. కాకినాడ రూరల్, పనసపాడు కు చెందిన సామర్లకోట పరిధిలో ఇరిగేషన్ కాలువ గార్డేరు కాలు గుండా సామర్లకోట నుండి రైతులకు నీరు ప్రవహించే కాలవ ఉందని, దాని చుట్టూ ఇరువైపులా గట్టు ఉందని, దేవి ఫిషరీస్ కంపెనీకి వెళ్లే మార్గంలో పనసపాడు దగ్గరలో సత్తెమ్మ తల్లి గుడి ప్రక్కన ఉన్న స్థలం యజమాని కాంపౌండ్ వాల్ నిర్మిస్తూ వెనక ఉన్న కాలువ గట్టు సైతం వదలకుండా కబ్జా చేస్తూ గట్టు మొత్తం తవ్వ తన స్థలంలో కలిపేసుకుంటున్నారని ఆయన అన్నారు. కబ్జాదారిని అడిగితే సర్వే చేయించుకున్నామని సర్వే చేసి నా స్థలం అక్కడ వరకు ఉందని అధికారులు తెలియజేస్తే కడుతున్నానని చెబుతున్నారని ఆయన అన్నారు. విఆర్ఓని అడిగితే, పంచాయతీ సెక్రెటరీ అడగండని, సెక్రెటరీని అడిగితే విఆర్ఓ ను అడగమని తప్పించుకుంటున్నారని, వాళ్లకి తెలిసిన చూసిచూన్నట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. విలేజ్లో ఏం జరుగుతుందో పట్టించుకోని అధికారులు ఉన్న లేకున్నా ఒకటే అని అలాంటి అధికారులను విధులను నిలుపుదల చేయాలని, అక్రమ భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. అచ్చంపేట ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీ ఎదురుగా బైపాస్ రోడ్ లో అక్రమంగా దేవుడి పేరుతో రోడ్డుపై కాంక్రీట్ పిల్లర్లు వేస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ నిర్మాణాలకు పర్మిషన్ ఎవరు ఇచ్చారని ఆయన అన్నారు. సామాన్యుడి ఇల్లు కట్టుకుంటే కొక్రెన్ లతో పగలకొట్టే అధికారులకు ఈ నిర్మాణాలు కనబడతాలేదా అని ఆయన అన్నారు. మనిషి నివసించడానికి ఇల్లు కడితే పడగొడతారు, దేవుడి పేరున గుడి కడితే నోరు విప్పరు ఎందుకని, మతాలకు మేము వ్యతిరేకం కాదని, అన్ని మతాల వారిని సమానంగా చూడాలని ఆయన అన్నారు. భూకబ్జాలు, అక్రమ కట్టడాలు జరుగుతుంటే అధికారులు తనిఖీలు నిర్వహించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించాలని లేకుంటే నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను ఇంటికే పరిమితం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నమ్మి బాలకృష్ణ సునీల్, వీరబాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న లీలాకృష్ణ



**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 9..** తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ సతీ సమేతంగా దర్శించుకున్నారు. తొలుత ఆలయ ప్రోటోకాల్ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. సోమవారం రాత్రికి అలిపిరి నుంచి మెట్ల మార్గం ద్వారా ఆయన తిరుమల చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో వారి కుటుంబ సభ్యులతో కలసి మహాద్వారం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని శ్రీ రంగనాయకుల మండపంలో వేద పండితులు లీలాకృష్ణ దంపతులకు ఆశీర్వచనం చేశారు. స్వామి వారి చిత్రపటంతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి దర్శనం అనంతరం తిరుమలలో పలు ప్రదేశాలు ఆయన సందర్శించారు.

# మున్సిపల్ కార్మికుల కాలనీని ఏర్పాటు చేయండి

- రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే కు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వినతి
- ఆవ రోడ్లో ఖాళీగా వున్న ప్రభుత్వ భూమిని ఇళ్ల స్థలాలు కు కేటాయించండి
- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు తాటిపాక మధు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9:** రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబీకులకు సొంత ఇళ్ల స్థలాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రత్యేకంగా వారందరికీ ఆవ రోడ్‌లో గల ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో మున్సిపల్ కార్మిక కాలనీని ఏర్పాటు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా గౌరవాధ్యక్షుడు తాటిపాక మధు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు విన్నవించారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే నివాసంలో కలసి ఆయనకు మున్సిపల్ యూనియన్ కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కాలనీ ఒకటి ఏర్పాటు చేసిందని, దాని తర్వాత ఇప్పటి వరకు ఎవరూ ఆ ప్రస్తావన చేయలేదన్నారు. ఇప్పుడు సిటీ ఎమ్మెల్యే వాసు మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు, రెల్లి జాతి కార్మిక కుటుంబాలందరికి కూడా మున్సిపల్ కార్మిక కాలనీగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. వీరందరికీ ఇళ్ల స్థలాలు రాజానగరం మండలం వెలుగుబంద సుదూర ప్రాంతాల్లో ఇస్తే.. వీరందరూ తెల్లవారుజామునే వచ్చి మస్తరు వేయడానికి, మరల ఇంటికి వెళ్ళడానికి చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కావున అందరికీ ఒకే చోట ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా ఎమ్మెల్యే చొరవ తీసుకుని ప్రయత్నం చేయాలని మధు కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా జిల్లా అధ్యక్షుడు రెడ్డి రమణ, ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ధనాల దుర్గమ్మ, ఆఫీస్ బేరర్స్ కాకి శారద, పోలమ్మ, శ్రీనివాస్, వీరబాబు, గుడుపు గిరి, మీసాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సన్ రైస్ ఆసుపత్రిలో డాక్టర్ బొండ డాక్టర్ అడ్డాల అధ్వర్యంలో

# అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 9..** స్థానిక సన్ రైస్ ఆసుపత్రి లో డా అడ్డాల సత్యనారాయణ మరియు డా బొండ సూర్య రావు ఆధ్వర్యాన అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ బొండ సూర్య రావు మాట్లాడుతూ 2003 అక్టోబర్ 31 న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 'అవినీతికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి సమావేశం' ను ఆమోదించిందని, ఈ ఒప్పందం డిసెంబర్ 2005 సంవత్సరంలో అమల్లోకి వచ్చిందని ఈ సందర్భంగానే డిసెంబర్ 9వ తేదీని అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. అవినీతి మన దేశ ఆర్థిక వ్యవస్థ మరియు ప్రజల జీవన ప్రమాణాల బాగుపడాలంటే అవినీతి రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ అవినీతి కారణంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా దిగజారుతాయని ఇది మౌలిక వసతుల వైఫల్యానికి రాజ్య వైఫల్యానికి కూడా దారి తీస్తుందని ?మానవ హక్కుల ఉల్లంఘనలు, మార్కెట్ అనిశ్చితి, జీవన ప్రమాణాల నాణ్యతలో క్షీణత లాంటివి జరుగుతాయని అన్నారు . ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 న అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారని, అవినీతికి దూరంగా ఉండడంపై మరియు దాని వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అని అవినీతి నిర్మూలనలో ప్రభుత్వాలు ప్రయివేటు సంస్థలు ఎన్జీవోలు, మీడియా మరియు పౌరులు అందరూ కలసికట్టుగా పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందని, అవినీతి అనేది అధికారాన్ని దుర్వినియోగం చేసే, లంచాలు తీసుకునే, మోసానికి దారితీసే చర్య అని ,ఇది సమాజంలో నైతిక విలువల పతనానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా మోకా సుబ్బారావు పుట్టినరోజు వేడుకలు



**అమలాపురం( మనసులో మాట) డిసెంబరు 9:** బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకుడు మోకా వెంకట సుబ్బారావు పుట్టినరోజు వేడుకలను అమలాపురంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమలాపురానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ అల్లాడ వెంకటరమణ స్థానిక చంద్రబాబు నాయుడు పార్క్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు సమావేశంలో వెంకట సుబ్బారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, కౌన్సిలర్ బొర్రా చిట్టిబాబు, ఛాంబర్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, చింతల పూడి సత్తిబాబు, చిక్కాల రాంబాబు, తిక్కిరెడ్డి నేతాజీ, ఆశెట్టి ఆదిబాబు,తిక్కిరెడ్డి వాసు, గోకరకొండ సూరిబాబు, కొమ్ముల సురేష్, అత్తిలి వెంకటేశ్వర రావు, పెద్దిరెడ్డి నాయుడు, సాధనాల ఆది శేషు, చిక్కాల డాక్టర్ బాబు , ముద్దుబాబు, మండేల బాబీ, శ్రీను గంధం తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వున్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతా

- సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన దొమ్మా శ్రీను



**గండేపల్లి. (మనసులో మాట) డిసెంబర్ 9..** ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని దొమ్మా శ్రీను అన్నారు. ఇప్పటివరకు గ్రామ సర్పంచ్ గా విధులు నిర్వహించిన బలిరెడ్డి వర లక్ష్మి గత నెల 17 వ తేదీన మృతి చెందారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ గా ఉన్న దొమ్మా శ్రీను సర్పంచ్ గా మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద వార్డు మెంబర్ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి,బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దొమ్మ శ్రీను మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ పరంగా సేవలందించేందుకు ఈ పదవి అలంకరణ ఒక వరంగా భావిస్తున్నాను అన్నారు. పంచాయతీ కార్యవర్గ సభ్యులు, ప్రజలు నాపై ఉన్న నమ్మకాన్ని ఒమ్ము కాకుండా పార్టీలకు అతీతంగా,కుల మత బేధాలు లేకుండా ప్రజాసేవ చేస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అనేక సంక్షేమ ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. అంతేకాకుండా పంచాయతీ కార్యవర్గ సభ్యుల సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు, మాజీ సర్పంచ్ బలిరెడ్డి గంగరాజు,టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తెలగరెడ్డి భద్రరావు, కాటేపల్లి భద్రం,రావిపాటి వెంకటరావు, కొత్త శివయ్య,కొల్లి త్రిమూర్తులు, గ్రంధి నాగబాబు,రామకుర్తి నరసింహ, తెలగ రెడ్డి ప్రకాష్,వెలిది సుబ్రహ్మణ్యం,చింతపల్లి భద్రరావు, బలిరెడ్డి గణేష్, పంచాయతీ కార్యదర్శి బిక్కిన బాల వీరేంద్ర చౌదరి, పంచాయతీ కార్యవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు, తదితరులుపాల్గొన్నారు.

# పంటకాలువ తవ్వకాలను అడ్డుకున్న రైతులు



**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 9:** ఆధునికీకరణ పనుల్లో భాగంగా మండల పరిధిలోని పోలేకుర్రు పంటకాలువలో చేస్తున్న పనులను పలువురు రైతులు అడ్డుకున్నారు. కాలువ శివారు ప్రాంతంలో తవ్వకాల వల్ల సాగునీరు పైన నిలబడదని ఎగువ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పొలాల వద్ద కాలువకు క్రాస్ బండ్ నిర్మించాలని రైతులు పోలేకుర్రు నీటిసంఘం ఉపాధ్యక్షుడు సూరారపు సత్యన్నారాయణ, అడవి రాజు, వాసంశెట్టి నాగేశ్వరావు కోరుతున్నారు. ఇలా ఉండగా కాలువకు క్రాస్బండ్ నిర్మించడానికి ఒప్పుకునేదిలేదని దిగువ ప్రాంత రైతులు భట్రాజు శ్రీను తదితరులు అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో నీటి సంఘం అధ్యక్షుడు అల్లూరి రామకృష్ణంరాజు ఇరుపక్షాలతో మాట్లాడారు. రైతులకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు చేపడతామన్నారు. ఈ నెల 12వ తేదీన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



వైభవంగా జగన్మోహిని కేశవ్ స్వామి ఆలయంలో

# పవిత్రోత్సవాలు

**కొత్తపేట( మనసులో మాట )నవంబర్ 9..** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ర్యాలీ జగన్మోహిని కేసు స్వామి, వేణుగోపాలస్వామి ఆలయంలో మూడు రోజులు పాటు నిర్వహించే పవిత్రోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పుట్టమన్ను, తో ప్రారంభమయ్యాయి ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు దంపతులు, ఆలయ ఈఓ భాగవతుల వెంకటరమణమూర్తి దంపతులు, గోపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండిట్ ఫణి శర్మ, శ్రీనివాసు, దత్తు, గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## త్రాగునీరు అందించేందుకు వేగంగా పైప్ లైన్ నిర్మాణ చూర్గ పనులు



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 9..** చొల్లంగి ప్రాంతం వద్ద నూతనంగా ఏర్పాటవుతున్న ఇండియన్ కోస్టల్ గార్డ్ గృహ సముదాయాలకు తాగునీరు అందించేందుకు కాకినాడ నగరపాలక సంస్థ చర్యలు ప్రారంభించింది. నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ శాన్మోహన్ సగిలి ఆదేశాల మేరకు సుమారు 6 కోట్ల రూపాయల వ్యయంతో ఆరు కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కార్పొరేషన్ ఎస్.ఇ పి. వెంకట్రావు పర్యవేక్షణలో పనులు జరుగుతుండగా వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ పనుల పురోగతిని సందర్శించి పరిశీలించారు. జనవరి నాటికి పనులు పూర్తిచేసి కోస్టల్ గార్డ్ గృహ సముదాయాలకు తాగు నీరు సమకూర్చేలా వేగవంతంగా పనులు సాగుతున్నాయి.

## పలువురిని పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి (మనసులో మాట) డిసెంబరు 9..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం గోనేడ గ్రామ వాస్తవ్యుడు వీరం రెడ్డి రంగారావు ఇటీవల స్వర్గస్తులైనారు. ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.అలాగే రామచంద్రపురం గ్రామం లో దేశిరెడ్డి సత్తిబాబు ఇటీవలే గుండె ఆపరేషన్ చేయించుకున్నారు అని తెలిసి వారిని కలిసి పరామర్శించి యోగక్షేమలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అదే గ్రామంలో అల్లం రాంబాబు ఇటీవలే అనారోగ్య గురయ్యారు అని తెలిసి వారిని కలిసి పరామర్శించి యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. అధిక సంఖ్యలో జనసేన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రబీ సీజన్ ప్రారంభం

- రైతులకు అందుబాటులో పుష్కలంగా ఎరువులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9:** రబీ సీజన్ ప్రారంభమైందని, ఈ సీజన్‌లో రైతాంగం ప్రధానంగా వరి పంటను పెద్దగా సాగు చేసే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు తెలిపారు. జిల్లాలో రబీ కాలంలో మొత్తం 60 వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరి పంట సాగు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ఇందులో సుమారు 40 శాతం వెదజల్లే విధానం (బ్రాడ్ కాస్టింగ్) ద్వారా సాగుచేసే అవకాశం ఉందన్నారు. ఇప్పటి వరకు రాజానగరం మండలంలో 70 హెక్టార్లలో వరి నారును వేశారు. అలాగే కొవ్వూరు రెవెన్యూ డివిజన్‌లో సుమారు 20 శాతం నారుమడులు వేసినట్లు వివరించారు. రబీ మొత్తం పంటల కొరకు కావలసిన ఎరువుల ప్రణాళిక సిద్ధం చేశామని, ఈ సీజన్‌లో అన్ని రకాల ఎరువులు కలిపి 1,15,000 మెట్రిక్ టన్నులు అవసరం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు 37 వేల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని తెలిపారు. యూరియా 16 వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా, ప్రస్తుతం 8 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమృద్ధిగా నిల్వ కల్పించామని తెలిపారు. పీఏసీఎస్ ద్వారా 70 శాతం , మార్క్‌ఫెడ్ మరియు ప్రైవేట్ ద్వారా 30 శాతం రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టామని తెలిపారు. రైతుల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకొని సమయానికి ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నామని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## అటల్ బిహారీ వాజ్ పేయ్ కాంస్య విగ్రహాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు

**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 9:** మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయ్ శిల్పం జీవకళ ఉట్టిపడేలా ఉందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బోర్డు చైల్డ్ లేబర్ చైర్మన్ వి. సూర్యనారాయణ రాజు పేర్కొన్నారు. ముమ్మిడివరం మండలం గాడిలంక గ్రామం లో శిల్పి పెద్దిరెడ్డి మాధవరావు ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న వాజ్ పేయి విగ్రహాన్ని మంగళవారం బీజేపీ నాయకులు పరిశీలించారు. ఆంధ్ర ప్రదేశ్ భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అటల్ సందేశ్ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 11 వ తేదీ ధర్మవరం నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఆకుల శ్రీధర్, ఆర్.బాల వినయ్, పీహెచ్ వెంకటపతి రాజు,గొల కోటి వెంకటరెడ్డి గ్రంధి నానాజీ, గనిశెట్టి వెంకటేశ్వరరావు, మట్ట సూరిబాబు, కోనే రామమూర్తి, జి.రామారావు, సఖి రెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### దేశీయ వైద్య సంఘం ఆధ్వర్యంలో ఆయుర్వేద

## ఉచిత క్యాంపు



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 9:** మండల కేంద్రమైన గోకవరంలోని ది గోకవరం ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు రౌతు పండు, సభ్యులు ఆధ్వర్యంలో దేశీయ వైద్య సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు విజయవాడ ప్రముఖ అనువంశిక ఆయుర్వేద వైద్యులు డాక్టరు జెట్టి మధుబాబు చే ఉచితం గా ఆయుర్వేద వైద్యం, ఎంతో విలువైన ఎం ఆర్ ఏ (మేగ్నిటిక్ రీజన్స్ ఎనలైజర్ ) స్కానింగ్ టెస్ట్ చేసి తద్వారా వైద్య సూచనలు చేశారు, ఈ కార్యక్రమానికి దేశీయ వైద్య సంఘం తూర్పుగోదావరి , అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి తుపాకుల గణేష్ సహకరించారు, ఈ సందర్భంగా దేశీయ వైద్య సంఘం ఆయుర్వేద ఏవేరేనెస్ కార్యక్రమం ద్వారా చేస్తున్న విశేష కృషి మారుతున్న కాలానికి అనుగుణంగా ఆయుర్వేదంలో వైద్య సూచనలు సలహాలు వివరించారు

## కంబాల సౌజన్యంతో గర్భిణీలకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 9:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా గర్భిణీలకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా రెండేళ్ల నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చికిత్స కోసం వచ్చే గర్భిణీలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను రామసేన సిబ్బంది అందజేస్తున్నారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదు అనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని కంబాల శ్రీనివాసరావు అన్నారు.

# భారతీయ భాష కార్యశాల విజయవంతం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం, భారతీయ భాషా సమితి సంయుక్త ఆధ్వర్యంలో "భారతీయ భాషలలో ఏకరూప శాస్త్రీయ సాంకేతిక పదజాలం" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ కార్యశాల విజయవంతం అయింది. మంగళవారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి మాట్లాడుతూ సంస్కృతంలోని భారతాన్ని ఆదికవి నన్నయ తెనుగు భాషలో ఆంధ్రీకరించిన పున్య ప్రాంతమని, ఈ రాజమహేంద్రవరంలో భారతీయ భాషలలో ఏకరూప శాస్త్రీయ సాంకేతిక పదజాలం పై జాతీయ కార్యశాల జరగటం ఎంతో ఆనందదాయకం అన్నారు. కార్యశాలను విజయవంతంగా నిర్వహించడంలో భాషాభిమాని, వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కృషి ఎంతో అభినందనీయమన్నారు. ఈ రెండు రోజుల జాతీయ కార్యశాల ద్వారా వెలువడిన విషయాలను సమాజానికి అందించే విధంగా భారతీయ భాషా సమితి కృషి చేయాలన్నారు. తానా సాహితీ వేదిక అధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోని విజ్ఞానాన్ని వారి భాషలో అన్వయించుకుని విజ్ఞానాన్ని పెంచుకుంటున్న దేశం జర్మనీ అని, జర్మనీ భాషలోనే విజ్ఞాన వ్యవహారాలు నడుస్తాయని చెప్పారు. అందరికీ నిర్బంధంగా మాతృ భాషలోనే విద్యా బోధన చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయలాన్నారు. మాతృ భాష పునాదిగా ఉంటేనే కానీ పరాయి భాష నేర్చుకోలేమని చెప్పారు. ఏకరూప పదజాలం ద్వారా శాస్త్రీయత ఉంటుందని, అంతర్జాతీయంగా గుర్తింపు, విద్యలో సరళత, అనువాదలో కచ్చితత్వం ఉంటుందన్నారు. కమిషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీ, భారతీయ భాషా సంస్థ, రాష్ట్ర భాష అకాడమీలు వంటివి ఏకరూప పదజాలానికి పని చేస్తున్నాయన్నారు. భారతీయ భాషా సమితి అకడమిక్స్ కోఆర్డినేటర్ డాక్టర్ కే గిరిధరరావు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020 అనుసారం భారతీయ భాషల్లో పాఠ్య పుస్తక నిర్మాణంలో ఏకరూప శాస్త్ర సాంకేతిక పదాలు లేకపోతే విద్యార్థులు ఎంతో శ్రమపడాల్సి వస్తుందని, అందుకు శాస్త్ర, సాంకేతిక ఏకరూప పదజాల నిర్మాణం ఎంతో అవసరమన్నారు.

ప్రిన్సిపాల్ ఆచార్య డీ జ్యోతిర్మయి మాట్లాడుతూ భారతీయ భాషలలో ఏకరూప శాస్త్రీయ సాంకేతిక పదజాలంపై మరింత అధ్యయనం చేసే విధంగా భారతీయ భాషా సమితి ప్రత్యేక ప్రాజెక్టులు విశ్వ విద్యాలయానికి మంజూరు చేయాలని కోరారు. ముగింపు సమావేశానికి ముందు జరిగిన చర్చా సమావేశాలలో ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడెమీ అధ్యక్షుడు ఆర్డీ విల్సన్ మాట్లాడుతూ అత్యంత కీలకమైన నిర్మాణాత్మకమైన కార్యశాలను ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తెలుగు మాధ్యమంలో బోధన పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. 1990 వరకు న్యూక్లియర్ ఫిజిక్స్ ను కూడా డిగ్రీ స్థాయిలో తెలుగులోనే బోధించేవారని, దానికి తెలుగు అకాడెమీ వెలువరించిన పదకోశాలుండేవని చెప్పారు. తెలుగు భాషకు అకాడెమీ చేస్తున్న కృషి వివరించారు.

భారతీయ భాషా సమితి సీనియర్ ఎక్స్పర్ట్ ఆచార్య ఆర్ఎస్ సర్రాజు మాట్లాడుతూ సంస్కృత భాషలో శబ్దాలను నవ నిర్మాణం చేసే అవకాశం ఉందని, నేడు వాడుకలో ఉన్న అనేక పదాలు సంస్కృత పదాలే అని తెలిపారు. పదజాలం నిర్మించే విషయంలో అనేక మంది శాస్త్రవేత్తలు, భాషా ప్రముఖులు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్స్ (ఏఐ) సహకారాన్ని ఉపయోగించుకుని శబ్దాలు నిర్మించుకుంటున్నామని చెప్పారు. సంస్కృత ధాతువుల ఆధారంగా భారతీయ భాషల్లో ఏకరూప పదజాలం నిర్మించుకుంటున్నామని తెలిపారు. సంస్కృతంలో శిక్ష అనే పదానికి విద్య అని అర్థం ఉందని, తెలుగులో భాదించడం అనే అర్థం ఉందని కాబట్టి భారతీయ భాషలలో ఏకరూప పదజాలం ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. భారతీయ భాషలలో శబ్ద నిర్మాణానికి హిందీ ఆచార్యులు రఘువీర్ చేసిన ప్రయత్నాలు సేవలు కొనియాడారు. సదస్సు కోఆర్డినేటర్ డాక్టర్ తలారి వాసు మాట్లాడుతూ నన్నయ నుండి నేటి వరకు తెలుగు భాష పుట్టుక, శబ్దాలు, పదాలు, భాషా చరిత్ర, శబ్ద నిర్మాణ రీతులు, తెలుగు సాహిత్యం శాస్త్ర గ్రంథాలలో భాషా ప్రయోగం, శాస్త్ర భాషగా తెలుగు వికాసం, తెలుగులో పత్రికల భాష, కొత్త శబ్దాల నిర్మాణం, తెలుగు పాఠ్య పుస్తకాలు, వివిధ విషయాలలో ప్రయోగిస్తున్న భాష, పద నిర్మాణంలో తెలుగు అకాడెమీ, ఇతర భాషావేత్తల ప్రయత్నాలు, భారతీయ భాషలలో సమానంగా ప్రయోగించడానికి అవసరమైన శాస్త్ర భాష, సంస్కృత భాషా ధాతువులు ఆధారంగా తెలుగులో శబ్ద నిర్మాణం, మీడియాలో భాషా ప్రయోగం మొదలైన అంశాలపై ఈ కార్యశాలలో ఎంతో విజయవంతంగా జరిగిందని అన్నారు. దేశ నలుమూలల నుండీ తెలుగు, హిందీ, సంస్కృత భాషల ప్రముఖులు హాజరయ్యారని తెలియజేశారు. కార్యశాల నిర్వహణకు ప్రోత్సహించిన వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, విశ్వ విద్యాలయ అధికారులు, భారతీయ భాషా సమితి (న్యూ ఢిల్లీ)కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులను సన్మానించి, కార్యశాలలో హాజరైన వారికి సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వోలేటి సత్యనారాయణ, వడ్డి విజయసారథి, డాక్టర్ పేరిశెట్టి శ్రీనివాసరావు, కార్యశాల కోఆర్డినేటర్ డాక్టర్ తలారి వాసు, ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ డాక్టర్ కేవీఎన్డీ వరప్రసాద్, డాక్టర్ పీ రాజశేఖర్, డాక్టర్ ఎన్వీఎస్ నారాయణ, డాక్టర్ ఎం రమేష్, పీఆర్ఓ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# చలికాలంలో గుండె జబ్బులతో పెరుగుతున్న ప్రమాదం..

### మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ వైద్యుల హెచ్చరిక




**కాకినాడ (మనసులో మాట )డిసెంబర్ 9..** ఈ చలికాలం ప్రారంభం తో గుండె జబ్బుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని మెడికవర్ హాస్పిటల్స్ కార్డియాలజీ విభాగ నిపుణులు డాక్టర్ మాతా శ్రీనివాస్, డాక్టర్ ప్రణవ్ పల్లెంపాటి డాక్టర్ నరేష్ కూరాకుల తెలిపారు. ఉష్ణోగ్రతలు అకస్మాత్తుగా తగ్గినప్పుడు రక్తనాళాలు సంకోచించడంతో రక్తపోటు పెరగడం, గుండెపై ఒత్తిడి ఎక్కువవడం వంటివి హార్ట్ అటాక్‌లు వచ్చే అవకాశాలను రెట్టింపు చేస్తాయని వారు పేర్కొన్నారు. కార్డియాలజీ విభాగ నిపుణులు డాక్టర్ మాతా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేకించి వయో వృద్ధులు, డయాబెటిస్, హైబీపీ, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం, ధూమపానం చేసే వారు చలిలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెల్లవారు జామున ఎక్కువ చలి ఉన్న సమయంలో బయట నడక, కఠినమైన వ్యాయామాలు తగ్గించుకోవాలని, శరీరం వేడిని నిలుపుకునేలా వెచ్చని దుస్తులు ధరించాలని తెలిపారు. అలాగే నీరు తక్కువగా తాగడం కూడా బ్లడ్ థిక్నెస్ పెంచి ప్రమాదాన్ని పెంచుతుందని వారు వివరించారు.కార్డియాలజీ విభాగ నిపుణులు డాక్టర్ ప్రణవ్ పల్లెంపాటి మాట్లాడుతూ ఛాతినొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఎడమ చేయి లేదా దవడ వైపు నొప్పి వ్యాపించడం, గట్టిగా చెమటలు పట్టటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్యులతో సంప్రదించాలని సూచించారు. చిన్న లక్షణాన్ని కూడా నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు పరీక్షలు చేసుకోవడం చలికాలంలో అత్యంత కీలకమని ఆయన తెలిపారు.

కార్డియాలజీ విభాగ నిపుణులు డాక్టర్ నరేష్ కూరాకుల మాట్లాడుతూ గుండెపోటు రాకుండా ఉండాలంటే మనం తీసుకునే ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు,ఆలివ్ ఆయిల్, అవకాడో, బాదం, పిస్తా వంటి మంచి కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కందులు, చెనగలు, పెసర్లు వంటి పప్పుదినుసులు ప్రోటీన్, ఫైబర్ అందించి గుండె పని సామర్థ్యాన్ని పెంచుతాయి. వీటితో పాటు అధిక నూనె, ఉప్పు, ప్రాసెస్డ్ ఫుడ్స్‌ను తగ్గిస్తే గుండెపోటు ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. సరైన ఆహారం, నిత్య వ్యాయామం, తక్కువ స్ట్రెస్ ఇవన్నీ కలిసి గుండెను ఆరోగ్యంగా ఉంచే బలమైన కవచంగా పనిచేస్తాయన్నారు . అత్యవసర హార్ట్ కేర్ సర్వీసులు, యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ, రోటా, సిఆర్టిడి, వంటి అత్యాధునిక చికిత్సలు మెడికవర్ హాస్పిటల్స్‌లో 24/7 అందుబాటులో ఉన్నాయని, ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వైద్యులు విజ్ఞప్తి చేశారు.

### కాకినాడలో ఘనంగా ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన

# 25 వసంతాల వేడుకలు..






**కాకినాడ (మనసులో మాట )డిసెంబర్ 9..** ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పీఎంజీఎస్వై) ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కాకినాడ జేఎన్టీయూ అల్లూమ్ని ఆల్టోరియంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జేఎన్టీయూ సహకారంతో ఏర్పాటు చేసిన రెండు రోజుల సెమినార్ మంగళవారం ప్రారంభమైంది.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజనీర్ చీఫ్ బి.బాలునాయక్, జేఎన్టీయూ వీసీ సీఎస్ఆర్కే ప్రసాద్, ప్రొఫెసర్ ప్రసాద్ రాజు, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి ఈ పీఎంజీఎస్వై స్కీం గ్రామీణ భారత్ ఉన్నతికి ఎంతోగానో ఉపయోగ పడిందన్నారు. ఈ పథకాన్ని తాను చదువుకున్న రోజుల్లో చాలా కీలకమైన పథకంగా భావించేవారమని ఆయన తెలిపారు. 2000 సంవత్సరంలో ప్రారంభించిన రోడ్లను, ఇతర ప్రాజెక్టులను ఇప్పుడు తిరిగి పరిశీలించాలన్నారు. ప్రస్తుత జనాభా, ఉన్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని రీలైనింగ్, రోడ్లను వెడల్పు చేయడం, వంటి ఇతర అంశాల బలోపేతం చేయడంపై ప్రధానంగా అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. డిసెంబర్ 9, 10 తేదీల్లో రెండు రోజులు పాటు జరిగే ఈ వర్క్ షాప్ ను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

పంచాయతీరాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ బాలు బి. నాయక్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో అప్పటి దేశ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి పుట్టినరోజు సందర్భంగా ఈ పీఎంజీఎస్వై పథకం ప్రారంభమైందన్నారు. అప్పటి నుంచి నేటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో మంచి రహదారి సౌకర్యం కల్పించడం తమ పంచాయతీరాజ్ శాఖ అదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ వేల కిలోమీటర్ల రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించామని భవిష్యత్తులోను మరింత నాణ్యతతో సకాలంలో పనులు పూర్తి చేసేందుకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తమ వంతు కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

జేఎన్టీయూ వీసీ సీఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ తాను వరంగల్ ఆర్ఇసిగా ఉండగా రాష్ట్ర టెక్నికల్ ఏజెన్సీ ద్వారా వేల కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లకు సాంకేత సహకారం అందించడం జరిగిందని గుర్తు చేసుకున్నారు.

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి ప్రధానమంత్రి గ్రామీ సడక్ యోజన 25 సంవత్సరాలు వేడుకల్లో తాను తాను భాగం కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్ఈ ఎవీఎస్. శ్రీనివాస్, అమలాపురం ఎస్ఈ పి.రామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా ఎస్ఈ బాలకృష్ణ, పి పృద్వి రాజ్ పాల్గొన్నారు. ఏపీపీఆర్డీ ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



### ప్రకృతి సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులతో

# సంపూర్ణ ఆరోగ్యం

**అమలాపురం మనసులో మాట) డిసెంబరు 9:** ప్రకృతి సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు నేలకు భూసారం పెరుగుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. మంగళవారం ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామానికి చెందిన మానే రాంబాబు ప్రకృతి వ్యవసాయ రైతు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ ను కలిసి ప్రకృతి వ్యవసాయ పద్ధ తుల ద్వారా పండించిన అరటి గెలను జిల్లా కలెక్టర్ వారిక చూపించారు. రైతు పొలంలో అరటి పంటలో ఏ విధమైన ఎరువులు పురుగుమందులు వినియో గించకుండా గత 15 సంవత్సరాల నుండి ప్రకృతి వ్యవసాయం చేస్తున్నామని వారు కలెక్టర్ కు తెలిపారు. పంట చాలా ఆరోగ్యవంతంగా ఉందని ఇటీవల వచ్చిన మొంథా తుఫాన్ ను కూడా తట్టుకుని ఎటువంటి నష్టం వాటిల్లకుండా అరటి తోట నిలబడి ఉందని తెలిపారు. పక్కనే రసాయనాలతో సాగు చేసే పొలం తుఫాన్ గాలులకు పడిపోయిన నష్టం జరిగిం దన్నారు. తాను పండించిన అరటి గెల పండిన తరువాత వారం రోజుల వరకు పాడవకుండా నిల్వ ఉంటుందని మార్కెట్లో అదనపు రేటు కూడా దక్కుతుందన్నారు. ప్రకృతి సేంద్రియ విధానాల ద్వారా అరటి సాగు అంటే రసాయనిక ఎరువులు, పురుగుమందులు లేకుండా పశువుల ఎరువు వేప పిండి, వంటి సహజ పదార్థాలతో పంటను పండించడం వల్ల భూసారాన్ని కూడా కాపాడుకోవచ్చునన్నారు.అరటి మొక్కను నాటే సమయంలో పశువుల ఎరువు, వేప పిండి, సమపాళ్లలో వాడి మొక్కల వేర్ల ఆరో గ్యాన్ని పెంచి, పోషకాలను సమర్థవంతంగా గ్రహించేలా చేస్తాయన్నారు. డ్రిప్ ఇరి గేషన్‌లో సూక్ష్మధాతు మిశ్రమాలు ఇవ్వడం వల్ల గెలల నాణ్యత మెరుగవుతుందన్నారు . తడి నేలల్లో ఎక్కువ నీరు నిల్వకుండా, కలుపు తీసి పిలకలు తొలగించాలని గెలలకు 2% రంధ్రాలతో పాలిథీన్ సంచులు తొడ గటం వల్ల పరిమాణం, రంగు మెరుగవుతాయ న్నారు నులి పురుగులకు వేపపిండి, పిచికారి చేయా లన్నారు. ప్రకృతి సేంద్రియ వ్యవసాయ పంటను పెంచడం రైతుకు, నేలకి, పంటకి, పర్యావ రణానికి అనేక లాభాలను అందిస్తుందన్నారు.రసాయనాల ఉపయోగం లేకపోవ డంతో నేలలోని సూక్ష్మజీ వులు, కీటకాలు, పురుగు లు సమతుల్యం అవు తాయన్నారు. నేల మృ దుత్వం, తేమ నిలుపుదల సామర్థ్యం మెరుగుపడు తుందన్నారు.పశువుల ఎరువు, గోమూత్రం, బయో పత్తి పదార్థాలు వాడటం వల్ల వ్యవసాయం పశు పోషణ పరస్పరం బల పడతాయన్నారు. నీటి కాలుష్యం తగ్గి, పర్యావరణ సమతుల్యం మెరుగుపడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు



**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 9..** ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమములో భాగంగా కపిలేశ్వరపురం మండలం అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పి హెచ్ సి డాక్టర్ పి. రత్నకుమారి ఆధ్వర్యంలో మంగళవారం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి రక్త పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందజేశారు.

ఈ సందర్బంగా డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తమ పేర్లు ముందుగా నమోదు చేయి%శీ% చుకోవాలని, అలాగే రెగ్యులర్ గా, తరచూ తమ ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు, ప్రసవ ప్రణాళిక ఏర్పాటు, ఆసుపత్రిలో ప్రసవించడం వల్ల ప్రాముఖ్యత, ఆరోగ్య ఆసరా, 108, 102, వాహనాల సేవలు, హై రిస్కు గర్భిణీలకు ప్రభుత్వం నిర్వహించే వైద్య ప్రత్యేక పరీక్షలు తదితర సేవ ల గుర్చి గర్భిణులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.అనంత రామకృష్ణ, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. రామారావు, హెల్త్ విజిటర్ టీ మేరీ మణి, హెల్త్ సూపర్ వైజర్ - ఎం.నాని బాబు, స్టాఫ్ నర్స్- జె. బంగారు పాప, ల్యాబ్ టెక్నీషియన్ ఎం.అలీ, ఫార్మసిస్ట్ ప్రిస్కిల్లా, యమ్. ఎల్. హెచ్. పి. లు. దేవి, రమ, ఆరోగ్య కార్యకర్తలు - దుర్గ, బేబీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జార్జిపేటలో బాధిత కుటుంబాలకు పొన్నాడ పరామర్శ



**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 9:** అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఇరువురిని ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ తదితరులు మంగళవారం పరామర్శించారు. జార్జీపేట గ్రామంలో వాసంశెట్టి అర్జునరావు, కట్టా నాగబాబులను పొన్నాడ పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు వి.దొరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్, వైఎస్సార్సీపీ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేవు నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ విశ్రాంత జెడి పెట్ల సూర్యనారాయణరాజు, నాయకులు దడాల జగదీశ్వరరావు, రెడ్డి నాగేశ్వరరావు, పేర్ని ఆదినారాయణమూర్తి, శీలి రాజు, చోడే శ్రీరామ్మూర్తి. మోకా మధు, రెడ్డి సతీష్, వెంటపల్లి నూకరాజు, గుత్తుల గోవిందు, పిల్లి గణపతి, మందపల్లి రాంబాబు, దామిశెట్టి ఆంజనేయులు, అందే నూకరాజు, పువ్వల సుబ్బన్న, పెట్ల వినోద్, మేడిశెట్టి సూర్యనారాయణ ఉన్నారు.



## అంబేద్కర్ కోనసీమ జిల్లా డీఈఓ గా నాగేశ్వరరావు

### గుంటూరు జిల్లా డీఈవోగా సలీం భాషా బదిలీ.

**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 9:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారిగా పి.నాగేశ్వరరావు నియమితులయ్యారు. అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేస్తున్న నాగేశ్వరరావును అంబేద్కర్ కోనసీమ జిల్లా డీఈఓ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారిగా పనిచేసిన ఎస్ కె సలీం భాషాను గుంటూరు జిల్లా డీఈవోగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈయన కృష్ణాజిల్లా అంగులూరు డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ గతంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా డీఈఓగాను ఇప్పుడు గుంటూరు జిల్లా డీఈఓ గాను వెళ్లారు.

## సెల్ ఫోన్ చోరీ కేసులో శివకు 15 రోజుల జైలు, రూ.4వేలు జరిమానా

పిఠాపురం, మనసులో మాట డిసెంబరు 9: పిఠాపురం మండలం విరవకు చెందిన ఎన్. శివ సెల్ ఫోన్ చోరీ కేసులో దోషిగా తేలారు. ఈ కేసులో ఆయనకు 15 రోజుల జైలు శిక్ష, రూ.4,000 జరిమానా విధిస్తూ పిఠాపురం అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వి. వెంకట అపర్ణ మంగళవారం తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళ్తే, పెద్దాపురం మండలం వడ్లమూరుకు చెందిన బెహరా సూర్యనారాయణ మూర్తికి చెందిన సెల్ ఫోన్ అక్టోబర్ 2020లో ఎఫ్.కే. పాలెం వద్ద అపహరణకు గురైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు అనంతరం శివను అరెస్టు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా కోర్టులో వాదోపవాదాలు జరిగాయి. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై మేరకు శిక్ష ఖరారు చేశారు. ఈ కేసు విచారణ సమయంలో కోర్టు కానిస్టేబుల్ శ్యామలరావు సాక్ష్యులను ప్రవేశపెట్టగా, ఏపీపీ జగదీష్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

## ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు ఆకలితో వెళ్ళకూడదు



**పల్నాడు, డిసెంబర్ 9, (మనసులో మాట):** వైద్య పరీక్షల నిమిత్తం వివిధ గ్రామాల నుండి వచ్చే గర్భిణీలు ఆకలితో వెళ్లకూడదనే ఉద్దేశంతో పోషకాహారాన్ని అందించిన దాతల సహకారం మరువలేనిదని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ డాక్టర్ వెంపటి రవికుమార్ అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు జనచైతన్య సమితి ఆధ్వర్యంలో గుంటూరుకు చెందిన గుడిపూడి కాంతారావు,రూతమ్మ కుమారులు సాగర్ బాబు, ఆదిశేఖర్ సహకారంతో వైద్య పరీక్షలు నిమిత్తం ఆస్పత్రికి వచ్చే గర్భవతులు ఆకలితో వెళ్లకూడదనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ గర్భిణీలు పాటించే జాగ్రత్తలతోనే శిశువు ఆరోగ్యం ముడిపడి ఉంటుందని మంచి మనసుతో సహకారం అందించిన కాంతారావు కుటుంబ సభ్యులు అభినందనీయులని అన్నారు. తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు మాట్లాడుతూ జన చైతన్య సమితి చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు తాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. గర్భిణీలకు పౌష్టికాహారం అందించడంలో తమకు అవకాశం కల్పించిన జన చైతన్య సమితికి తమ వంతు సహకారం ఉంటుందని దాత గుడిపూడి సాగర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు,జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు,వెరిచర్ల దేవకుమార్,గుడిపూడి విశాల్, దాసరి కారుణ్యబాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు,అనురాధ, అరుణ,రాణి,షేక్ అక్మల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పెరుగన్నం రాగి జావా కోడిగుడ్లు,యాపిల్ కాయలు,ద్రాక్ష పండ్లు,అరటి పండ్లు,కమలా కాయలు, ఖర్జూర పండ్లు, డ్రైఫ్రూట్ లడ్లు,వేరుశనగ విత్తనాల లడ్డులు, నేతి సున్నుండలను గర్భిణీలకు పంపిణీ చేశారు.

# సకాలంలో లబ్ధిదారులకు రేషన్ అందేలా చూడాలి..

### అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 9..** సకాలంలో లబ్ధిదారులకు రేషన్ అందేలా చూడాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు అధికారులను ఆదేశించారు.

మంగళవారం జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలులో భాగంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు కాకినాడ జిల్లాలో పలు రేషన్ డిపోలను, అంగన్వాడీ కేంద్రాలను, స్కూల్ మిడ్ డే మీల్స్ సందర్శించడం జరిగింది. మంగళవారం ఉదయం ముందుగా తుని మండలంలోని తేటగుంట నందు రేషన్ డిపో నెంబర్ 0406005 పరిశీలించి సకాలంలో లబ్ధిదారులకు రేషన్ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రేషన్ డిపో 0406060 పరిశీలించి వెయిట్ మిషన్ సకాలంలో పర్ఫెక్ట్ గా ఉండేలా చూడాలని ఆజ్ఞాపించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం ఎస్సీ కాలనీ నందు పరిశీలించి పిల్లలకు పోషకార సక్రమంగా అందేలా వారిలో మానసిక పరిపక్వత పెంపొందించేలా అంగన్వాడీ కేంద్రాలు ఉండాలని చెప్పారు. ఎంపీపీఎస్ స్కూల్ తేటగుంట పరిశీలించి పిల్లలతో ముచ్చటించారు. అంగన్వాడి కేంద్రం 78 తుని మండలం నందు పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం ఫుడ్ సేఫ్టీ అధికారితో రుచి చూసి ఆహారముల న్యూట్రిషన్ ఉండేలా చూడమని చెప్పారు. జడ్పీహెచ్ఎస్ తేటగుంట స్కూల్ ని పరిశీలించి స్టాక్ రికార్డు లో పొందు పరిచి నటువంటి వివరాలు తెలుసుకున్నారు. ఎగ్ వెయిట్ విషయంలో తారతమ్యాలు ఉండరాదని, అలాంటి పరిస్థితి వచ్చిన యెడల జాయింట్ కలెక్టర్ కి కంప్లైంట్ చేయాలని స్కూల్ హెచ్ ఎం ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు ఏఎస్ఓ ప్రసన్న, డిప్యూటీ తాసిల్దార్, ఎంఈఓ 1 అండ్ 2 తుని, లీగల్ మెంట్రాలజీ డిపార్ట్మెంట్, ఫుడ్ సేఫ్టీ అధికారి, మిడ్ డే మీల్స్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ మున్సిపాలిటీ పరిధిలో భిక్షాటన ట్రాంజెండర్స్ వృత్తిలో ఉన్నవారికి..

### అవసరమైన పునరావాసం నైపుణ్యాభివృద్ధి జీవన ఉపాధి

# అవకాశాలపై దృష్టి పెట్టండి..

- మున్సిపల్ కార్పొరేషన్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఆదేశించిన
- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి




**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 9..** మున్సిపాలిటీల పరిధిలో భిక్షాటనం, ట్రాంజెంటర్స్ తమ వృత్తులు నుంచి బయటకు తీసుకువచ్చేందుకు అవసరమైన పునరావసం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

భిక్షాటనం, ట్రాంజెండర్స్ కు సమగ్ర పునరావాసం కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జీవనోపాధి, సంస్థ కోసం మార్జినలైజ్ ఇండివిజువల్ సపోర్ట్ (ఎస్.ఎం.ఐ.ఎల్.ఈ) పథకంపై మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, సాంఘిక సంక్షేమం, రోజవనం ట్రస్ట్ సీఈవో ఎడ్విన్ ఆంటోనిలతో సమావేశం నిర్వహించి, మున్సిపాలిటీల పరిధిలో భిక్షాటనం చేసేవారు, ట్రాంజెండర్స్ వివరాల సేకరణ, పునరావాసం కల్పన, జీవనోపాధి, నైపుణ్య శిక్షణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మున్సిపాలిటీల పరిధిలో భిక్షాటనం, ట్రాంజెండర్స్ కు సమగ్ర పునరావాసం కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జీవనోపాధి, సంస్థ కోసం మార్జినలైజ్డ్ ఇండివిజువల్ సపోర్ట్ (ఎస్ఎంఐఎల్ఈ) పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పథకాన్ని కాకినాడ జిల్లాలో సమగ్రంగా అమలు చేసేందుకు మున్సిపాలిటీ పరిధిలో భిక్షాటనం చేసే వారు, ట్రాంజెండర్స్ గుర్తించి వారికి సరైన పునరావసం, సుస్థిర జీవనోపాధికి అవసరమైన వివిధ అంశాలపై నైపుణ్య శిక్షణ కల్పించడం ద్వారా సాధారణ పౌరులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. ఇందుకు భిక్షాటనం, ట్రాంజెండర్స్ గుర్తింపుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎస్ఎంఐఎల్ఈ పథకం కింద భిక్షాటనం, ట్రాసజెండర్ వారికి పునరావాసం, విద్య, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అవకాశాలను విస్తృత స్థాయిలో అందించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు, లబ్ధిదారులు గరిష్టంగా ప్రయోజనం పొందేలా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి హాజరైన ఢిల్లీకి చెందిన రోజవనం ట్రస్ట్ సీఈవో ఎడ్విన్ ఆంటోనీ కార్యక్రమం అమలు, లబ్ధిదారుల శ్రేయస్సు, సేవల విస్తరణ, అవగాహన కార్యక్రమాల బలోపేతం వంటి అంశాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, కాకినాడ నగరపాలక సంస్థ ఎడీసీ కేటీ. సుధాకర్, మెప్మా పీడీ ఎం.ప్రియంవద, కాకినాడ నగరపాలక సంస్థ సెక్రటరీ లక్ష్మి, టీపీఆర్ఓ శైలజ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## వినియోగదారుల హక్కులపై ప్రతిభా పోటీలు




**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 9 :** జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కోసం పిఠాపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రతిభా పోటీలను కాప్కో,కాకినాడ జిల్లా వినియోగదారుల సంఘాలు సమైక్యగా మంగళవారం నిర్వహించాయి. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర కార్యదర్శి హెచ్.ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ, డిసెంబర్ 18 నుండి 24 వరకు జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లయిస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హై స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థుల కోసం "డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం" అనే అంశంపై వ్యాసరచన మరియు ఏలూక్యుయేషన్ పోటీలు కాకినాడలోని జిల్లా విద్యాశాఖ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలలో మొదటి, రెండో, మూడో స్థానాలకు వరుసగా రూ.5,000/%-%, రూ.3,000/-, రూ.2,000/- నగదు బహుమతులు అందించనున్నట్లు రామకృష్ణ తెలిపారు. జిల్లాలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులను 23 తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు చెప్పారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పిఠాపురం వినియోగదారుల సంఘం అధ్యక్షుడు డి. మాణిక్‌కుమార్, కళాశాల అధ్యాపకులు చిన్నబ్బయ్య, కాలేజీ ప్రిన్సిపాల్ కేశవరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## రూ.2.60 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

### టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత

**గొల్లప్రోలు (మనసులో మాట) డిసెంబరు 9:** గొల్లప్రోలు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం మాజీ ఎమ్మెల్యే వర్మ పర్యటించి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మొత్తం రూ.2,60,000 విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా కొడవలి గ్రామనికి చెందిన దేవరపు మల్లేశ్వరరావు, షేక్ తలుపులమ్మ,చిన్నజగ్గంపేట గ్రామనికి చెందిన చందక గోవింద్,చేబ్రోలు రాజేశ్వరి,గుర్రం అప్పయ్యమ్మ, తంగెళ్ళ వర్షిత,తాటిపర్తి గ్రామనికి చెందిన సుంకర రామాంజనేయులు, వన్నెపూడి గ్రామనికి చెందిన కంద లక్ష్మి నారాయణ చక్రధర్ లబ్ధిదారులకు చెక్కులను వ్యక్తిగతంగా లబ్ధిదారుల ఇంటికే వెళ్లి అందజేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికై నిరంతరం పనిచేస్తోంది అన్ని. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడికి ప్రసాద్, గింజాల నాగేశ్వరరావు, కుక్కా మురళీ, కుక్కా కృష్ణ, శీరం సత్తిబాబు, మొగలి సత్యనారాయణ, సర్పంచ్ కందా సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు కందా వెంకటరమణ, మొగిలి బుజ్జి, కందా శివ, సుంకర నాగబాబు, గోకరకొండ నారాయణ, మునికేష్, బడిగండి రవి పాల్గొన్నారు.

## మహిళ మెడలో పుస్తెలతాడు లాక్కెళ్ళిన దుండగులు

### ఇల్లుఅద్దెకు కావాలనే నెపంతో ఇంట్లోకి చొరబడిన వైనం




**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 9..** కేటుగాళ్ళు కొత్త పుంతలు తొక్కుతున్నారు. దొంగతనాలలో కొత్త కొత్త విధానాలను అవలంబిస్తున్నారు. మోసగాళ్ల చేతిలో సామాన్య ప్రజలు తీవ్రంగా మోసపోతున్నారు. ఇంటి అద్దె కని వచ్చి మహిళపై దాడి. పుస్తెలతాడు మంగళ సూత్రాలు చోరీ. జగ్గంపేట శ్రీరామ్ నగర్ లో పులపర్తి సూపర్ బజార్ ప్రక్కన ఒక ఇంట్లో ఇల్లు అద్దెకు కావాలని వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఇల్లు చూపిస్తున్న మహిళ పై మత్తుమందు స్ప్రే చేసి ఆమెపై దాడి చేసి, కత్తితో బెదిరించి మెడలో ఉన్న పుస్తెలతాడు, నల్లపూసలు, సుమారు మూడు కాసులు పైన విలువైనవి చోరీ చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటన్నర ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. జగ్గంపేట ఎస్సై రఘునాథరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

### వైస్సార్సీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

## నాగేశ్వరరావుకు అభినందనలు



**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 9:** అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్సీపీ టీచర్స్ ఫెడరేషన్(వైఎస్ఆర్టీఎఫ్) అధ్యక్షుడుగా నియమితులైన నీలపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు రేవు నాగేశ్వరరావును మంగళవారం పలువురు అభినందించారు. నీలపల్లిలోని నాగేశ్వరరావు స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కాదా గోవిందకుమార్. మండల ఎస్సీసెల్ కన్వీనర్ దడాల జగదీశ్వరరావు. పోలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, రెడ్డి సతీష్, పందిరిపల్లి రాజేష్, పుట్టి దేవి, పలివెల ఏడుకొండలు, కామాడి భైరవమూర్తి, నేల శ్రీను, బత్తుల అరుణ్కుమార్, రేవు సాంబశివరావు. విజయ్కుమార్. దడాల పెదరాముడు. బాలయోగి, పుట్టి కన్నా, మల్లాడి రాము పాల్గొన్నారు.

### విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మికుల నూతన అధ్యక్షుడు గెద్దా అప్పన్న ని

## సన్మానించిన వై సి పి నేత బద్దిరెడ్డి గోవింద్



**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్ 9..** ఏలేశ్వరం లో నూతనం గా ఎన్నిక కాబడిన శ్రీ విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యవర్గం నూతన అధ్యక్షుడు గెద్ద అప్పన్న ని వై సి పి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ ని మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షుడు గెద్ద అప్పన్న, ఉపాధ్యక్షుడు ధనేడి చిన్న లను దుస్సాలువ కప్పి పూలమాలతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభ్యున్నతికి పాటుపడాలని ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ వైసిపి నాయకులు పేకాల జాన్ జువ్విన వీర్రాజు గొడుగు నాగేంద్ర, గుండిబెల్లి చక్రం ఆకుల అనంద్,దత్తి రాజా తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్ పై చర్యలు

**- సస్పెండ్ అయ్యిన టీచర్స్ వెళ్తుంటే వెళ్లొద్దు అంటూ వెంట పడ్డ విద్యార్థిని లు**
**- హామీ ఇవ్వడం తో ఆందోళన విరమించిన విద్యార్థిని లు**



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 9:** ముమ్మిడివరం మండలం రాణేలంక డా. బీ. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని అదృశ్యం, అత్యాచారాలు సంఘటన పై గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి. శారద, కాంటాక్ట్ బేసిక్ పై పని చేస్తున్న గణిత టీచర్ మరియు హౌస్ టీచర్ ను సస్పెండ్ చేస్తున్నట్టు సాంఘిక సంక్షేమ సంస్థ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తరగతులు బహిష్కరించి గురుకుల పాఠశాలలో విద్యార్థిని లు రహదారిపై బైటాయించి నిరసన తెలిపారు విద్యార్థినులు: సస్పెండ్ కు గురికావడంతో పాఠశాలనుండి వెళ్తున్న ప్రిన్సిపాల్ ను వెళ్లద్దంటూ అడ్డుకుని వెంట పడ్డారు. ఓ విద్యార్థిని చేసిన పనికి మంచిగా చూస్తున్న టీచర్లను సస్పెండ్ చేయడం తగదంటూ ఆందోళన చేపట్టారు. సస్పెండ్ లను ఉపసంహరించే వరకూ ఆందోళన విరమించేదిలేదని,నిరసన తెలిపారు.విద్యార్థులకు తల్లిదండ్రులు మద్దతు తెలిపారు.

జిల్లా గురుకుల పాఠశాలల పర్యవేక్షణ అధికారి రాజకుమారి హమీతో ఆందోళన విరమించిన గురుకుల పాఠశాల విద్యార్థినులు:

ప్రిన్సిపాల్, గణిత ఉపాధ్యాయని సస్పెండ్ లతో దీనిని వ్యతిరేకిస్తూ ఉదయం ఆందోళనకు దిగిన విద్యార్థులకు పేరెంట్స్ కమిటీ సభ్యులు, పలువురు తండ్రులు సంఘీభావం తెలిపి ఆందోళన లో పాల్గొన్నారు.. ఆందోళన జరుగుతు న్న విషయం తెలియడంతో పాఠశాలవద్దకు వచ్చిన జిల్లా గురుకుల పాఠశాలల పర్యవేక్షణ అధికారి రాజకుమారి విద్యార్థులు వారి తల్లి తండ్రులతో మాట్లాడారు.. ప్రిన్సిపాల్ గా డి. శారద వచ్చాకా మమ్మల్ని బాగా చూసుకోవడం, చదువు కూడా బాగా చెబుతున్నా రని విద్యార్థినులు వివరించారు. సస్పెండ్ చెసిన ఇరువురు ఎటువంటి తప్పు చెయ్యలేదని వారిని తిరిగి విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు..ఉన్నతాదికారులు దృష్టికి తీసుకువెళ్లి సానుకూలంగా సమస్యపరిష్కరిస్తానని, గురుకుల పాఠశాల నిర్వహణపై విద్యార్థినులు మనోభావాలు దెబ్బతీసేలా అనుచితవాఖ్యలు చేసిన వారిపై విచారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చి ఆందోళన విరమింప జేశారు..

# సీనియర్ టీడీపీ నేత పాదయాత్ర

**- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరావు ఉన్నత పదవులు చేపట్టాలని మొక్కుకున్నాం...**
**- మొక్కు నెరవేరినందుకు సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కు పాదయాత్ర చేస్తున్నాం...**
**- టీడీపీ సీనియర్ నాయకుడు అల్లూరి రామకృష్ణ చౌదరి...**

**కపిలేశ్వరపురం ((మనసులో మాట ) డిసెంబర్ 9..** మండపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుబడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఉన్నత పదవులు చేపట్టాలని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామికి మొక్కుకున్న మొక్కు నెరవేరటంతో కపిలేశ్వరపురం మండలం వాకతిప్ప గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, న్యాయవాది అల్లూరి రామకృష్ణ చౌదరి, చెల్లూరు టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు చంద్రు రాజు, రాయవరం గ్రామ టీడీపీ నాయకులు ఉండవల్లి రాంబాబు, గుబ్బల శ్రీను లు సింహాచలం మంగళవారం పాదయాత్రగా బయలుదేరారు. తొలుత మండపేట కలువపువ్వు సెంటర్ లో శ్రీ వేంకటేశ్వరస్వామి శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో రామకృష్ణ చౌదరి, చంద్రు రాజు, ఉండవల్లి రాంబాబు, గుబ్బల శ్రీను లతో కలసి యువ నాయుకులు వి.సాయి కుమార్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ యాత్రను కుమార్ బాబు ప్రారంభించారు. 6 రోజులపాటు సాగే యాత్రలో ఎటువంటి ఆటంకాలు కలగకూడదని కుమార్ బాబు ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ సంధర్భంగా అల్లూరి రామకృష్ణ చౌదరి మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, మండపేట ఎమ్మెల్యే గా వేగుళ్ళ జోగేశ్వరరావు



నాల్గవసారి ఘనవిజయం సాధించాలని మొక్కుకున్న మొక్కు నెరవేరటంతో మొదటి సంకల్ప యాత్ర గత ఏడాది జులై 19 న మండపేట నుండి తిరుమల కు పాదయాత్ర మొదలుపెట్టి 18 రోజులు అనంతరం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ని దర్శించుకోవటం జరిగిందన్నారు.అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాత్రింబవళ్ళు కృషి చేస్తూ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్న సంధర్భంలో ఆ అమ్మలగన్న అమ్మ విజయవాడ కనక దుర్గమ్మ ఆయనకు ఆరోగ్యం, ఆయుస్సు, ఐశ్వర్యం ప్రసాదించాలని కోరుకుంటూ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పువ్వుల చిట్టిబాబు తో కలసి రెండవ సంకల్ప యాత్ర గత ఏడాది అక్టోబర్ 7న మండపేట నుండి విజయవాడ మొదలుపెట్టి 5 రోజులు పాదయాత్ర చేసి ఆ కనక దుర్గమ్మ ను దర్శించుకున్నమన్నారు.

అనంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుబడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ళ సేవలు రాష్ట్ర వ్యాప్తంగా కూడా అందించే అవకాశం ఆయనకు కల్పించాలని మనసా వాచా కోరుకుంటూ చెల్లూరు టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు చంద్రు రాజు, రాయవరం గ్రామ టీడీపీ నాయకులు ఉండవల్లి రాంబాబు, మురకొండ విజయదుర్గారావు, గుబ్బల శ్రీను లతో కలసి మూడవ సంకల్ప యాత్ర 2024 అక్టోబర్ లో మండపేట నుండి అన్నవరం మొదలుపెట్టి 5 రోజులు పాదయాత్ర చేసి శ్రీ సత్యన్నారాయణ స్వామి ని దర్శించుకోనట్లు చెప్పారు. వేగుళ్ళ జోగేశ్వరరావు ఉన్నత పదవులు చేపట్టాలని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామికి మొక్కుకున్న మొక్కు నెరవేరటంతో మండపేట నుండి సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి చెల్లూరు టీడీపీ గ్రామపార్టీ అధ్యక్షులు చంద్రు రాజు, రాయవరం టీడీపీ నాయకులు ఉండవల్లి రాంబాబు, గుబ్బల శ్రీను గార్లతో కలసి పాదయాత్ర గా బయలుదేరుతున్నామని రామకృష్ణ చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ వాకచర్ల గుప్తా, బలుసు శ్రీనివాస్ కుమార్, తదితర్లు పాల్గొన్నారు.

**గ్రామీణ ప్రాంతాల్లో చిన్న మధ్య తరహా పరిశ్రమల**

# అభివృద్ధికి ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్




**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 9..** గ్రామీణ ప్రాంతాలలో చిన్న మధ్య తరహా పరిశ్రమలు అభివృద్ధికి గ్రామీణ ప్రాంత మహిళలకు రుణాలు ఇచ్చేందుకు ఉద్యం ఆధార్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని ఇండస్ట్రియల్ ప్రమోషనల్ అధికారి బి రాజేష్ తెలియజేశారు. కాకినాడ జిల్లా కోటనందూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపిఎం సూర్య కుమారి ఆధ్వర్యంలో ఉద్యమ ఆధార్ అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ ఐపీఓ రాజేష్, ఏపిఎం విజయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఉద్యమ ఆధార్ క్యాంపులు నిర్వహించి మండల పరిధిలో గల, చిన్న మధ్య తరహా పరిశ్రమల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, హ్యాండ్లూమ్, వుడ్ వర్కర్స్, వెల్డర్స్ 42 రకాల తయారీ సంస్థలను గుర్తించి వారి యొక్క పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వడానికి ఉద్యమ ఆధార్ ద్వారా వారికి గుర్తింపు సర్టిఫికెట్ ఇచ్చి వారందరికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి విధి విధానాలు తెలిపి వాటి ద్వారా వారి పరిశ్రమకు తోడ్పాటు నివ్వడానికి ఈ క్యాంపులు నిర్వహిస్తున్నామని, మండలంలో తొలి విడతగా100 మందికి, రెండవ విడత లో 100 మంది తయారీదారులను గుర్తించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ ముక్కుడుపల్లి లొవలక్ష్మి , జెడ్ కన్సల్టెంట్ పవన్, సూరిబాబు, సి సి లు, వివో లు వెలుగు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పనులు వేగవంతం చేయండి

**అభివృద్ధి పనులు జాప్యం పట్ల అధికారులతో ఎమ్మెల్యే గొల్లపల్లి సమీక్ష**



**యానాం (మనసులో మాట), డిసెంబరు 9:** నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని యానం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఆదేశించారు. కురసంపేట లో ఉన్న కల్వర్ట్ పనులకి సంబంధించి నిధులు కేటాయించి వర్క్ ఆర్డర్ వచ్చి నెలలు గడుస్తున్న పనులు పూర్తి కాలేదని, తక్షణమే మొదలుపెట్టాలని ఆదేశాలు జారీచేశారు. అంతేకాకుండా ఇప్పటికే కొన్ని అభివృద్ధి పనులు కి సంబంధించి భూమి పూజ చేసిన కానీ పనులు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ఇప్పటికే సుమారు 9.25. కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఈ నెల 12 న టెండర్లు పిలవడం మొదలు పెట్టడం జరుగుతుందని తెలిపారు. మరో పది కోట్లు రూపాయలు నిధులు అరటికాయ లంక నుండి ఫ్లాగ్ పోస్ట్ వరకు రోడ్డు నిర్మాణం పనులు జనవరిలో టెండర్లు పిలవడం జరిగిందని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ అధికార్లు లక్ష్మీ ప్రజాపనులు శాఖ జే ఈ ప్రసాద్, వేణు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# కోటి సంతకాలు పేపర్స్ సిద్ధం

**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 9:** జగ్గంపేట నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోట నరసింహం ఆధ్వర్యంలో కోటి సంతకాలు పంపిలెర్స్ తాడేపల్లి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ కార్యాలయంకి పంపించడానికి సిద్ధపరుస్తున్న నేపథ్యంలో గోకవరం మండలం మొత్తం కోటి సంతకాలు పేపర్స్ పట్టుకుని వెళ్లిన గోకవరం మండలం నాయకులు. పార్టీ అధ్యక్షుడు పాటి రాంబాబు, టి.యూ.సి. ఉపాధ్యక్షుడు నరాలశెట్టి నరసయ్య , ఆర్.టి.ఐ సెక్రటరీ నున్నం రాంబాబు పాల్గొన్నారు

**ఉత్తమ మార్కుల సాధనకు**

# వంద రోజులు ప్రణాళిక

**- డివైఈవో సూర్య ప్రకాశం**



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 9:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కుల సాధన కోసం వందరోజుల ప్రణాళిక ప్రవేశపెట్టినట్లు అమలాపురం డివైఈవో జి.సూర్య ప్రకాశం తెలిపారు.ముమ్మిడివరం మండలం గాడి లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి వందరోజుల ప్రణాళిక తీరు తెన్నులను పరిశీలించారు. రాష్ట్ర విద్యాశాఖ ఈనెల 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక చేపట్టటం జరిగిందన్నారు. అమలాపురం డివిజన్లో ఇప్పటి వరకూ 16 పాఠశాలలను సందర్శించి వంద రోజులు ప్రణాళిక తీరును పరిశీలించినట్లు తెలిపారు. అయితే అక్కడక్కడ చిన్నచిన్న పొరపాట్లు ఉన్నప్పటికీ వాటిని సరిదిద్ది 100 రోజుల ప్రణాళిక పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రతి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను రైజింగ్ స్టార్స్, సైనింగ్ స్టార్స్ గా విభజించి వారికి అవసరమైన విద్యాబోధన అందించే విధంగా ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు, ఈ ప్రణాళికలో భాగంగా నూటికి 98% మార్కులు సాధించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. అదేవిధంగా సి,డి,గ్రేడులో ఉన్న విద్యార్థులను ఏ,బి గ్రేడ్ లోకి వచ్చే విధంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం.గొర్రెల ఉదయ భాస్కర్ లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు

# నేటి నుండి టెట్ ఆన్ లైన్ పరీక్షలు

**- ఏర్పాట్లు పూర్తి : డీఆర్వో**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 9:** తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం పరిధిలో మెగా డీఎస్సీ-2025, టీచర్స్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) ఆన్‌లైన్ పరీక్షలు ఐఒఎన్ డిజిటల్ జోన్, లూథర్‌గిరి రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ లో నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి తెలియజేశారు. మంగళవారం సాయంత్రం డీఆర్వో ఛాంబర్లో ఏర్పాటు చేసిన టెట్ పరీక్షల నిర్వహణపై సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ నేటి (బుధవారం) నుంచి ఈ నెల 21 వరకు రోజూ ఎస్-1, ఎస్-2 సెషన్‌లలో పరీక్షలు జరుగుతాయన్నారు. 10 నుండి15 తేదీలలో సెషన్‌కు 55%-%95 మంది వరకు, 20 - 21 తేదీల్లో రోజుకు 700 మంది వరకు అభ్యర్థులను హాజరు అయ్యేలా కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు తమకు కేటాయించిన తేదీ, సమయానికి తప్పని సరిగా పరీక్ష కేంద్రానికి హాజరవ్వాలని, పరీక్ష నిబంధనలను పాటించాలని అధికారులు సూచించారు. పరీక్షల సమన్వయం జిల్లా పాఠశాల విద్యా అధికారి ఆధ్వర్యంలో కొనసాగుతుంది. భద్రతా, సాంఘిక, వైద్య, రవాణా, విద్యుత్తు సరఫరా తదితర ఏర్పాటు బాధ్యతలను పలువురు అధికారులకు అప్పగించారు. ఈ సమావేశంలో జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కే వాసుదేవరావు, ఆర్టీసీ డీఎం కే మాధవ్, అసిస్టెంట్ డైరెక్టర్ వీ వెంకట రెడ్డి, ఏపీఈపీ డీసీఎల్ ఈఈ ఎం రవి కుమార్, అర్బన్ తహసీల్దార్ పీహెచ్జీఆర్ పాపారావు, సీహెచ్వీఓ పీ జాన్సన్ రాజు, ఏఎస్ఐ టీ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులు ప్రింటెడ్ హాల్ టికెట్, అసలు ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలని, పరీక్షా కేంద్రంలో శాంతి భద్రతల కోసం సహకరించాలని జిల్లా పాఠశాల విద్యా శాఖ అధికారులు కోరుతున్నారు.

# అటల్ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లు

## - పరిశీలించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**ధర్మవరం డిసెంబర్ 9 (మనసులో మాట)..** పట్టణంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ధర్మవరంలో ప్రారంభం కానున్న "అటల్–మోడీ సుపరిపాలన యాత్ర"కు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ విచ్చేయనున్న సందర్భంలో, కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన ఏర్పాట్లపై ఈ నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , డీఎస్పీలు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులతో కలిసి సభాస్థలి పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించారు. పరిశీలన సందర్భంగా విగ్రహ ఆవిష్కరణకు అవసరమైన నిర్మాణ సంబంధిత ఏర్పాట్లు, ముఖ్య అతిథుల రాకపోకలు సాఫీగా సాగేందుకు హైలీప్యాడ్ పనుల పురోగతి, కార్యక్రమానికి భారీ సంఖ్యలో విచ్చేయనున్న ప్రజల రద్దీ నిర్వహణ, వాహనాల పార్కింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్, స్టేజ్ రూపకల్పన, పబ్లిక్ చెయర్స్ అమరిక, రూట్ మ్యాప్, సెక్యూరిటీ కారిడార్ వంటి అన్ని ముఖ్య అంశాలను సంబంధిత విభాగాల అధికారులతో కలిసి సమీక్షించి, అవసరమైన సూచనలు అందించారు. ప్రతి అంశంలో సమన్వయం బలోపేతం చేయాలని, కార్యక్రమం ఎటువంటి అంతరాయం లేకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం కల్పించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ సతీష్ కుమార్ అధికారులకు సమన్వయ బృందాలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మహోత్సవ కార్యక్రమం ధర్మవరం పట్టణ ప్రతిష్ఠను మరింతగా ఎత్తిచూపేలా ఉండాలని, అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలకు అంకితమైన ఈ చారిత్రాత్మక వేడుక ప్రజల సానుకూల పాల్గొననకు ఘనవిజయం సాధిస్తుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.



# వేగంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

## - కమిషనర్ రమణారెడ్డి

పలమనేరు డిసెంబర్ 9 (మనసులో మాట) : పురపాలక సంఘ పరిధిలో గల కురపల్లి నందుగల హౌసింగ్ లేఅవుట్ నందు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, హౌసింగ్ ఏఈ, ఇంచార్జ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామిరెడ్డి తో కలసి హౌసింగ్ లబ్ధిదారులు సెక్రటరీలు మెప్మా సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రతి యొక్క ఇంటిని తనిఖీ చేసి పనుల పురోగతిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్క సెక్రటరీ ప్రతి ఒక్క లబ్ధిదారునితో మాట్లాడి ఇంటికి మేస్త్రీలను కేటాయిస్తూ మరింత వేగంగా గృహ నిర్మాణాలను పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన ఇసుక సిమెంట్, ఇతర గృహ సామాగ్రి సకాలంలో వారికి అందేటట్లు చేసి సాధ్యమైనంత వేగంగా గృహ నిర్మాణాలను పూర్తి చేయవలసిందిగా తెలిపారు. హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు బిల్లులను ఆన్లైన్ నందు నమోదు చేసి గృహ లబ్ధిదారులకు సకాలంలో బిల్లులో చెల్లింపులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి ఆర్ డి ఎ వారి సౌజన్యంతో అందించినటువంటి ఈ సైకిల్ ట్రయల్ రన్ ను కమిషనర్ వారి ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయం నందు అందరూ ఉద్యోగస్తులకు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ ఈ సైకిల్ లను ప్రోత్సహించాలని తద్వారా కాలుష్యాన్ని నివారిస్తూ తక్కువ ఖర్చుతో ఇంధనం పొదుపు చేస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, డి వై ఈ ఈ సురేష్ బాబు, మెప్మా సీఎం ఎం బాబా, వార్డు సెక్రటరీలు, సీఈవోలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు

ధర్మవరం, డిసెంబర్ 9 (మనసులో మాట) జగజ్జీవన్ రాంనగర్‌లో తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో భారత రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సోనియా గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించారు. వ్యక్తిగతంగా అత్తను, భర్తను కోల్పోయిన క్లిష్టసమయంలోనూ కుటుంబ బాధ్యతలతో పాటు దేశ రాజకీయాల భారాన్ని మోస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన త్యాగమూర్తి సోనియమ్మ అని పేర్కొన్నారు. 2004 లో రాజకీయ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని యూపీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, ప్రధానమంత్రి పదవిని స్వయంగా త్యజించడం ఆమె ప్రజాసేవాప్రతిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. 2004%–%2014 మధ్య దేశ అభివృద్ధికి దారితీసిన అనేక కీలక పథకాల అమల్లో ఆమె పాత్ర అమోఘమని నాయకులు గుర్తుచేశారు. ఉపాధి హామీ పథకం, మహిళా రిజర్వేషన్ బిల్లు, పోలవరం జాతీయ ప్రాజెక్టు హోదా, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఎస్సీ%–%ఎస్టీ సబ్‌ప్లాన్, భూ పంపిణీ, రాజీవ్ యువకిరణాలు ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ, ఆధార్ వంటి ప్రాజెక్టులు ఆమె నాయకత్వ దృక్పథానికి చెరగని ముద్రగా నిలిచాయని పేర్కొన్నారు. దేశ ప్రజలకు న్యాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుండే ఆదర్శమూర్తి సోనియా గాంధీకి పాదాభివందనాలతో హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి..

## జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ బి నాగేంద్ర నాయక్



**ధర్మవరం డిసెంబర్ 9 (మనసులో మాట)..** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ బి నాగేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండలం దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను కాయకల్ప్ లో భాగంగా డాక్టర్ బి. నాగేంద్ర నాయక్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హాస్పటల్లో స్టాఫ్ నర్స్ , ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసీ ఆఫీసర్లు నిర్వహించు పలు రికార్డులను పరిశీలించడం జరిగింది.అలాగే ఆసుపత్రి నందు ఆసుపత్రి బయట ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతున్నారా లేదా గమనించడం జరిగింది. అలాగే రోగులకు అందుతున్న సేవలు గురించి ద్వారా ఆరా తీశారు. అలాగే ఈ హెచ్ ఆర్ ,అభా ఐడి జనరేషన్ గురించి ఆరా తీయడం తీశారు. ఆసుపత్రి నందు నిర్వహించు పలు రికార్డులను తనిఖీ చేశారు.అలాగే ఆసుపత్రి నందు గల మరుగుదొడ్లను అవి సక్రమంగా శుభ్రంగా ఉంచుతున్నారా లేదా అనే విషయంపై పలు సూచనలను చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ పుష్పలత , డాక్టర్ దిలీప్ కుమార్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 50ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిన పరిటాల శ్రీరామ్

# అనంతపురంనకు వెళ్లి సంతోషం వ్యక్తం చేసిన బాధితులు



**ధర్మవరం డిసెంబర్ 9 (మనసులో మాట)..** 50ఏళ్లుగా భూమి కోసం జరుగుతున్న వివాదానికి ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ శాశ్వత పరిష్కారం చూపారు. ధర్మవరం నియోజకవర్గంలోని ముది ముదిగుబ్బ మండలం పొడరాళ్లపల్లి గ్రామంలో కొందరు దళితులు 51సెంట్లలో గుడిసెలు వేసుకున్నారు. అయితే దీనిపై భూ యజమానులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సుమారు 50ఏళ్లుగా వివాదం నడుస్తోంది. భూమి కోసం ఇరు పక్షాల వారు కోర్టుకు వెళ్లినా పరిష్కారం కాలేదు. ఈ విషయాన్ని దళితులు ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. 50ఏళ్లుగా ఎవరికీ చెందకుండా ఇబ్బందులు పడుతున్నామని ఇరు పక్షాల వారు శ్రీరామ్ వద్ద వాపోయారు. దీంతో వారితో సుదీర్ఘంగా చర్చించి.. ఇద్దరి మధ్య రాజీ కుదిర్చారు. భూ యజమానాలకు 20సెంట్లు, దళితులకు 31సెంట్లు ఇచ్చేలా ఒప్పందం కుదిర్చారు. దీనికి ఇరు పక్షాల వారు ఒప్పుకున్నారు. 31సెంట్లలో 10సెంట్లు రోడ్లు, డ్రైనేజీలకు పోనూ మిగిలిన 21సెంట్లలో 14మందికి ఇంటి పట్టాలు అందజేశారు. దళితులకు సంబంధించిన భూమిపై తమకు భవిష్యత్ లో ఎలాంటి హక్కు లేదని యజమానులు కూడా సంతకాలు చేశారు. అనంతపురంలోని తన నివాసంలో ఇంటి పట్టాలు అందజేయగా ఇటు దళితులు, యజమానులు శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు. 50ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై కోర్టులకు వెళ్లి.. ఏళ్ల తరబడి ఇబ్బందులు పడవద్దని.. రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే ఇరువురికి మేలు జరుగుతుందని ఈ సందర్భంగా శ్రీరామ్ సూచించారు. ఇలాంటి విషయాల్లో గ్రామంలో పెద్ద మనుషులు చొరవ తీసుకుంటే బాగుంటుందని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు.

## మేలుమాయి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ముగింపు




పలమనేరు డిసెంబర్ 9 ( మనసులో మాట): గంగవరం మండలంలోని మేలుమాయి గ్రామంలో మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. గత వారం రోజులుగా వీరు అందరూ కలసి గ్రామంలోని ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మధుసూదనరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దేవేందర్ రెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా

# అధికారులు, సిబ్బంది కృషి చేయాలి..

## స్టేట్ ఫుడ్ కమిషనర్ సభ్యులు అంజనాదేవి



**ధర్మవరం డిసెంబర్ 9 (మనసులో మాట)..** పట్టణ ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్టేట్ ఫుడ్ కమిషనర్ సభ్యులు అంజనాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆకస్మికంగా ధర్మవరం పట్టణంలోని పలు ఎఫ్ పీ(రేషన్ డీలర్ల దుకాణం) షాపులను, మండల లెవెల్ స్టాక్ పాయింట్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు కొత్తపేటలోని ఎఫ్ పీ 92వ షాపు, బస్టాండ్ లోని 29వ ఎఫ్ పిషాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడ ఉన్నటువంటి స్టాకును వారు పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. లబ్ధిదారులకు నాణ్యత గల ఆహార ధాన్యాలు, కొలత తక్కువ లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో పర్యటిస్తున్నందున తక్కువ తూకాలు వస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అలా అందితే స్టోర్ ఎఫ్ సి షాపు పై కఠిన చర్యలు తీసుకోక తప్పదని వారు హెచ్చరించారు. అనంతరం చక్కెర కొనుగోలు చేసే లబ్ధిదారులకు తప్పకుండా చిల్లర ఇవ్వాలని తెలిపారు. లబ్ధిదారుల నుండి ఎటువంటి ఫిర్యాదు అందకుండా లబ్ధిదారులతో సమన్వయంతో సత్సం బంధాలు తప్పనిసరిగా ఉన్నప్పుడే ఎఫ్ సి షాపుకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా తమ డీలర్ షాపును పరిశుభ్రతగా ఉంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు సూచించారు. తూకాలు వద్ద బకెట్లు పెట్టి తూకాలు వేయరాదని తెలిపారు. చక్కెరను ఎమ్మార్పీ ధరకే తప్పక విక్రయించాలని తెలిపారు. అంతకమునపు పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల మండల లెవెల్ స్టాక్ పాయింట్ ను కూడా వారు తనిఖీ చేశారు. అక్కడ ఉన్నటువంటి స్టాకును, రికార్డులను పరిశీలించారు. స్టోర్ డీలర్లకు తప్పనిసరిగా సరియైన తూకంతో గల బియ్యమును, చక్కెరను, ఇతరత్రా వాటిని విక్రయించాలని తెలిపారు. స్టోర్ డీలర్ వద్ద ఫిర్యాదు అందితే స్టాక్ పాయింట్ అధికారులకు, సిబ్బందిపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ బాబు, సిఎస్డిటి చెన్నకేశవ నాయుడు, విద్యాశాఖ డీఈవో కిష్టప్ప ,ఎంఈఓ గోపాల్ నాయక్, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య వైపు విద్యార్థులను తీసుకెళ్లాలి



**పలమనేరు డిసెంబర్ 9 (మనసులో మాట):** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలమనేరు మండలంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, సి ఆర్ ఎం టి లకు జరుగుతున్నటువంటి బోధన ప్రక్రియ పరిశీలన కొరకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారులు లీలారాణి మాట్లాడుతూ... విద్యార్థుల యొక్క విద్యా స్థాయిని వారి ప్రగతిని ప్రత్యేక ఫార్మేట్ ద్వారా పరిశీలించాలని వారి విద్యా స్థాయిని పెంపొందించడానికి బోతనభ్యసన ప్రక్రియలో సమూల మార్పులు తీసుకురావాలని ఆ విధంగా శిక్షణ తీసుకున్న ప్రధానోపాధ్యాయులు వారి వారి పరిధిలో గల పాఠశాలలను పరిశీలించి బోధనాభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకొని తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రధాన భాగస్వామి కావాలని కోరినారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 బాల సుందరం మాట్లాడుతూ... ఈ టీచ్ టు ప్రోగ్రాం కృత్యాలను పాఠశాల స్థాయిలో స్పష్టంగా అమలు జరగాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు సి ఆర్ ఎం టి లు పాల్గొన్నారు.

# ధర్మవరం తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవం



**ధర్మవరం డిసెంబర్ 9 (మనసులో మాట)..** ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ధర్మవరం తాలూకా యూనిట్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యక్రమం పట్టణంలోని ఎన్జీవో హోం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా వేణుగోపాల్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు లింగా రామ్మోహన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం తాలూకా అసోసియేషన్ అధ్యక్షులుగా పెనుబోలు శంకర నారాయణ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా శ్రీనివాసులు, అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా గురు రాఘవేంద్ర, పెద్దన్న, ఎండి జీక్రా వెంకటేశులు, అసోసియేట్ అధ్యక్షులుగా ఉదయభాస్కర్, ట్రెజరీగా కృష్ణప్ప,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సురేష్ నాయక్, సంయుక్త కార్యదర్శిగా విష్ణువర్ధన్ రెడ్డి, అనితమ్మ,, షఫీ ఉల్లా, రాజశేఖర్, జాహ్నవి, కోశాధికారిగా క్రిస్టపాలను ఎన్నిక చేశారు. ఎన్నికైన వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు ఫణికుమార్ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి జాతీయ నాయకులు అంబటి సతీష్ బాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేషు తదితరులు నూతన కమిటీ వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

| | | | | |
|---|---|---|---|---|
| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

బుధవారం 10 డిసెంబర్ 2025


# మరోసారి బాంబు బెదిరింపులు

- అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు



**హైదరాబాద్, డిసెంబర్ 9:** మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు మెయిల్ వచ్చింది. బాంబు పేలకూడదంటే మిలియన్ డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మెయిల్‌తో అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు.. ఐసోలేషన్ బే దగ్గర ఫ్లైట్‌ని ఉంచి పూర్తి స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఆ అనుమానాస్పద మెయిల్ న్యూయార్క్ నుంచి వచ్చినట్టు నిర్ధారించారు. ఎలాంటి ముప్పు లేదని సెక్యూరిటీ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఈ ఏడాదిలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి 20కిపైగా బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. 5 ఘటనల్లో నిందితుల గుర్తించారు. మిగతా కేసుల్లో విచారణ కొనసాగుతోంది.

# రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం



- రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు
- సీఎం రేవంత్ సమక్షంలో పలు కంపెనీల ఒప్పందాలు

**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 9 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ రెండో రోజు భారీ పెట్టుబడులు సమకూరాయి. వివిధ కంపెనీలు తమ పెట్టుబడులను ప్రకటించాయి. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో పలు ఒప్పందాలు సాగాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదే శాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్‌ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి కనబరిచింది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. రాష్ట్రం రూ. 1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశల్లో ఫెర్టిస్ ఇండియా రూ. 2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. మరోవైపు ఫుడ్ అండ్ బేవరేజెస్ యూనిట్-2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదర్చుకుంది. ఫ్రీజ్- డ్రైడ్ కాఫీ ఎ÷-లాంట్ నిర్మాణానికి వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం కుదుర్చుంది. ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్, ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు క్రైన్స్ టెక్నాలజీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. రూ. 9 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు జేసీకే ఇన్‌ఫ్రా, మూడు దశల్లో రూ. 2,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా, 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వెలోన్ నెక్సస్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు ఏజీపీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. రూ. 70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఏఐ-రెడీ డేటా పార్క్ ప్రకటించింది. రూ. 2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న అరబిందో ఫార్మా, పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యుల్స్ ఇండియా పెట్టుబడులకు సిద్దంగా ఉన్నట్లు ప్రకటించాయి. ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు.. రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారింది.. బ్యాక్‌టు బ్యాక్ మీటింగ్‌లు, వరుసగా మౌ సంతకాలతో రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి పలు కంపెనీలతో చర్చలు జరిపారు. రెండో రోజు మొత్తం రూ. 1,11,395 కోట్ల పెట్టుబడులు తెలంగాణకు రావడం రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం కానుంది. ఈ పెట్టుబడులతో కొత్త సంస్థలు.. భారీ స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా రాబోతున్నాయి.. అయితే, పెట్టుబడుల సంఖ్య మరింత పెరగనుంది..



# సమ్మిట్ సక్సెస్

## అట్టహాసంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' సదస్సు

- తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ విడుదల
- సీఎం రేవంత్‌పై ఆనంద్ మహీంద్ర ప్రశంసలు
- విజన్ అద్భుతంగా ఉందన్న మాజీ ఆర్‌బీఐ గవర్నర్ దువ్వూరి



**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 9 (మనసులో మాట):**

భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత వైభవంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' విజయవంతంగా ముగిసింది. రెండురోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా దీనిని నిర్వహించారు. ఈ అంతర్జాతీయ స్థాయి సమ్మిట్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా అండ్ మహీంద్రా చైర్‌పర్సన్ ఆనంద్ మహీంద్రా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి దిశ, విజన్ డాక్యుమెంట్ ఆయనను బాగా ఆకట్టుకుందని వెల్లడించారు. సమ్మిట్ వేదికపై మాట్లాడిన ఆనంద్ మహీంద్రా టెక్నాలజీ ఎంత వేగంగా ఎదిగినా, డిజిటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత విస్తరించినా హ్యూమన్ టచ్‌కు ఉన్న ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదన్నారు. మానవీయ నైపుణ్యాన్ని ఏ సాంకేతికత భర్తీ చేయలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా హ్యూమన్ స్కిల్స్‌కు కీలక పాత్ర ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను పరిశీలించిన తర్వాత లక్ష్యాలను మరింత విస్తృతంగా, పెద్ద స్థాయిలో పెట్టుకోవాలని అనిపించిందని ఆనంద్ మహీంద్రా తెలిపారు. ఆ డాక్యుమెంట్‌ను చూస్తే నిపుణుల అభిప్రాయాలు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆశయాలు కూడా ప్రతిబింబించినట్లు అనిపించిందన్నారు. యువత, మహిళలు, సమగ్ర అభివృద్ధి వంటి అంశాలు సమతుల్యంగా ఇందులో పొందుపరిచినట్లు ప్రశంసించారు. ఇంత స్ఫూర్తి దాయకమైన విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆనంద్ మహీంద్రా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం స్పష్టమైన దిశ, ధైర్యమైన లక్ష్యాలతో ముందుకు వెళ్తున్న నాయకత్వం తెలంగాణలో కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. జహీరాబాద్‌లో మహిళలు నిర్వహిస్తున్న బ్యాటరీ తయారీ పరిశ్రమ తమ కు గర్వకారణమని ఆనంద్ మహీంద్రా చెప్పారు. మహిళా సాధికారత, పారిశ్రామిక అభివృద్ధి రెండూ కలిసొచ్చేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయ మన్నారు. 4దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్న తన అనుభవంతో చూస్తే, రేవంత్ రెడ్డి తనకు ఒక సమఉజ్జీలా కనిపిస్తున్నారని ఆనంద్ మహీంద్రా వ్యాఖ్యానించారు. భవిష్యత్తు తెలంగాణ నిర్మాణంలో ఈ తరహా నాయకత్వం కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో అన్ని సెషన్లు ముగిశాయి. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' డాక్యుమెం ట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, అగ్రనటుడు చిరంజీవి, ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ.. దీర్ఘకాలిక లక్ష్యాలతో డాక్యుమెంట్‌ను రూపొందించారని కితాబిచ్చారు. 'స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉండాలని మొదట సీఎం నన్ను అడిగారు. అప్పటికే టెక్ మహీంద్రా యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉన్నందున వద్దని చెప్పాను. అయితే, ఆయన లక్ష్యాలు, విజన్ విన్నాక తిరస్కరించలేకపోయాను. తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ చూశాను. ప్రజలు కేంద్రంగా దీన్ని రూపొందించారని అన్నారు. తెలంగాణ గొప్ప అభివృద్ధి సాధిస్తోందని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా నిలిచిందన్నారు. 'హైదరాబాద్ ఐకానిక్ నగరంగా నిలిచింది. ప్రపంచస్థాయి కంపెనీలకు ఇప్పుడు గమ్యస్థానంగా ఉంది. నీతి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఉంది. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఏటా 8-9 శాతం వృద్ధి సాధిస్తే.. తెలంగాణ తన లక్ష్యాలను అందుకోగలదు ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీకి హబ్‌గా హైదరాబాద్ నిలిచింది. భౌతిక మౌలిక వసతులతోపాటు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగాలి. చైనా గ్వాంగ్‌డాంగ్ నమూనాను తెలంగాణ ప్రభుత్వం ఎంచుకుంది. తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ మాత్రమే కాదు.. అన్ బీటబుల్ అని సుబ్బారావు పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు విభిన్న ఆలోచనలతో వచ్చిన అందరికీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. అందరి సూచనలు, ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. 'తెలంగాణ భవిష్యత్తుకు ఈ డాక్యుమెంట్ ఒక దిక్సూచి. డాక్యుమెంట్ రూపకల్పనలో అన్ని రంగాల మేధావుల సలహాలు తీసుకున్నాం. రాష్ట్రంలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు కూడా ప్రాధాన్యం ఇస్తాం' అని చెప్పారు.

# తెలంగాణ ఇచ్చిన రోజు

## సోనియా జన్మదినం సందర్భంగా ఏటా ఉత్సవాలు

## వర్చువల్‌గా జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఆవిష్కరణ




**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 9 (మనసులో మాట):**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించుకోవడం సంతోషకరం అన్నారు. 4 కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటును ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది. ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారు. సోనియా గాంధీ జన్మదినం డిసెంబరు 9 నే అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం, సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడం మన అందరికీ సంతోషదాయకం అన్నారు. డిసెంబర్ 9, 2009 న సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు పక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజు ఇదని, ప్రకటన తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని ఇచ్చింది.. ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ఈ రోజుని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం. అందులో భాగంగానే గత ఏడాది సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పరిపాలనలో ఒక స్ఫూర్తి తీసుకొచ్చాం. వాళ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకున్నాం అని సిఎం అన్నారు. 2004 లో కరీంనగర్ గడ్డపై నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9 తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం, సోనియా గాంధీ జన్మదిన ఉత్సవాలను జరుపుకుంటాం అని ప్రకటించారు.

# సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

## ఓటమి భయంతో ఘాతుకం ● సంగారెడ్డి జిల్లాలో ఘటన



**హైదరాబాద్, డిసెంబర్9:** తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఒత్తిడితో కూడిన వాతావరణంలో సాగుతోంది. ఈ క్రమంలో పలుచోట్ల విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో ముగ్గురు అభ్యర్థులు మ ృతి చెందగా, సిద్దిపేట జిల్లాలో ఓ అభ్యర్థిపై కేసు నమోదైంది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న సీహెచ్ రాజు (36) ఆత్మహత్య చేసుకున్నారు. ఎన్నికల్లో ఓడిపోతాననే ఆందోళనతో, నమ్మినవాళ్లే ప్రచారానికి రావడం లేదన్న మనోవేదనతో ఆయన చెట్టుకు ఉ రేసుకుని మరణించారు. ఆదివారం రాత్రి తోటి అయ్యప్ప స్వాములతో తన ఆవేదన పంచుకోగా, వారు ధైర్యం చెప్పినప్పటికీ సోమవారం ఉదయం ఆయన విగతజీవిగా కనిపించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మంచర్లగూడలో 8వ వార్డుకు పోటీ చేస్తున్న పల్లె లత (42) ప్రచారం నిర్వహిస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిపోయారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశారు. అలాగే, సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలో 8వ వార్డు అభ్యర్థి కొత్తొల్ల పద్మారావు (50) ఆదివారం రాత్రి ప్రచారం ముగించుకుని ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి నిద్రలోనే గుండెపోటుతో మ ృతి చెందారు. ఆయన మరణంతో ఆ వార్డులో పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య రెండుకు చేరిందని, ఎన్నికలకు ఎలాంటి ఆటంకం లేదని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం వంగపల్లిలో సర్పంచ్ అభ్యర్థి చల్ల కమలాకర్ రెడ్డి బాండ్ పేపర్‌పై హామీలు ఇస్తూ ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం



- అందుకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి
- ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ హబ్ అభివృద్ధి
- గ్లోబల్ సమిట్‌లో ఐటి మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 9:** భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం అన్నారు. జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుందని శ్రీధర్‌బాబు వివరించారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్‌లో వివరించారు. భవిష్యత్ నగరాన్నిఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఇక్కడ ఏర్పాటయ్యే వివిధ పరిశోధన సంస్థలు, గ్రీన్ ఫార్మా, మ్యాన్యుఫాక్చరింగ్, ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ల ద్వారా మొత్తం 13 లక్షల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. 9 లక్షల జనాభా కోసం నివాస గృహాల సముదాయాలు ఏర్పాటు చేస్తాం. నిర్మాణరంగంలో ఉన్నవారు వీటిని అభివృద్ధి చేస్తారు. మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిస్తున్నాం. వచ్చే ఫిబ్రవరి చివరలో ఇక్కడ నిర్మాణాలు మొదలవుతాయి. ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ (డిస్ట్రిక్ట్ ) లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కన్ వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అడ్వెంచర్ కేంద్రాలు, స్టార్ హోటళ్లు నిర్మిస్తాం. ఫ్యూచర్ సిటీ అంతా ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలుస్తుంది. భవిష్యత్తు అవసరాలకు సరిపోయే అత్యాధునిక రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. అర్బన్ ఫారెస్టులతో అంతా పచ్చదనం పర్చుకుని కనిపిస్తుంది. వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఫౌండేషన్ ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ జీరో కార్బన్ సిటీ ప్రపంచంలోనే ప్రఖ్యాత నగరంగా భాసిల్లుతుంది. ఇక్కడ కురిసే ప్రతి వర్షం చుక్క ఇక్కడే ఇంకిపోయేలా రెయిన్ హార్వెస్టింగ్ జరుగుతుంది. భూగర్భ జలాలకు కొదవ లేకుండా చేస్తాం. లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో నూతన పరిశోధనలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఉంటాయన్నారు.

# బెయిల్ పిటిషన్ రద్దు కేసు వాయిదా


**ప్రభాకర్ రావు విషయంలో విచారణను నేటికి వాయిదా వేసిన కోర్టు**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు ధర్మాసనం బుధవారానికి వాయిదా వేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం విచారించి.. ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పిటిషన్‌పై నవంబర్ 18వ తేదీనే వాదనలు జరగాల్సి ఉంది. కానీ ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో.. ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది. ఇక ఈ కేసులో కీలక ఆధారాలను ప్రభాకర్ రావు ధ్వంసం చేశారంటూ సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. డిజిటల్ ఎక్విప్‌మెంట్, పాస్ వర్డ్ ఇవ్వకుండా విసిగించడంతో పాటు విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించడం లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తమ వాదనలను వినిపించారు. దీంతో ఫోరెన్సిక్ నిపుణుల ముందు ఐ క్లౌడ్, పాస్ వర్డ్ రీసెట్ చేయాలని గత విచారణలో ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీల నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురి కీలక నేతలపై ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే విషయాన్ని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రనేతలు సైతం ఆరోపించారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఫోన్ ట్యాపింగ్ అంశంపై వాస్తవాలు వెలికి తీయాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్‌లో కీలకంగా వ్యవహరించిన పలువురు ఉన్నతాధికారులను సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. దాంతో ఫోన్ ట్యాపింగ్ జరిగింది వాస్తవమని సిట్ అధికారుల ధృవీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులను అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసులో అత్యంత కీలకంగా వ్యవహరించిన ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు.. అమెరికాలో ఉన్నారు. ఆయనను భారత్‌కు రప్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పలు ప్రయత్నాలు చేసింది. ఈ విషయం తెలుసుకున్న ప్రభాకర్ రావు.. సిట్ అధికారులు అరెస్ట్ చేయకుండా ఉండాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రభాకర్ రావును ముందస్తు అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేసు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు.. పలు ప్రశ్నలకు ఎటువంటి సమాధానాలు ఇవ్వలేదు. మరోవైపు ప్రభాకర్ రావుకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఆయన బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టును రేవంత్ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ కేసును బుధవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

# కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్తాడు

**మైనంపల్లి సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్, డిసెంబర్ 9:** మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేశారు. మాజీమంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. కాళేశ్వరం, ఈ కార్, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మైనంపల్లి అన్నారు. మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేశారు. మాజీమంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. కాళేశ్వరం, ఈ కార్, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మైనంపల్లి అన్నారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో కోల్పోయిన ఇంకా అధికారంలోనే ఉన్నట్టు ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. పది సంవత్సరాల్లో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ సోషల్‌మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం, ఈ కారు, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఆరోపించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మీడియా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లాలో 240 గ్రామ పంచాయతీలు ఉంటే 15 మంది ఏకగ్రీవమయ్యారన్నారు. స్థానిక సంస్థల్లో 80శాతం స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలోనూ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

# సోనియాకు ఎంపీ శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సోనియా గాంధీని కలిసి ఆమెకు 79వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీమతి సోనియా గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మరియు శుభాభినందనలను తెలియజేశారు. జాతీయ రాజకీయాల్లో సోనియా గాంధీ దీర్ఘకాలిక సేవలు, నాయకత్వం, ప్రజాసేవ పట్ల సోనియా గాంధీ నిబద్ధతకు గాఢమైన గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక సందర్భంలో అనిల్ కుమార్ యాదవ్ సోనియా గాంధీ ఆశీర్వాదాలు కూడా పొందారు. దేశవ్యాప్తంగా ఎంతోమందికి స్ఫూర్తినిచ్చే ఆమె మార్గనిర్దేశక పాత్రను ఆయన ప్రశంసించారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** రూపాయి బలహీనత ఎఫెక్ట్‌తో బంగారం, వెండి ధరలు భగభగ మండిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల తగ్గినట్లే తగ్గిన పసిడి ధరలు.. మళ్లీ పెరుగుతూ రికార్డు స్థాయికి చేరుకుంటుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతుండటంతో.. దేశీయంగా కూడా పెరుగుతున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. గోల్డ్ ధర తగ్గగా.. సిల్వర్ ధర పెరిగింది.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,090 ఉంది.. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,19,250 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 ఉంది. కిలో వెండి ధర రూ.1,99,000 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,240, 22 క్యారెట్ల ధర రూ.1,19,400 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,910.. 22 క్యారెట్ల ధర రూ.1,20,000 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,30,090, 22 క్యారెట్లు రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి..



# స్కూళ్లకు 6 రోజుల సెలవు

**ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం**

**హైదరాబాద్, డిసెంబర్ 9:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేస్తుండటంతో, ప్రభుత్వం పలు దఫాలుగా సెలవులు ప్రకటించింది. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు సుమారు ఆరు రోజుల పాటు విరామం దొరకనుంది. తొలి విడత పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్ల కోసం జనవరి 10, 11 తేదీల్లో పాఠశాలలకు సెలవులు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ జనవరి 13, 14 తేదీల్లో జరగనుండగా, ఆ రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో అవి సాధారణ సెలవులుగా కలిసివచ్చాయి. అనంతరం మూడో విడత పోలింగ్ సందరరేగా జనవరి 16, 17 తేదీల్లో కూడా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు కార్మికులకు సైతం వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు**



**హైదరాబాద్,డిసెంబర్ 9:** తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టీడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్-1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్-2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

# రేణుకా చౌదరి శునకం వివాదంపై బీజేపీ సీరియస్

**రాజ్యసభ చైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేత**

**న్యూఢిల్లీ, డిసెంబర్9 :** కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిపై వచ్చిన హక్కుల ఉల్లంఘన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. పార్లమెంట్ ప్రాంగణంలోకి శునకాన్ని తీసుకువచ్చి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ సభ్యులు ఇచ్చిన నోటీసుపై విచారణ జరపాలని కమిటీని ఆదేశించారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున రేణుకా చౌదరి తన వాహనంలో ఓ శునకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆమె ప్రవర్తన సభా హక్కులను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ బీజేపీ సభ్యులు బ్రిజ్ లాల్, ఇందు బాలగోస్వామి రాజ్యసభ ఛైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేశారు. ఈ నోటీసును పరిశీలించిన ఛైర్మన్, తదుపరి విచారణ నిమిత్తం హక్కుల కమిటీకి (ప్రివిలేజ్ కమిటీ) పంపారు. ఈ కమిటీ సమగ్రంగా విచారణ జరిపి, తన సిఫారసులతో కూడిన నివేదికను ఛైర్మన్‌కు సమర్పించనుంది.

# రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు

- 2047 నాటికి తెలంగాణ ముఖచిత్రం మారుస్తాం
- అభివృద్ధి చెందిన దేశాల తరహాలో మౌలిక వసతుల కల్పన
- చరిత్రలో తొలిసారిగా సమగ్ర రోడ్డు రవాణా విధానం
- 'తెలంగాణ రైజింగ్' సదస్సులో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి




**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 9 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రం కేవలం అభివృద్ధి చెందడమే కాకుండా వేగంగా పురోగమిస్తోందని, 2047 నాటికి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ ప్రపంచ సదస్సులో భాగంగా 'అనుసంధాన తెలంగాణ – సమీకృత రవాణా మరియు పట్టణ, గ్రామీణ అనుసంధానం' అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన కీలక ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పారిశ్రామికీకరణ, రవాణా, విమానయానం, డిజిటల్ మౌలిక వసతులు, ఆరోగ్యం వంటి అన్ని రంగాలను సమన్వయం చేస్తూ సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా నూతన రోడ్డు రవాణా విధానాన్ని తీసుకువచ్చామని, రాబోయే రెండు దశాబ్దాల పాటు అమలు చేసే 'రైజింగ్ తెలంగాణ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్'కు ఇది పునాది అని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణకు సముద్ర తీరం లేదన్న లోటును పూడ్చేలా, రాష్ట్రాన్ని ఆర్థిక శక్తిగా మార్చేందుకు అత్యాధునిక డ్రై పోర్టును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. హైదరాబాద్ చుట్టూ నిర్మిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు, దానికి అనుసంధానంగా ఉండే రేడియల్ రోడ్లు ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రోడ్ల నిర్మాణంలో తెలంగాణ ముందుందని, రెండు తెలుగు రాష్ట్రాల రాజధానులను కలిపే ఎనిమిది వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతతో చేపడుతున్నామని వివరించారు.

మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యంగా రైల్వే, విమానయాన రంగాలపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి వెల్లడించారు. సరుకు రవాణా కోసం ప్రత్యేక రైల్వే కారిడార్లు, అంతర్జాతీయ ప్రమాణాలతో రైల్వే స్టేషన్ల అభివృద్ధి, మెట్రో నగరాలను కలుపుతూ హైస్పీడ్ రైల్వే, బుల్లెట్ రైలు ప్రాజెక్టుల దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. విమానయాన రంగంలో తెలంగాణను దేశంలోనే ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. తమ పోటీ పక్క రాష్ట్రాలతో కాదని, చైనా, జపాన్, జర్మనీ, కొరియా, సింగపూర్ వంటి అభివృద్ధి చెందిన దేశాల ప్రమాణాలే తమకు ఆదర్శమని మంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు ఈ మహా యజ్ఞంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రతి కుటుంబానికి సొంతిల్లు




- ఇదే మా ప్రభుత్వ సంకల్పం
- ఔటర్, రీజినల్ రింగ్ రోడ్ల మధ్య అందుబాటు ధరల్లో గృహాలు
- కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో నిర్మాణాలకు ప్రణాళిక
- గృహ నిర్మాణంపై సమగ్ర విధానం తెస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 09 (మనసులో మాట):**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఉన్నత ప్రమాణాలతో నివసించేలా సొంత ఇంటి కలను నిజం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ ప్రపంచ సదస్సులో భాగంగా మంగళవారం 'భవిష్యత్ నగరాల కోసం అందుబాటు ధరల్లో గృహనిర్మాణ విధానం – తెలంగాణ నమూనా 2047' అనే అంశంపై జరిగిన చర్చా గోష్టిలో ఆయన కీలక ప్రసంగం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా సమగ్ర గృహ నిర్మాణ విధానాన్ని రూపొందించడానికి ఈ సదస్సు చక్కటి వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించనున్న గృహ నిర్మాణ విధానాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆదర్శంగా నిలుస్తాయని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో ఇందిరమ్మ పథకం ద్వారా సుమారు నలభై రెండు లక్షల ఇళ్లను నిర్మించామని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా మూడున్నర లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ఇళ్ల డిమాండ్, సరఫరా మధ్య ఉన్న భారీ అంతరాన్ని పూడ్చేందుకు కేవలం ప్రభుత్వ పథకాలకే పరిమితం కాకుండా, ఆదాయంతో సంబంధం లేకుండా అందరికీ వర్తించేలా సమగ్ర విధానాన్ని రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఔటర్ రింగ్ రోడ్డు మరియు రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలో పేద, మధ్యతరగతి ప్రజల కోసం కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో భారీగా ఇళ్లను నిర్మించే ఆలోచనలో ఉన్నామని మంత్రి వెల్లడించారు.

రాష్ట్రాన్ని మూడు ప్రధాన ప్రాంతాలుగా విభజించి గృహ నిర్మాణ వ్యూహాలను అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. నగర అంతర్భాగంలో ఉన్న మురికివాడల పునరాభివృద్ధి, ఐటీ కారిడార్లలో అద్దె గృహాల నిర్మాణం, రవాణా మార్గాల వెంబడి ఇళ్ల ఏర్పాటుపై దృష్టి సారిస్తామన్నారు. అలాగే నగర శివారు ప్రాంతాల్లో ప్లాన్డ్ టౌన్‌షిప్‌లు, భారత్ సిటీ వంటి గ్రీన్‌ఫీల్డ్ శాటిలైట్ టౌన్‌ల నిర్మాణంతో పాటు పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులకు నివాస వసతి కల్పిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో చిన్న, మధ్య తరహా టౌన్‌షిప్‌లు, లాజిస్టిక్స్ హబ్‌లతో కూడిన గృహ సముదాయాలను నిర్మించడం తమ ప్రధాన వ్యూహమని వివరించారు. ఆర్థికంగా లాభదాయకంగా, సామాజికంగా అందరినీ కలుపుకుపోతూ, పర్యావరణ హితంగా ఈ నూతన విధానం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధి అభిజిత్ శంకర్ రే, రాంకీ సంస్థల అధినేత నంద కిషోర్, హడ్కో ఎండీ సురేష్, క్రెడాయ్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ఏఎస్‌బీఎల్ సీఈఓ అజితేష్, సీబీఆర్ఈ ప్రతినిధి ప్రీతం మెహెరా తదితరులు పాల్గొన్నారు.


# పెట్టుబడులకు ఆవిష్కరణలు తోడవ్వాలి

- అప్పుడే మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యం
- సులభతర వాణిజ్యం నుంచి సులభతర ఆవిష్కరణల వైపు సాగాలి
- ఆధునిక సాంకేతికత రైతుల ఆదాయం పెంచాలి
- ప్రభుత్వం నియంత్రణ సంస్థగా కాకుండా ప్రేరక శక్తిగా మారుతుంది
- గ్లోబల్ సమ్మిట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 09 (మనసులో మాట):**

పెట్టుబడులకు ఆవిష్కరణలు తోడైతేనే మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యసాధన సాధ్యమవుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా మంగళవారం 'మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కోసం మూలధనం మరియు ఉత్పాదకత' అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాబోయే ఇరవై రెండేళ్లలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని



చేరుకోవాలంటే, ప్రస్తుత అంచనాల ప్రకారం పదహారు రెట్లు ఆర్థిక వృద్ధిని సాధించాల్సి ఉంటుందని తెలిపారు. తాము ఆవిష్కరించిన 'తెలంగాణ రైజింగ్ 2047' అనేది కేవలం ఒక పత్రం మాత్రమే కాదని, అది మన భవిష్యత్తుకు చేసుకున్న ప్రతిజ్ఞ అని అభివర్ణించారు.

కేవలం కష్టపడి పనిచేయడం, మరిన్ని రోడ్లు, భవనాలు నిర్మించడం వల్ల మాత్రమే మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోలేమని భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. ఈ విప్లవాత్మక వృద్ధిని సాధించాలంటే ఆర్థిక వ్యవస్థ ప్రాథమిక సమీకరణాన్ని మార్చాల్సిందేనని, మూలధనానికి ఆవిష్కరణ తోడైతేనే ఉత్పాదకత పెరుగుతుందని సూత్రీకరించారు. ఉత్పాదకత పెరగడమే సామాన్యుడి వేతనాలు, గౌరవాన్ని శాశ్వతంగా పెంచే ఏకైక మార్గమని ఆయన వివరించారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలు తమను తాము కేవలం నియంత్రణ సంస్థలుగా, అనుమతులు, లైసెన్సులు ఇచ్చేవాటిగా మాత్రమే భావించాయని, సులభతర వాణిజ్యంలో ర్యాంకులు వస్తే సంతోషపడ్డాయని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం డీప్ టెక్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ యుగంలో సులభతర వాణిజ్యం అనేది కనీస అర్హత మాత్రమేనని, ఆసియాలో ఆవిష్కరణలకు కేంద్రంగా మారాలంటే 'సులభతర వాణిజ్యం' (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) నుంచి 'సులభతర ఆవిష్కరణల' (ఈజ్ ఆఫ్ ఇన్నోవేటింగ్) వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఫైళ్లు క్లియర్ చేయడమే కాకుండా, కొత్త వ్యవస్థలను సృష్టించే ప్రభుత్వం కావాలన్నారు.

తమ విజన్ డాక్యుమెంట్‌లో అర్బన్, పెరి-అర్బన్, రూరల్ (క్యూర్, ప్యూర్, రేర్) అనే స్పేషియల్ స్ట్రాటజీని ప్రతిపాదించామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆవిష్కరణలు ఖరీదైనవని, అందులో రిస్క్ ఉంటుందని పేర్కొంటూ, బ్యాంకులు భద్రతను కోరుకుంటాయని, కానీ ఆవిష్కరణలకు వైఫల్యాలు కూడా అవసరమని వ్యాఖ్యానించారు. ఇంటర్నెట్ నుంచి అంతరిక్ష ప్రయాణం వరకు ఎవరైనా రిస్క్ తీసుకున్నప్పుడు మాత్రమే అద్భుతాలు జరిగాయని ప్రపంచ చరిత్ర చెబుతోందన్నారు. ప్రభుత్వం ఇకపై కేవలం నియంత్రణదారుగా కాకుండా, రిస్క్‌ను పంచుకునే ఉత్ప్రేరకంగా, ప్రజల కోసం ప్రతిఫలాన్ని పొందే భాగస్వామిగా మారడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఉత్పాదకత పెరిగితే ఆటోమేషన్ వల్ల ఉద్యోగాలు పోతాయన్న భయాన్ని ఎలా ఎదుర్కోవాలన్నది ఆలోచించాలన్నారు. ఏఐ, డీప్ టెక్ అంటే కేవలం సాఫ్ట్‌వేర్ రంగానికే పరిమితం కాకుండా, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోని రైతుల ఉత్పాదకతను పెంచే సమస్యలను పరిష్కరించేందుకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ చర్చా కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఎనలైటికల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసన్న తంత్రి, యువ పారిశ్రామికవేత్త పరశురాం, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా 'నెట్ జీరో' స్టాల్

**హరిత ఇంధన నమూనాలను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి, డీజీపీ**

**పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ పనితీరు పట్ల సందర్శకుల ఆసక్తి**

**ఉత్సాహంగా సాగిన క్విజ్ కార్యక్రమం**



**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 9 (మనసులో మాట):**

ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ ఎక్స్‌పోలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో హరిత ఇంధన ఉత్పత్తి లక్ష్యంగా ఏర్పాటు చేసిన 'నెట్ జీరో' స్టాల్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ప్రదర్శన సదస్సులోనే ప్రత్యేక ఆకర్షణగా నిలిచి సందర్శకుల ఆదరణ చూరగొంటోంది.

ఈ స్టాల్‌లో విద్యుత్ వాహనాలు, వ్యర్థాల నుంచి విద్యుత్ తయారీ, పవన విద్యుత్తు, పంప్డ్ స్టోరేజ్ పవర్ జనరేషన్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థ, సౌర ఫలకాలతో విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ల నమూనాలను కొలువుదీర్చారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు, వివిధ కళాశాలల విద్యార్థులు ఈ స్టాల్‌ను సందర్శించి నమూనాలను ఆసక్తిగా తిలకించారు. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పనిచేసే విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపేలా ఈ నమూనాలను తీర్చిదిద్దారు. ఇందులో పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ పనితీరుకు సంబంధించి ఏర్పాటు చేసిన రియల్ టైం ప్రదర్శన సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది.

పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా 'నెట్ జీరో క్విజ్' సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. సందర్శకులు ఎంతో ఉత్సాహంగా ఈ క్విజ్‌లో పాల్గొని నెట్ జీరో సర్టిఫికెట్లను అందుకున్నారు. ఉప ముఖ్యమంత్రి, డీజీపీ సైతం ఈ క్విజ్‌లో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ, రెడ్కో వీసీ అండ్ ఎండీ అనిలా, టీజీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్లు, ఇతర విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొని సందర్శకులకు ఆయా నమూనాల పనితీరు రించి వివరించారు.

# గ్లోబల్ సమ్మిట్‌లో నేడు విద్యార్థులకు అనుమతి

**ఎంపిక చేసిన పాఠశాలల వారికే ప్రవేశం**

**మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు అవకాశం**

**గురుకుల విద్యార్థులను ఎంపిక చేసిన విద్యాశాఖ డైరెక్టర్**

**మిగిలిన వారి అనుమతిపై రేపు స్పష్టత**




**హైదరాబాద్, డిసెంబర్ 09 (సమయం న్యూస్):**

హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వేదికగా అట్టహాసంగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు బుధవారం నాడు కేవలం ఎంపిక చేసిన పాఠశాలల విద్యార్థులకు మాత్రమే అనుమతి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ఆవిష్కరణల స్టాళ్లను సందర్శించడానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకుల ద్వారా ప్రత్యేకంగా ఎంపిక చేయబడిన కొన్ని గురుకుల పాఠశాలల విద్యార్థులను మాత్రమే అనుమతించనున్నారు. ఈ విద్యార్థులకు బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు మాత్రమే ప్రవేశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. రద్దీని నియంత్రించడం, విద్యార్థులకు ఆవిష్కరణలపై పూర్తి అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గురువారం నుంచి మిగిలిన రోజుల్లో సాధారణ పౌరులు లేదా ఇతర పాఠశాలల వారికి ప్రవేశం ఉంటుందా లేదా అనే విషయమై బుధవారం నాడు స్పష్టమైన ప్రకటన విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. అంతవరకూ ఇతరులెవరూ సమ్మిట్ వద్దకు రావొద్దని పరోక్షంగా సూచించారు.

# హైదరాబాద్ రోడ్లపైకి ఎలక్ట్రిక్ బస్సులు

**కాలుష్య నివారణే లక్ష్యంగా ఆర్టీసీ చర్యలు**

**రాణిగంజ్ డిపోలో ప్రారంభించనున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు**




**హైదరాబాద్, డిసెంబర్ 09 (సమయం న్యూస్):**

హైదరాబాద్ మహానగర రోడ్లపైకి బుధవారం అరవై ఐదు కొత్త ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు తీయనున్నాయి. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ఆర్టీసీ ఈ పర్యావరణ హిత బస్సులను అందుబాటులోకి తెస్తోంది. రాణిగంజ్ డిపో వేదికగా ఉదయం పది గంటలకు ఈ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై బస్సులను జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈవీట్రాన్స్ సంస్థ నిర్వహణలో ఈ బస్సులు సేవలందించనున్నాయి. ఇప్పటికే నగరంలోని పలు మార్గాల్లో ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా, ప్రయాణికుల నుంచి వస్తున్న ఆదరణ, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా వీటి సంఖ్యను మరింత పెంచుతున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఎలక్ట్రానిక్స్ రంగంలో విప్లవాత్మక మార్పులు

**తెలంగాణకు భారీ పెట్టుబడి**

**రూ.2,500 కోట్లత అక్షత్ గ్రీన్ టెక్ ఒప్పందం**

**ఇండియా ఎలక్ట్రానిక్స్ మిషన్‌లో రాష్ట్రం కీలక పాత్ర**



**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 09 (మనసులో మాట):**

భారతదేశ ఎలక్ట్రానిక్స్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో చేపట్టిన ఇండియా ఎలక్ట్రానిక్స్ మిషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తెలంగాణ రాష్ట్రం కీలక పాత్ర పోషిస్తోంది. ఇందులో భాగంగా లండన్ మరియు తెలంగాణ మూలాలు ఉన్న కైలాస్ కుటుంబం నేతృత్వంలోని అక్షత్ గ్రీన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్ ఏర్పాటు కోసం సోమవారం ప్రభుత్వంతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ ఒప్పందం ద్వారా అక్షత్ గ్రీన్ టెక్ సంస్థ తెలంగాణలో తమ కార్యకలాపాలను ప్రారంభిస్తూ సుమారు రెండు వేల ఐదు వందల కోట్ల రూపాయల భారీ పెట్టుబడిని పెట్టనుంది. భారతదేశ ఎలక్ట్రానిక్స్ మరియు కాంపోనెంట్ తయారీ పథకం నిబంధనలకు అనుగుణంగా ఈ మొత్తాన్ని దశలవారీగా వెచ్చించనున్నారు. ఈ సంస్థ ప్రధానంగా ఎలక్ట్రానిక్ విడిభాగాల తయారీపై దృష్టి సారించనుంది. ముఖ్యంగా మల్టీలేయర్ పీసీబీలు, కాపర్ క్లాడ్ లామినేట్లు, సెన్సార్లు, యాంటెనాలు, ట్రాన్స్‌డ్యూసర్లు వంటి అధునాతన ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయనున్నారు. ఈ భారీ పెట్టుబడితో రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ తయారీ పరిశ్రమ మరింత బలోపేతం అవుతుందని, తద్వారా రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్ట్ రాకతో రాష్ట్రంలో హై ఎండ్ ఎలక్ట్రానిక్ విడిభాగాల తయారీలో ఒక కొత్త శకానికి నాంది పలకనుందని అధికారులు తెలిపారు.

# మీడియా సెంటర్‌ను సందర్శించిన డీజీపీ

**ఏర్పాట్లపై ప్రశంసలు**

**విలేకరులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించిన శివధర్ రెడ్డి**

**సమాచార శాఖ అధికారుల పనితీరుకు అభినందన**



**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 09 (మనసులో మాట):**

ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సందర్శించారు. సదస్సు విశేషాలను ఎప్పటికప్పుడు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేస్తున్న పాత్రికేయుల కోసం అక్కడ కల్పించిన సదుపాయాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మీడియా సెంటర్‌లో విలేకరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించారు. వార్తా కథనాలను వేగంగా పంపించడానికి వీలుగా కంప్యూటర్లు, స్కానర్లు, జిరాక్స్ యంత్రాలు, వైఫై వంటి సాంకేతిక సదుపాయాలను అధికారులు అందుబాటులో ఉంచారు. సదస్సు వివరాలను అందించేందుకు చేసిన ఈ ఏర్పాట్ల గురించి సమాచార శాఖ అధికారులు డీజీపీకి సవివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా డీజీపీ అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులతో కాసేపు ముచ్చటించి, వారికి కల్పించిన సౌకర్యాల గురించి ఆరా తీశారు. మీడియా సెంటర్ నిర్వహణ, అక్కడ చేసిన ఏర్పాట్లు బాగున్నాయని డీజీపీ సంతృప్తి వ్యక్తం చేస్తూ సమాచార శాఖ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

# చెరువుల పునరుద్ధరణ అద్భుతం

**హైడ్రా పనితీరుపై ప్రశంసల జల్లు**

**గ్లోబల్ సమ్మిట్‌లో కమిషనర్ రంగనాథ్‌తో పర్యావరణవేత్తల చర్చ**

**ఆక్రమణలు తొలగించి సుందరంగా మార్చారన్న వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్**



**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 09 (మనసులో మాట):**

ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌లో హైడ్రా పనితీరు, చేపడుతున్న చర్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు, పర్యావరణవేత్తలు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కలిసి సంస్థ చేపడుతున్న కార్యకలాపాలపై ఆసక్తిగా ఆరా తీశారు. ముఖ్యంగా చెరువుల పునరుద్ధరణ, వర్షాకాలంలో వరదలను నివారించేందుకు తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వేగంగా జరుగుతున్న నగరీకరణలో చెరువులు మురికి కూపాలుగా మారుతున్నాయని, అలాంటి వాటిని బాగుచేసి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పడం శుభపరిణామమని పలువురు పర్యావరణవేత్తలు కొనియాడారు. జీవ వైవిధ్యాన్ని పెంపొందించడంలో హైడ్రా చర్యలు ఎంతో దోహదం చేస్తాయని అభినందించారు. చెరువులతో పాటు వాటికి అనుసంధానంగా ఉండే కాలువలను రక్షించుకుంటే వరద ముప్పును చాలా వరకు తప్పించుకోవచ్చని, ఈ దిశగా హైడ్రా పనితీరు అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ప్రముఖ పర్యావరణవేత్త, వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ హైడ్రా పనితీరుపై ప్రశంసల జల్లు కురిపించారు. తాను పాతబస్తీలోని బమ్రుక్‌నుద్దౌలా, అంబర్‌పేటలోని బతుకమ్మకుంట చెరువులను స్వయంగా సందర్శించినట్లు ఆయన తెలిపారు. పూర్తిగా ఆక్రమణలకు గురైన బతుకమ్మకుంటను, బమ్రుక్‌నుద్దౌలా చెరువును కబ్జాల నుంచి విముక్తి చేసి అభివృద్ధి చేసిన తీరు అత్యంత అభినందనీయమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే ఈ చెరువులను అభివృద్ధి చేసి ఆ ప్రాంత రూపురేఖలను మార్చేశారని రాజేంద్ర సింగ్ కితాబిచ్చారు. సమ్మిట్ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పలు స్టాళ్లను సందర్శించి, హైడ్రా కార్యకలాపాలకు అవసరమయ్యే అత్యాధునిక సాంకేతికత గురించి ఆరా తీశారు.

# ఆర్థిక వ్యవస్థకు 'పీపీపీ' కీలకం

- ఔటర్, ఎయిర్‌పోర్ట్, మెట్రో విజయాలే ఇందుకు నిదర్శనం
- పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామం
- ఇన్వెస్టర్లే మా కుటుంబ సభ్యులు
- గ్లోబల్ సమ్మిట్ వేదికగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు



**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 09 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకున్న మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలంటే ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) అనివార్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా మంగళవారం 'ఇన్నోవేటివ్ పీపీపీస్ – హార్నెసింగ్ ప్రైవేట్ క్యాపిటల్ టువార్డ్స్ పబ్లిక్ గూడ్స్' అనే అంశంపై జరిగిన చర్చా గోష్ఠిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విజన్ రెండు వేల నలభై ఏడు లక్ష్యసాధనలో పీపీపీ విధానం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఉద్ఘాటించారు. ప్రస్తుతం మన రాష్ట్ర స్థూల ఉత్పత్తి, పెట్టుబడి రేటును పరిగణనలోకి తీసుకుంటే ఏటా డెబ్బై నుంచి డెబ్బై ఐదు బిలియన్ డాలర్లు వస్తున్నప్పటికీ, నేటికీ ముప్పై బిలియన్ డాలర్ల పెట్టుబడి లోటు ఉందని, ఈ వ్యత్యాసం వేగంగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) పరిమితులు, ఎఫ్‌ఆర్‌బీఎం ఆంక్షలు, దేశీయ పొదుపు తగ్గడం వంటి కారణాల వల్ల ప్రభుత్వ నిధులు మాత్రమే సరిపోవని, ఈ లోటును పూడ్చేందుకు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యమే ఉత్తమ మార్గమని ఆయన విశ్లేషించారు.

గతంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో సాధించిన విజయాలను భట్టి విక్రమార్క ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇరవై ఏళ్ల క్రితం హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలతో సతమతమయ్యే పరిస్థితులు ఉండేవని, అప్పుడు దూరదృష్టితో పీపీపీ విధానంలో నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు నగర ముఖచిత్రాన్నే మార్చివేసిందని తెలిపారు. అది కేవలం రహదారిగానే కాకుండా ఫార్మా, ఐటీ హబ్‌లతో కూడిన ఆర్థిక కారిడార్‌గా మారిందని వివరించారు. అలాగే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైలు ప్రాజెక్టులు కూడా ఈ విధానం ద్వారానే విజయవంతమయ్యాయని, ఇవి ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. చిలీ, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా వంటి దేశాల్లో పీపీపీ విధానం ద్వారా సాధించిన అద్భుత ఫలితాలను ఆయన ఉదహరించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కోర్ అర్బన్ (క్యూల్), పెరి–అర్బన్ (ప్యూర్), రూరల్ అగ్రి (రేర్) జోన్ల అభివృద్ధికి ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం ఇంధనంగా మారుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. రవాణా, పట్టణ మొబిలిటీ, హరిత ఇంధనం, లాజిస్టిక్స్, డిజిటల్ మౌలిక వసతులు, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. ముఖ్యంగా ఐదు వందల గిగావాట్ల హరిత ఇంధన లక్ష్యాన్ని చేరుకోవడానికి సోలార్ పార్కులు, హైబ్రిడ్ జోన్ల ఏర్పాటులో ప్రైవేట్ సంస్థలు భాగస్వాములు కావాలని కోరారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు స్వర్గధామమని, ఇక్కడ శాంతిభద్రతలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, స్నేహపూర్వక ప్రభుత్వం ఉన్నాయని తెలిపారు. పెట్టుబడిదారులను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తామని, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

# లైఫ్ సైన్సెస్‌లో 63 వేల కోట్ల పెట్టుబడులు

- ప్రపంచ ఫార్మా దిగ్గజాలకు తెలంగాణే అడ్డా
- అంతర్జాతీయ స్థాయి లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీకి ప్రణాళిక
- గ్లోబల్ సమ్మిట్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి



**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 09 (మనసులో మాట):**

తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల విధానాల వల్ల గడిచిన రెండేళ్ల కాలంలోనే ఒక్క లైఫ్ సైన్సెస్ రంగంలో ఏకంగా అరవై మూడు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా మంగళవారం నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ప్రపంచ వ్యాక్సిన్ల కేంద్రంగా అవతరించిందని, కరోనా కష్టకాలంలో ప్రపంచం మొత్తానికి తాము అండగా నిలిచామని మంత్రి గుర్తుచేశారు.

రాష్ట్రంలో ప్రస్తుతం వంద బిలియన్ డాలర్ల విలువైన రెండు వేల ఫార్మా కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని, ప్రపంచంలోని పది అతిపెద్ద ఫార్మా దిగ్గజ కంపెనీలలో ఎనిమిది సంస్థలు తెలంగాణలోనే ఉండటం రాష్ట్ర ఖ్యాతికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. గత ముప్పై ఏళ్లుగా పాత ప్రభుత్వాలు అమలు చేసిన మంచి విధానాలను కొనసాగిస్తూనే, పారిశ్రామిక రంగానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల భాగస్వామ్యంతో నిపుణులైన మానవ వనరులను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ స్థాయి లైఫ్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

ఇప్పటికే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని కూడా పరిశ్రమల సహకారంతోనే ఏర్పాటు చేశామని, ఇందులో డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ రెండు బ్యాచ్‌ల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించిందని వివరించారు. భవిష్యత్తులో పరిశ్రమలకు విద్యుత్ కొరత అనే సమస్యే తలెత్తకుండా ఉండేందుకు తమ ప్రభుత్వం నూతన గ్రీన్ ఎనర్జీ విధానాన్ని రూపొందించిందని, దీని ద్వారా నిరంతర విద్యుత్ సరఫరాకు ఢోకా ఉండదని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# చలి పంజా

**గణనీయంగా పెరిగిన చలి తీవ్రత**

**హైదరాబాద్,డిసెంబర్ 9:** తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3–4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దాదాపు అన్ని జిల్లాల్లో కనిష‘ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై దృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష‘ ఉష్ణోగ్రత సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, రంగారెడ్డి ఉన్నాయి.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని, వేడి వేడి భోజనం చేయాలని తెలిపారు.









# ముగింపు వేడుకల్లో ఆకట్టుకున్న డ్రోన్ షో

**ఫ్యూచర్ సిటీ, డిసెంబర్ 09 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైజింగ్ గ్లోబల్ సమిట్ ముగింపు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భారీ డ్రోన్ షో అందరిని ఆకట్టుకుంది. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలను వివరించే థీమ్‌లతో డ్రోన్ షో ఏర్పాటు చేశారు. గిన్నిస్ బుక్ రికార్డు సాధించేలా 3 వేల డ్రోన్‌లతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. గతంలో అబుదాబిలో డ్రోన్ల ప్రదర్శనను మించి దీనిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గిన్నిస్ వరల్డ్ రికార్డు సభ్యులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ధృవపత్రాన్ని అందజేశారు. ఈ సమ్మిట్ 2025 ముగింపు వేడుకల్లో భారీగా బాణసంచా కాల్చారు. ఈ వెలుగుల్లో గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణం ప్రత్యేక శోభను సంతరించుకుంది






# నీవల్లే తండ్రి పరువు పోయింది

- కేటీఆర్ నుంచి పార్టీ లాక్కోవాలని కుట్ర
- కేంద్రం దృష్టి పెడితే మీ అక్రమాలు బయటపడతాయి
- కేవితపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే మాధవరం



**కూకట్‌పల్లి, డిసెంబర్ 09 (మనసులో మాట):**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇటీవల పర్యటించిన కల్వకుంట్ల కవిత తనపై చేసిన ఆరోపణలపై స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కవిత దంపతులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కవిత తనపై చేసిన విమర్శలను తిప్పికొడుతూ, ఇంకోసారి పిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నీలాంటి వాళ్లను తాను ఎంతోమందిని చూశానని, తనను చూసి ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. కవిత, ఆమె భర్త వ్యవహారాలు అన్నీ తనకు తెలుసని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారిస్తే వారి అక్రమాలు, అక్రమ సంపాదన చిట్టా మొత్తం బయటపడుతుందని వ్యాఖ్యానించారు. అవినీతి, అక్రమాల గురించి కవిత మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.

మహాత్ముడిలాంటి మంచి పేరున్న తండ్రి పరువును, ప్రతిష్టను కవిత నాశనం చేశారని కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె వల్లనే పార్టీకి, కుటుంబానికి తీరని నష్టం వాటిల్లిందని దుయ్యబట్టారు. హైదరాబాద్ మహానగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ మంత్రి కేటీఆర్‌పై విమర్శలు చేయడం సరికాదన్నారు. పార్టీలో సీనియర్ నాయకుడైన హరీష్ రావును బయటకు పంపి, కేటీఆర్ చేతిలో ఉన్న పార్టీ పగ్గాలను లాక్కోవడానికి కవిత కుట్రలు పన్నుతున్నారని, ఈ విషయం అందరికీ తెలుసని సంచలన ఆరోపణలు చేశారు. తనపై చేసిన నిరాధార ఆరోపణలను వెనక్కి తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కవితను హెచ్చరించారు.

# మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

**పోలింగ్ సరళిపై నిఘా ఉంచాలి.. నిబంధనలు తప్పకుండా పాటించాలి**

**అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

**విధుల్లో అంకితభావం ముఖ్యం: సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి**




**సంగారెడ్డి, డిసెంబర్ 09 (మనసులో మాట):**

గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమని, ఓటింగ్ కు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్ లో మైక్రో అబ్జర్వర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డితో కలిసి అదనపు కలెక్టర్ హాజరై దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా, పోలింగ్ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆయన హితవు పలికారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించిన పోలింగ్ కేంద్రాలపై అబ్జర్వర్లు పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు.

పోలింగ్ కు ముందు రోజు ఉదయమే డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకొని, సిబ్బందికి సామాగ్రి సక్రమంగా అందిందా లేదా అన్నది సరిచూసుకోవాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసే కేంద్రాలకు వెళ్లాలని చంద్రశేఖర్ సూచించారు. పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది పనితీరును గమనిస్తూ, ఓటింగ్ గోప్యతను కాపాడేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ కేంద్రం లోపల, బయట జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ముఖ్యంగా సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు పూర్తి అంకితభావం, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు ఉన్నవారు, ఎన్నికల విధుల్లో ఉన్నవారు మినహా ఇతరులెవరినీ పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అన్ని అంశాలను ఆకళింపు చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో జడ్పీ సీఈవో, ఇంచార్జి డీపీవో జానకి రెడ్డి, నోడల్ అధికారి రామాచారి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.



# తొలి విడత పంచాయతీ పోరు

**నేటి సాయంత్రంతో ముగియనున్న ప్రచారం**

**ఐదు మండలాల్లో అమల్లోకి రానున్న నిషేధాజ్ఞలు**

**పోలింగ్ ముగిసే వరకు మద్యం దుకాణాలు బంద్**

**పదకొండున పోలింగ్.. అదే రోజు ఫలితాల వెల్లడి**

**కరీంనగర్, డిసెంబర్ 09 (మనసులో మాట):**

కరీంనగర్ జిల్లాలో ఈనెల పదకొండున గురువారం జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రచార పర్వానికి నేటితో తెరపడనుంది. ఎన్నికల నియమావళి ప్రకారం నేటి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని నిర్వహించుకోవాలని, ఆ తర్వాత బహిరంగ ప్రచారానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని అధికారులు స్పష్టం చేశారు. జిల్లాలోని చొప్పదండి, గంగాధర, రామడుగు, కరీంనగర్ రూరల్ మరియు కొత్తపల్లి మండలాల పరిధిలో ఈ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు.

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించేందుకు వీలుగా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈ ఐదు మండలాల్లో సోమవారం సాయంత్రం ఐదు గంటల నుంచే నిషేధాజ్ఞలు అమల్లోకి వచ్చాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. అలాగే శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నేటి సాయంత్రం ఆరు గంటల నుంచి పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ మండలాల పరిధిలోని అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

డిసెంబర్ పదకొండు గురువారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ ముగిసిన వెంటనే అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికార యంత్రాంగం వెల్లడించింది.

# సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు వార్తలను నమ్మవద్దు

**ఎన్నికల విధుల్లో అప్రమత్తత అవసరం**

**ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు**

**పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా సమీక్ష**




**వికారాబాద్, డిసెంబర్ 09 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లాలో జరగనున్న మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణ, పోలీసుల సన్నద్ధతపై జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని పోలీస్ అధికారులందరితో దృశ్య మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా ఆమె మాట్లాడారు. ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద, వాటి పరిసర ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బందిని మోహరించాలని ఎస్పీ సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం పంపిణీ వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వాహన తనిఖీలను, సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద నిఘాను, సున్నితమైన ప్రాంతాల్లో గస్తీని ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే తప్పుడు వార్తల పట్ల, ప్రజలను తప్పుదోవ పట్టించే సమాచారం పట్ల పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. అటువంటి వార్తల వ్యాప్తిని అరికట్టడానికి సకాలంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పోలింగ్ రోజున ఓటర్లు తమ ప్రజాస్వామ్య హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా వాతావరణం కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, విధుల్లో ఉన్న సిబ్బందికి తమ బాధ్యతలను, చేయకూడని పనులను వివరిస్తూ దిశానిర్దేశం చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు అంకితభావం, సామర్థ్యం, ధైర్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, డీసీఆర్బీ, డీటీసీ డీఎస్పీలు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ, జిల్లాలోని ఇతర ఉప విభాగాల డీఎస్పీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ అప్రమత్తత అవసరం

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**విస్తృత తనిఖీలు చేపట్టాలి**

**ప్రలోభాలకు అడ్డుకట్ట వేయాలి**

**అధికారులకు ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశం**



**జనగామ, డిసెంబర్ 09 (మనసులో మాట):**

ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించడంలో ఫ్లయింగ్ స్క్వాడ్ (ఎఫ్ఎస్టీ), స్టాటిక్ సర్వైలెన్స్ (ఎస్ఎస్టీ) బృందాల పాత్ర ఎంతో కీలకమని ఎన్నికల సాధారణ పరిశీలకులు రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై తనిఖీ బృందాలు, తహసీల్దార్లతో వారు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం వంటి వాటిని పంపిణీ చేయకుండా అధికారులు పోలింగ్ ముగిసే వరకు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేపట్టినప్పుడే ఎన్నికల ప్రవర్తనా నియమావళి సజావుగా అమలవుతుందని తెలిపారు.

ఎక్కడా ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా, ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా ఈ రోజు, రేపు అత్యంత అప్రమత్తంగా ఉంటూ నిఘా పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రచార సమయం ముగియగానే ఎక్కడా సమావేశాలు జరగకుండా చూడాలని, ఎన్నికల నిబంధనలపై గ్రామ పంచాయతీల్లో దండోరా వేయించి ప్రజలకు అవగాహన కల్పాలని కలెక్టర్ సూచించారు. ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తయ్యే వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. బెదిరింపులు, మద్యం పంపిణీ, పరిమితికి మించి డబ్బు ఖర్చు చేయడం, సంఘ విద్రోహ చర్యలు వంటి అంశాలపై ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా నిబంధనల అతిక్రమణ జరిగినట్లు సమాచారం అందగానే తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమావేశం అనంతరం ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్, డీసీపీలు రఘునాథపల్లి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. అక్కడ చేసిన ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఏసీపీ పండరి చేతన్, ఎన్నికల కోడ్ నోడల్ అధికారి విక్రమ్, తహసీల్దార్లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో పంచాయతీ పోరు

**ప్రతి క్షణం అప్రమత్తం**

**ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు నిఘా తప్పదు**

**సిబ్బందికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశం**

**హన్మకొండ, డిసెంబర్ 09 (మనసులో మాట):**

మొదటి విడత పంచాయతీ ఎన్నికలను పటిష్టమైన బందోబస్తు మధ్య ప్రశాంతంగా, సజావుగా నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల సన్నద్ధతలో భాగంగా మంగళవారం ఆయన పోలీస్ అధికారులతో ప్రత్యేక వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలి విడత ఎన్నికలు జరగనున్న పోలీస్ స్టేషన్ల అధికారులతో ఆయన ముఖాముఖిగా మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు ముందు, పోలింగ్ రోజున, మరియు ఓట్ల లెక్కింపు సమయంలో చేపట్టాల్సిన బందోబస్తు చర్యలపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాల వద్ద, పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది నియామకం, భద్రతా ఏర్పాట్లపై పలు కీలక సూచనలు చేశారు.

ఎన్నికలను విజయవంతం చేయడానికి ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద లేదా ఇతర ప్రాంతాల్లో జనం గుంపులుగా ఉండకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రంలోకి ఓటర్లు రావడానికి, వెళ్లడానికి వేర్వేరు మార్గాలు కాకుండా కేవలం ఒకే మార్గం ఉండేలా చూసుకోవాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి అదనపు బలగాలను రప్పించుకోవాలని సూచించారు. పోలింగ్ సమయం ముగిసిన వెంటనే కేంద్రంలోకి ఎవరినీ అనుమతించకూడదని, అప్పటికే వరుసలో ఉన్న ఓటర్లను మాత్రమే ఓటు వేసేందుకు అనుమతించాలని స్పష్టం చేశారు. పోలింగ్ పరిసరాల్లో ఎలాంటి ప్రచారం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ముఖ్యంగా ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని కమిషనర్ ఆదేశించారు. ఫలితాల వెల్లడి, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక ప్రక్రియ పూర్తిగా ముగిసే వరకు పటిష్టమైన బందోబస్తు కొనసాగించాల్సిందేనని తేల్చిచెప్పారు. అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ వీడియో సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

# పోలింగ్ విధుల్లో పారదర్శకత తప్పనిసరి

**నిబంధనల ప్రకారమే నడుచుకోవాలి - సొంత నిర్ణయాలకు తావు లేదు**

**కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

**ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై దిశానిర్దేశం**



**నిజామాబాద్, డిసెంబర్ 09 (మనసులో మాట):**

గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ విధులను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. రెండో విడత ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులకు శనివారం నిజామాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆయన హాజరై ఎన్నికల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ప్రతి అధికారి క్షుణ్ణంగా చదివి అవగాహన పెంచుకోవాలని, విధుల్లో ఏ చిన్న పొరపాటుకు కూడా తావివ్వకూడదని స్పష్టం చేశారు.

సమయపాలన పాటిస్తూ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు చేరుకుని, చెక్ లిస్టు ప్రకారం బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రిని సరిచూసుకోవాలని, అనంతరం పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ గోప్యతకు నూటికి నూరు శాతం ప్రాధాన్యత ఇవ్వాలని, సీటింగ్ ఏర్పాట్లు నిబంధనల ప్రకారం ఉండాలని తెలిపారు. ఓటు వేయడానికి వచ్చే వారు ఓటరు గుర్తింపు కార్డు లేదా ఆధార్ కార్డుతో పాటు ఎన్నికల సంఘం అనుమతించిన పద్దెనిమిది రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించవచ్చని వివరించారు. బ్యాలెట్ పత్రం తీసుకున్న ఓటరు దానిని కచ్చితంగా బాక్సులో వేసేలా నిశితంగా పరిశీలించాలని, ఒక్క పత్రం కూడా బయటకు వెళ్లకూడదని హెచ్చరించారు.

పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లను అనుమతించవద్దని, స్టేజ్ టు అధికారులు మినహా ఇతరుల వద్ద ఫోన్లు ఉండకూడదని, వాటిని భద్రపరచడానికి బయట కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనలను యథాతథంగా అమలు చేయాలే తప్ప సొంత నిర్ణయాలు తీసుకోవద్దని హితవు పలికారు. పోలింగ్ శాతం, ఓట్ల లెక్కింపు వివరాల ప్రకటనలో తొందరపాటు వద్దని, పక్కాగా నిర్ధారించుకున్న తర్వాతే వివరాలు వెల్లడించాలని సూచించారు. మరోవైపు డిచ్‌పల్లి మండల కేంద్రంలో జరిగిన శిక్షణ తరగతుల్లో ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక అధికారులు, రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం

**ప్రలోభాలకు లొంగవద్దు**

**కళాజాతతో చైతన్యం నింపిన సాంస్కృతిక సారథి కళాకారులు**

**గణపురం మండలంలో స్వీప్ కార్యక్రమం**

**భూపాలపల్లి, డిసెంబర్ 9 (మనసులో మాట):**

రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నడుం బిగించారు. జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ఆదేశాల మేరకు గణపురం మండలంలోని చెల్పూరు గ్రామంలో మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక కళాజాత ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆటాపాటలతో ప్రజలను ఆకట్టుకుంటూ ఓటు విశిష్టతను చాటిచెప్పారు.

ఎన్నికల సమయంలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, ఆశలకు లొంగకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కళాకారులు తమ ప్రదర్శన ద్వారా సందేశాన్ని అందించారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు వేసి ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. నిర్భయంగా, స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మైసా ఎర్రన్న, దుప్పటి రవి, ఎండి ఖలీల్ పాషా, కొండపర్తి స్వప్న, కంచర్ల శ్యామల, గడ్డం రజిత తదితరులు పాల్గొని ప్రజలను చైతన్యపరిచారు.

# సంగారెడ్డి కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

**ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ మాధురి**



**సంగారెడ్డి, డిసెంబర్ 9 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి ఘనంగా ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని ఆమె అధికారుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వికారాబాద్ లో..




**వికారాబాద్, డిసెంబర్ 09 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు: కార్యక్రమం సందర్భంగా సంఘం లక్ష్మీబాయి మరియు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రదర్శనలు చూపరులను, అధికారులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## మేడ్చల్ లో..



**మేడ్చల్ మల్కాజిగిరి, డిసెంబర్ 09 (మనసులో మాట):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఘనంగా ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని ఆమె అధికారుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, రెవెన్యూ డివిజనల్ అధికారులు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్‌లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆలపించిన గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వ ప్రజా పాలన, సంక్షేమ పథకాలపై వారు పాడిన పాటలు అక్కడి వారిని ఎంతగానో అలరించాయి.

## మంచిర్యాలలో..

**మంచిర్యాల, డిసెంబర్ 9 (మనసులో మాట):**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దం తెలంగాణ తల్లి అని, మన సంస్కృతిలో ఆడబిడ్డలకు విశిష్ట స్థానం ఉందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ ప్రాంతంలో ఉన్న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ రావు, ఇతర జిల్లా స్థాయి అధికారులతో కలిసి కలెక్టర్ ఈ విగ్రహాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ తెలంగాణ జీవన విధానంలో, కుటుంబ బంధాలలో ఆడబిడ్డకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, మహిళను ఇంటి దేవతగా గౌరవించుకోవడం మన ఆనవాయితీ అని తెలిపారు. కుమారులతో సమానంగా, ఇంకా చెప్పాలంటే ఒక మెట్టు ఎక్కువగా కూతుళ్లను అభిమానించే గొప్ప సంస్కృతి మనదని కొనియాడారు. తెలంగాణ సంస్కృతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, ఈ ఘనమైన వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తుచేశారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని కలెక్టర్ వివరించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వ్యాపార రంగంలో ప్రోత్సహిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటునందిస్తోందని తెలిపారు. మహిళను కుటుంబ పెద్దగా గుర్తిస్తూ రేషన్ కార్డులు ఇవ్వడం, గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక పథకాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు

- అప్రమత్తత, క్రమశిక్షణే ముఖ్యం
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఏఆర్, హెూం గార్డ్స్ సిబ్బందికి వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా దిశానిర్దేశం



**వికారాబాద్, డిసెంబర్ 9 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లాలో డిసెంబర్ 11, 2025న జరగనున్న మొదటి దశ ఎన్నికల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎన్నికల బందోబస్తు విధుల్లో పాల్గొనబోయే ఏఆర్, హెూం గార్డ్స్ సిబ్బందితో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా (ఐపీఎస్) ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిబ్బందికి విధి నిర్వహణపై పలు కీలక సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. బందోబస్తు విధులకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. కోడ్ పట్ల కఠినంగా ఉండాలి: ఎన్నికల కోడ్ నియమాలను ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కచ్చితంగా పాటించాలని ఎస్పీ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకూ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎలాంటి చిన్న పొరపాటుకూ తావివ్వకూడదని చెప్పారు. సమన్వయంతో ముందుకు సాగాలి: విధి నిర్వహణలో ఏవైనా అనుకోని సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే, వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. క్షేత్రస్థాయిలో వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవద్దని హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడం సమిష్టి బాధ్యత అని, సిబ్బంది అంతా పరస్పర సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: ఎన్నికల విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా, క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడినా ఉపేక్షించేది లేదని ఎస్పీ స్నేహ మెహ్రా తేల్చిచెప్పారు. అటువంటి వారిపై అత్యంత కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఆర్ఐ డేవిడ్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**కారు గుర్తు అభ్యర్థులను గెలిపించండి**

**సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**



**దౌల్తాబాద్, డిసెంబర్ 09 (మనసులో మాట):**

గ్రామాల సమగ్రాభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే పల్లెలు ప్రగతి బాట పట్టాయని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని దౌల్తాబాద్, యంకి, ఇండాపూర్ గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సోమవారం ఆయన పర్యటించారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఆయా గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు గ్రామాలకు అనేక అభివృద్ధి పథకాలు అందించారని గుర్తుచేశారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుబంధు, రైతుబీమా, ఎరువులు సకాలంలో అందించడమే కాకుండా, రైతులు పండించిన వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేసిందని వివరించారు. పల్లెప్రగతి ద్వారా గ్రామాల్లో పచ్చదనాన్ని పెంచామని, రోడ్లు, తాగునీటి వసతులు కల్పించి ప్రజల సమస్యలను పరిష్కరించామని తెలిపారు.

ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ అభివృద్ధిని కాంక్షించే తమ పార్టీ మద్దతుదారులను గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమని, ఆయనతోనే ఏలాంటి అభివృద్ధి అయినా సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి, సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని, మన గ్రామాభివృద్ధే మనకు ముఖ్యమని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే కఠిన చర్యలు

**11 మంది వైద్యులకు షోకాజ్ నోటీసులు**

**జోగిపేట ఆసుపత్రిలో కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ**

**విధులకు డుమ్మా కొట్టిన వారిపై ఆగ్రహం**

**ఆసుపత్రిలో సౌకర్యాలు, సేవలపై ఆరా**

**సంగారెడ్డి, డిసెంబర్ 09 (మనసులో మాట):**

ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య వైద్యాధికారులను హెచ్చరించారు. మంగళవారం ఆమె జోగిపేటలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సందర్శనలో భాగంగా కలెక్టర్ ముందుగా హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు విధులకు హాజరుకాకపోవడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గైర్హాజరైన వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు డిప్యూటేషన్‌పై ఉన్న వారి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విధులకు డుమ్మా కొట్టిన పదకొండు మంది వైద్యులకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఆసుపత్రిలోని ఓపీ, డయాలసిస్, ఐసీయూ తదితర విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, వైద్య పరికరాల పనితీరు, ఆసుపత్రిలో పారిశుధ్యం, మందుల నిల్వలపై ఆరా తీశారు. చికిత్స పొందుతున్న రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది స్నేహపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. విధుల్లో ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తేల్చిచెప్పారు.

# జనరల్ స్థానాల్లోనూ బీసీ అభ్యర్థులనే గెలిపించాలి

**రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పేలా ఐక్యమత్యం చాటాలి**

**ఓటు మనదే సీటు మనదే నినాదంతో ముందుకు సాగాలి**

**బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు**

**హైదరాబాద్, డిసెంబర్ 9 (సమయం న్యూస్):**

వెనుకబడిన వర్గాలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలంటే, ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించుకోవాలని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీలకు రాజకీయ అధికారం దక్కాలంటే బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో ఐక్యంగా ముందుకు సాగాలని, మన రాజకీయ చైతన్యాన్ని చాటి చెప్పాలని సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ తొమ్మిది ద్వారా రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు ఐదు వేల మూడు వందల ఎనభై సర్పంచ్ స్థానాలు దక్కేవని, కానీ జీవో నెంబర్ నలభై ఆరు ద్వారా రిజర్వేషన్లను పదిహేడు శాతానికి తగ్గించి తీరని అన్యాయం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల బీసీలకు దక్కాల్సిన మూడు వేల నాలుగు వందల రిజర్వుడ్ స్థానాలు జనరల్ ఖాతాలోకి వెళ్లాయని విమర్శించారు. జనరల్ స్థానాలంటే కేవలం అగ్రవర్ణాలవే అనే భ్రమలో ఉండొద్దని, అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఓట్లు కొనాలని చూస్తున్న వారి కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు. ఎంగిలి మెతుకుల కోసం ఆశపడి వజ్రాయుధం లాంటి ఓటును అమ్ముకుని మోసపోవద్దని, ఓటు మనదే సీటు మనదే అనే స్ఫూర్తితో పోరాడాలని హితవు పలికారు. గ్రామీణ ప్రాంతాల్లో తొంభై శాతం జనాభా ఉన్న బహుజనులు, కేవలం పది శాతం ఉన్న అగ్రవర్ణాల అభ్యర్థులకు ఓటు వేయకూడదని జాజుల సూచించారు. జనరల్ స్థానాల్లో బరిలో నిలిచిన బీసీ అభ్యర్థులకు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు కూడా అండగా నిలవాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల ద్వారా పల్లె నుంచి పట్నం వరకు బహుజన రాజ్యాధికారానికి బాటలు వేయాలని ఆయన రాష్ట్రంలోని బీసీ, బహుజన బిడ్డలకు విజ్ఞప్తి చేశారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలి

**తగ్గితే కఠిన చర్యలు తప్పవు -ప్రతి గర్భిణీకి ప్రసవ ప్రణాళిక సిద్ధం చేయాలి**

**ఆశా సూపర్ వైజర్ల సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ**



**పెద్దపల్లి, డిసెంబర్ 09 (మనసులో మాట):**

పభ్రుత్వ ఆసుపతుల్ర్లో పస్రవాల సంఖ్యను గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి వాణిశీ్ర స్పష్టం చేశారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఆశా నోడల్ సూపర్వైజర్లతో ఆమె నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పస్రవ సమయం దగ్గరపడుతున్న పత్రి గర్భిణీని తప్పనిసరిగా పర్యవేక్షించాలని సూచించారు. వారితో కలిసి పస్రవ పణ్రాళికను రూపొందించి, పభ్రుత్వ ఆసుపతుల్రైన రామగుండం పభ్రుత్వ ఆసుపతిర్, పెద్దపల్లి జిల్లా ఆసుపతిర్, సుల్తానాబాద్ మరియు మంథని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లోనే పస్రవం జరిగేలా అవగాహన కల్పించాలన్నారు. పభ్రుత్వ ఆసుపతుల్ర్లో పత్ర్యేక శిక్షణ పొందిన నర్సులు, గైనకాలజీ మరియు చిన్నపిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని పజ్రలకు వివరించాలని కోరారు. పభ్రుత్వ ఆసుపతుల్ర్లో పస్రవాల సంఖ్య తగ్గితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. క్షయ వ్యాధి లక్షణాలైన జ్వరం, బరువు తగ్గడం, మందులకు లొంగని దగ్గు ఉన్నవారికి వెంటనే తెమడ పరీక్షలు, అవసరమైన ఎక్స్ రే స్క్రీనింగ్ చేయించాలని ఆదేశించారు. అలాగే యాంటీబయోటిక్స్ వినియోగంపై పజ్రల్లో అవగాహన కల్పించాలని, అనవసరంగా మందులు వాడకూడదని, వైద్యులు సూచించిన మేరకు మందులను పూర్తి మోతాదులో వాడేలా చూడాలన్నారు. త్వరలో పార్రంభం కానున్న కుష్టు వ్యాధి గుర్తింపు కార్యకమ్రంలో భాగంగా పజ్రల్లో అవగాహన కల్పించి, బాధితులను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముప్పై ఏళ్లు పైబడిన వారందరికీ అసంకమ్రిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, వారి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. రక్తపోటు, మధుమేహం ఉన్నవారికి మందులు అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో పోగ్రాం అధికారులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ శీ్రరాములు, డాక్టర్ సుధాకర్ రెడ్డి, వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీ భవాని, పాల్గొన్నారు.



# శ్రీలంకతో భారత్ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్

## భారత మహిళల జట్టును ప్రకటించిన బీసీసీఐ
## కెప్టెన్‌గా వ్యవహరించనున్న హర్మన్‌ప్రీత్ కౌర్
## స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు

శ్రీలంక మహిళల జట్టుతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత మహిళల జట్టును బీసీసీఐ మంగళవారం (డిసెంబర్ 9) ప్రకటించింది. ఈ సిరీస్‌కు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. నవంబర్ 2న జరిగిన ప్రపంచ కప్ ఫైనల్‌ను గెలుచుకున్న భారత జట్టు అప్పటి నుంచి విరామం తీసుకుంది. కొంతమంది ఆటగాళ్ళు దేశీయ క్రికెట్‌లో చురుగ్గా ఉన్నప్పటికీ, చాలా మంది ఈ సమయాన్ని విశ్రాంతి తీసుకోవడానికి, తమను తాము రిఫ్రెష్ చేసుకోవడానికి ఉపయోగించుకున్నారు. ఇప్పుడు, శ్రీలంక జట్టు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారతదేశాన్ని సందర్శిస్తున్నందున జట్టు విరామం త్వరలో ముగుస్తుంది. ఇది ప్రపంచ కప్ తర్వాత టీమ్ ఇండియాకు మొదటి సిరీస్ అవుతుంది. ఈ జట్టులో వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమైన చాలా మంది క్రీడాకారిణులు కూడా ఉన్నారు. అయితే, అత్యంత ప్రముఖమైన పేరు స్మృతి మంధాన. మంధాన ఇటీవల తన వివాహాన్ని రద్దు చేసుకోవలసి వచ్చింది. నవంబర్ 23న పలాష్ ముచ్చల్‌ను వివాహం చేసుకోవాల్సి ఉంది. కానీ ఆ రోజు అది వాయిదా పడింది. ఆపై రెండు వారాల తర్వాత, మంధాన తన వివాహాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఫలితంగా, ఈ పెద్ద వ్యక్తిగత ఎదురుదెబ్బ తర్వాత మంధాన వెంటనే మైదానంలోకి తిరిగి వస్తుందా లేదా విరామం తీసుకుంటుందా అనే దానిపై దృష్టి కేంద్రీకరించబడింది. అయితే, టీం ఇండియా వైస్-కెప్టెన్ తాను తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేసింది. సిరీస్ వివరాలు: భారత్, శ్రీలంక మహిళల జట్ల మధ్య మొత్తం 5 టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్ డిసెంబర్ 21న ప్రారంభమై డిసెంబర్ 30న ముగుస్తుంది. వేదికలు: విశాఖపట్నం, తిరువనంతపురం వేదికలుగా మ్యాచ్‌లు జరగనున్నాయి. జట్టు ఎంపిక: ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో హర్మన్‌ప్రీత్, స్మృతి మంధానతో పాటు షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి కీలక క్రీడాకారిణులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా రిచా ఘోష్, జి. కమలిని ఎంపికయ్యారు. కొత్త ముఖాలుగా శ్రీ చరణి, వైష్ణవి శర్మ జట్టులో చోటు దక్కించుకున్నారు.

భారత మహిళల టీ20 జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, స్నేహ రాణా, హర్లీన్ డియోల్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్ ఠాకూర్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), శ్రీ చరణి, వైష్ణవి శర్మ.

# టీమిండియా కాంబినేషన్‌పై అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు



సౌతాఫ్రికాతో టీమిండియా బరిలోకి దిగే కాంబినేషన్‌పై అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీ20 ప్రపంచకప్ 2026 కావాల్సిన కాంబినేషన్‌ను ఈ సిరీస్‌తో సెట్ చేసుకోవాలని సూచించాడు. ఈ సిరీస్‌లో భారత్ విజయం సాధించాలంటే ఐదుగురి ఆటగాళ్లను తప్పకుండా తుది జట్టులో ఆడించాలని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. 'శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో సంజూ శాంసన్ మూడో స్థానంలో ఆడుతాడా? లేదా? అనేది సందేహంగా మారింది. ఫస్ట్ డౌన్‌లో సూర్య లేదా తిలక్ వర్మను ఆడించవచ్చు. సంజూను మూడో స్థానంలో ఆడించాలి. కానీ శుభ్‌మన్ గిల్ రాకతో అతనికి అవకాశాలు సన్నగిల్లాయి. గతంలో ఓపెనర్ కమ్ కీపర్‌గా రాణించి సత్తా చాటిన సంజూకు జట్టులో చోటు లేని పరిస్థితి నెలకొంది. ఓపెనర్‌గా స్పెషలిస్ట్ బ్యాటర్ అయిన గిల్ ఎంట్రీతో.. మిడిలార్డర్‌లో ఆడే వికెట్ కీపర్ కమ్ ఫినిషర్ భారత జట్టుకు అవసరం ఉంది. ఈ సిరీస్ భారత బ్యాటర్ల పాత్రపై మేనేజ్‌మెంట్ స్పష్టతతో ఉంటుందని ఆశిస్తున్నా. భారత బ్యాటింగ్ లైనప్‌కు తగ్గట్లుగానే సౌతాఫ్రికా ఆడనుంది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ గెలవగల సత్తా సౌతాఫ్రికాకు ఉందో లేదో ఈ సిరీస్‌తో తేలనుంది. అందుకే ఈ సిరీస్ కోసం నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. సౌతాఫ్రికా జట్టులో ప్రమాదకరమైన ఆటగాళ్లు ఎవరూ లేరు. కుల్దీప్, వరుణ్, బుమ్రా వంటి బౌలర్లు ఆ జట్టులో కనిపించడం లేదు. భారత్‌కు కూడా ఇది కీలకమైన సిరీస్. టీమ్‌కాంబినేషన్‌ను ఎంచుకోవాలి. ఇప్పటికే చాలా ప్రయోగాలు చేశారు. టీ20 జట్టులో స్థిరత్వం కీలకం. అర్ష్‌దీప్ సింగ్‌ను టీ20 జట్టులో కొనసాగిస్తారా? లేదా? అనేది కూడా తేల్చుకోవాలి. నా అభిప్రాయం ప్రకారం అతన్ని జట్టులో ఆడించాలి. వరుణ్, కుల్దీప్ యాదవ్ ఇద్దర్నీ ఆడించగలమో లేదో చూసుకోవాలి. మంచు ప్రభావం ఉంటే మూడో పేసర్‌ను తీసుకోవాలి. లేదంటే బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యాలు ఆడాలి. ఈ బౌలింగ్ దాడికి ప్రత్యర్థిని ఆలౌట్ చేయగల సామర్థ్యం ఉంది. ఈ బౌలర్లతో ఎంత స్కోర్‌నైనా కాపాడుకోవచ్చు. తొలి మ్యాచ్‌లో ఈ బౌలింగ్ లైనప్‌ను చూడాలని అనుకుంటున్నా. టీ20 ప్రపంచకప్ ముందు వరుణ్ చక్రవర్తి హిడెన్ టాలెంట్‌ను బయటపెట్టవద్దు. ప్రపంచకప్‌లోనే అతని అసలు అస్త్రాన్ని వాడాలి.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# భారత్ రికార్డు విజయం

## హార్దిక్ ఆల్‌రౌండ్ షో.. బౌలర్ల సమష్టి ప్రదర్శనతో సఫారీలు కుదేలు



కటక్ : సొంతగడ్డపై వచ్చే ఏడాది జరుగబోయే టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో ఉన్న భారత జట్టు.. మెగా టోర్నీ ప్రయాణాన్ని ఘనవిజయంతో ఆరంభించింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా మంగళవారం కటక్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా.. 101 పరుగుల భారీ తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తుచేసి సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. బ్యాట్‌తో టాపార్డర్ నిరాశపరిచినా 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' హార్దిక్ పాండ్యా (28 బంతుల్లో 59 నాటౌట్, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టాడు. అతడి మెరుపులతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత ఓవర్లలో 175/6 స్కోరు చేసింది. ఛేదనలో దక్షిణాఫ్రికా.. భారత బౌలర్ల సమష్టి ప్రదర్శనతో 12.3 ఓవర్లలో 74 రన్స్‌కే తోకముడిచింది. అర్ష్‌దీప్, బుమ్రా, వరుణ్, అక్షర్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇరుజట్ల మధ్య రెండో టీ20 ఈనెల 11న ముల్లాన్‌పూర్‌లో జరుగుతుంది.

### హార్దిక్ ధనాధన్

48/3. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ పవర్ ప్లేలో చేసిన స్కోరిది. టెస్టు, వన్డే సారథి శుభ్‌మన్ గిల్ (4), టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (12)తో పాటు స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ (17) తీవ్రంగా నిరాశపరిచారు. ఎంగిడి వరుస ఓవర్లలో షాకులివ్వడంతో టీమ్‌ఇండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఈ దశలో హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ (26), అక్షర్ (23) కలిసి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 30 రన్స్ జోడించినా వేగంగా ఆడలేకపోయారు. అయితే 12వ ఓవర్లో తిలక్ ఔట్ అవడంతో క్రీజులోకి వచ్చిన హార్దిక్.. ఆరంభం నుంచే సఫారీ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మహారాజ్ బౌలింగ్‌లో రెండు భారీ సిక్సర్లు బాదిన అతడు.. నోకియా బౌలింగ్‌లో రెండు బౌండరీలు కొట్టాడు. అక్షర్ నిష్క్రమించినా ఆఖర్లో దూబె (11), జితేశ్ శర్మ (10బి)తో కలిసి భారత్‌కు భారీ స్కోరునందించాడు. సిపమ్లా ఓవర్లో అతడు 18 పరుగులు రాబట్టగా నోకియా ఆఖరి ఓవర్లోనూ 12 రన్స్ వచ్చాయి.



### పెవిలియన్‌కు సఫారీల క్యూ

ఛేదనలో తొలి ఓవర్లోనే డికాక్ వికెట్ కోల్పోయిన సఫారీలు.. ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. అర్ష్‌దీప్ వరుస ఓవర్లలో డికాక్, స్టబ్స్‌ను ఔట్ చేసి సౌతాఫ్రికా వికెట్ల పతనాన్ని మొదలెట్టగా స్పిన్నర్లు అక్షర్ (2/7), వరుణ్ (2/19) రాకతో సఫారీ బ్యాటర్ల పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఆరో ఓవర్లో బంతినందుకున్న అక్షర్.. తొలి బంతికే సఫారీ సారథి మార్క్మ్ (14)ను బౌల్డ్ చేశాడు. మరుసటి ఓవర్లో మిల్లర్ (1)ను హార్దిక్ బోల్తా కొట్టించగా వరుణ్.. ఫెరీరా (5)ను పెవిలియన్‌కు పంపాడు. యాన్సెన్ (12)ను వరుణ్ పదో ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేయగా బుమ్రా ఒకే ఓవర్లో బ్రెవిస్ (22), మహారాజ్‌ను ఔట్ చేసి సఫారీల ఓటమిని ఖరారుచేశాడు. దూబె 13వ ఓవర్లో సిపమ్లా (2)ను ఔట్ చేసి లాంఛనాన్ని పూర్తిచేశాడు.

ఈ మ్యాచ్‌లో బ్రెవిస్ వికెట్ తీయడం ద్వారా టీ20ల్లో వంద వికెట్ల ఘనతను పూర్తిచేసిన బుమ్రా.. భారత్ తరఫున మూడు ఫార్మాట్లలోనూ 100 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు.

టీ20ల్లో దక్షిణాఫ్రికాకు ఇదే అత్యల్ప స్కోరు.

### సంక్షిప్త స్కోర్లు

భారత్: 20 ఓవర్లలో 175/6 (హార్దిక్ 59బి, తిలక్ 26, ఎంగిడి 3/31, సిపమ్లా 2/38)

దక్షిణాఫ్రికా: 12.3 ఓవర్లలో 74 ఆలౌట్ (బ్రెవిస్ 22, స్టబ్స్ 14, అక్షర్ 2/7, అర్ష్‌దీప్ 2/14)

# మీడియాపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా..!



హార్దిక్ పాండ్యా గర్ల్‌ఫ్రెండ్ అయిన మహికా శర్మ.. ముంబై లోని భద్ర నుంచి..మెట్లు దిగుతూ బయటకు వస్తుండగా అక్కడ ఉన్న ఫోటోగ్రాఫర్లు.. అసౌకర్యంగా వీడియోలు తీశారు. ఆ వీడియోలు చూసిన.. హార్దిక్ చాలా బాధపడ్డారు. తాను కెమెరాలకు అలవాటు పడిపోయానని..కానీ ఓ మహిళను అలా అసభ్యంగా చిత్రీకరించడం సరైంది కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై హార్దిక్ తన అభిప్రాయాన్ని ఇంస్టాగ్రామ్.. ద్వారా పంచుకున్నారు. ప్రజల్లో ఉన్నవారిని మీడియా ప్రశ్నించడం. .ఫోటోలు తీయడం సహజమే అని చెప్పారు. కానీ లైమ్‌లైట్ కోసం ఒక మహిళ గౌరవాన్ని దెబ్బతీయడం.. తాను అస్సలు ఒప్పుకోనని అన్నారు. ప్రతి మహిళకు గౌరవం.. వ్యక్తిగత స్పేస్.. ఉండాల్సిందేనని ఆయన గట్టిగా చెప్పారు. హార్దిక్..మహీకా ప్రేమను 2025 అక్టోబర్‌లో అధికారికంగా ప్రకటించారు. అంతకుముందే సోషల్ మీడియాలో వాళ్ల ట్రావెల్ ఫోటోలు, కామెంట్లు చూసి అభిమానులు అనుమానం వ్యక్తం చేశారు. తర్వాత హార్దిక్ తన పుట్టినరోజు ముందు బీచ్ ట్రిప్..పూజ ఫోటోలతో సంబంధాన్ని ఖరారు చేశారు. మహీకా శర్మ 24 ఏళ్ల.. యువ మోడల్. ఆమె యోగా ట్రైనర్‌గా కూడా పనిచేస్తోంది. ఫ్యాషన్ డిజైనర్లతో పని చేసింది. ఎకనామిక్స్, ఫైనాన్స్‌లో చదువుకుని డిగ్రీ కూడా పొందింది. వీరిద్దరి ప్రేమకు అభిమానులు సోషల్ మీడియాలో మంచి మద్దతు ఇస్తున్నారు. ఇటీవల మహీకా చేతికి పెద్ద ఉంగరం కనిపించడంతో నిశ్చితార్థం వార్తలు కూడా వినిపించాయి. అయితే తాను కేవలం ఆభరణాలు ఇష్టపడతానని ఆమె నవ్వుతూ ఆ వార్తలకు చెక్ పెట్టింది.

# ఐపీఎల్ వేలం కోసం ఎంపికైన 350 మంది ఆటగాళ్ళు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ ఎడిషన్ కోసం జరిగే మినీ వేలంలో మొత్తం 350 మంది ఆటగాళ్లను షార్ట్‌లిస్ట్ చేశారు. బీసీసీఐ వారి జాబితాను విడుదల చేసింది. ఇందులో 16 మంది క్యాప్డ్ భారతీయ ఆటగాళ్లు, 96 మంది క్యాప్డ్ విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. 224 మంది అన్‌క్యాప్డ్ భారతీయ ఆటగాళ్లు. 14 మంది అన్‌క్యాప్డ్ విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. మొదటి సెట్‌లో కామెరూన్ గ్రీన్, సర్ఫరాజ్ ఖాన్, డేవిడ్ మిల్లర్, పృథ్వీ షా వంటి పెద్ద ఆటగాళ్లు ఉంటారు. బేస్ ధరను పరిశీలిస్తే, మొత్తం 350 మంది ఆటగాళ్లు 8 వేర్వేరు కేటగిరీల్లో ఉన్నారు. అత్యధిక బేస్ ధర రూ. 2 కోట్లు, ఇందులో 40 మంది ఆటగాళ్లు ఉన్నారు. అత్యల్ప బేస్ ధర రూ. 30 లక్షలు, ఇందులో అత్యధికంగా 227 మంది ఆటగాళ్లు ఉన్నారు.ఐపీఎల్ 2026 వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరుగుతుంది. వేలం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతుంది.

# నాకు ప్రశాంతత అంటే అది కాదు!

## స్మృతి మంధాన ఆసక్తికర పోస్టు

టీమ్‌ఇండియా క్రికెటర్ స్మృతి మంధాన పెళ్లి రద్దు చేసుకున్న మరుసటిరోజే ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఈ పోస్టుకు ఆసక్తికరమైన క్యాప్షన్ రాసుకొచ్చింది. దీంతో ఈ క్యాప్షన్ అందర్నీ ఆకర్షిస్తోంది.పలాశ్ ముచ్చల్‌తో వెడ్డింగ్ క్యాన్సిల్ చేసుకుంటున్నట్లు అదివారం ప్రకటన చేసిన మంధాన, మరుసటి రోజే సోషల్ మీడియాలో పోస్టు షేర్ చేసింది. అయితే ఈ పోస్ట్ ప్రమోషన్‌కు సంబంధించింది. ఓ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్న ఆమె ఎండార్స్‌మెంట్‌కు సంబంధించిన వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్‌కు "నాకు ప్రశాంతత అంటే మౌనం కాదు, నియంత్రణ" అంటూ రాసుకొచ్చింది. దీంతో ఈ క్యాప్షన్ అందర్నీ ఆకర్షిస్తుంది. ఆమె లైఫ్‌లో ప్రస్తుత పరిస్థితిని ఉద్దేశించే ఇలా రాసిందంటూ ఫ్యాన్స్ అంటున్నారు. అలాగే జరిగింది మర్చిపోయి, ముందుకు సాగుతూ కెరీర్‌లో ఇంకెంతో సాధించాలంటూ కామెంట్ చేస్తున్నారు.అయితే మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్‌తో తన వివాహం రద్దు చేసుకున్నట్లు రీసెంట్‌గా మంధాన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేసింది. "గత కొన్ని వారాలుగా నా జీవితం చుట్టూ చాలా ఊహాగానాలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో నేను మాట్లాడటం ముఖ్యమని భావిస్తున్నా. నా గురించి అన్నీ గోప్యంగా ఉండాలని భావించే వ్యక్తిని నేను. కానీ, వివాహం రద్దయిందని స్పష్టం చేయాలనుకుంటున్నా. ఈ విషయాన్ని ఇక్కడితో ముగిస్తారని భావిస్తున్నా. రెండు కుటుంబాల గోప్యతను గౌరవించి ముందుకు సాగేందుకు స్పేస్ ఇవ్వాలని కోరుతున్నా. భారత్ తరఫున మరిన్ని మ్యాచ్‌లు ఆడి ట్రోఫీలు గెలిచేలా కృషి చేస్తా. మీ అందరి మద్దతుకు ధన్యవాదాలు. ముందుకు సాగవలసిన సమయం ఇది" అని మంధాన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో రాసుకొచ్చింది. "నేను జీవితంలో ముందుకు వెళ్లాలని నిశ్చయించుకున్నాను. ఆధారాల్లేని వదంతులను ఈజీగా నమ్మకూడదని కోరుతున్నా. ఇది నా జీవితంలో అత్యంత కష్టసమయం. ఆధారాల్లేని ఈ వదంతులు వ్యాప్తి చేసేముందు ముందు ఒక్కసారి ఆలోచించాలి. ఇలాంటి అంశాల్లో మన మాటలు అవతలి వ్యక్తిని బాధిస్తాయనే విషయాన్ని గుర్తించి అర్థం చేసుకోవాలి. నా ప్రతిష్టకు భంగం కలిగించే, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై మా లీగల్ టీమ్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. ఈ కష్ట సమయంలో నాకు అండగా నిలిచినవారికి ధన్యవాదాలు" అని పలాశ్ ముచ్చల్ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. కాగా, ఈ ఇద్దరి పెళ్లి గతనెల 23న జరగాల్సింది. కానీ, ఆ రోజు మంధాన తండ్రి శ్రీనివాస్ అనారోగ్యానికి గురవ్వడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత స్మృతిని కించపరుస్తూ పలాశ్ ఇంకో అమ్మాయితో చనువుగా చాటింగ్ చేశాడని ఆరోపిస్తూ కొన్ని స్క్రీన్ షాట్లు వైరల్ అయ్యాయి. దీనిపై ఇరు కుటుంబాలు స్పందించలేదు. అనంతరం తమ పెళ్లి రద్దు చేసుకున్నట్లు మంధాన- పలాశ్ వేర్వేరుగా ప్రకటన విడుదల చేశారు.



# కథతో వస్తే సినిమాతో వెళ్లొచ్చు





**పరిశ్రమకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తాం**
**ఫ్యూచర్ సిటీలో స్టూడియోల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం**
**ఇరవై నాలుగు విభాగాల్లో స్థానికులకు శిక్షణ ఇవ్వాలి**
**సినీ ప్రముఖులతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి**

తెలంగాణలో సినీ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేవలం కథతో వస్తే చాలు, సినిమాను పూర్తి చేసుకుని వెళ్లేలా అన్ని హంగులూ సమకూరుస్తామని ఆయన పరిశ్రమ వర్గాలకు భరోసా ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ వేదికగా మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు టాలీవుడ్, బాలీవుడ్ సినీ ప్రముఖులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొస్తే ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మానవ వనరులను తీర్చిదిద్దేందుకు ఫ్యూచర్ సిటీలో ఇప్పటికే స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. సినిమా రంగానికి సంబంధించిన ఇరవై నాలుగు విభాగాల్లో స్థానిక యువతకు ఈ యూనివర్సిటీ ద్వారా శిక్షణ ఇప్పించే అంశాన్ని పరిశీలించాలని ఆయన సినీ పెద్దలకు సూచించారు. దీనివల్ల పరిశ్రమకు నైపుణ్యం కలిగిన సిబ్బంది దొరకడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో సినీ రంగం విస్తరణకు, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సినిమాలు నిర్మించేందుకు తమ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటీమణులు జెనీలియా, అక్కినేని అమల తదితర సినీ ప్రముఖులు పాల్గొన్నారు.



## అఖండ 2 విడుదలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..



ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో అఖండ 2 ఒకటి. భారీ అంచనాల మధ్య రూపొందించిన ఈ సినిమా విడుదల కోసం నందమూరి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నందమూరి బాలకృష్ణ హీరో డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ మూవీని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఇందులో బాలయ్య నట విశ్వరూపం చూపించనున్నారని ముందు నుంచి పోస్టర్స్, టీజర్ పై బజ్ క్రియేట్ చేశారు మేకర్స్. డిసెంబర్ 5న ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. అప్పటికే బాలయ్యతోపాటు చిత్రయూనిట్ సైతం జోరుగా ప్రమోషన్స్ నిర్వహించారు. కానీ చివరి క్షణంలో ఈ సినిమా విడుదలను వాయిదా వేశారు. ఫైనాన్షియల్ వివాదాల కారణంగా ఈ సినిమా రిలీజ్ ఆగిపోయింది. 14 రీల్స్ ఎంటర్టైన్మెంట్స్ నుంచి తమకు రావాల్సిన రూ. 28 కోట్ల బకాయిని చెల్లించేవరకు అఖండ 2 సినిమాను నిలిపివేయాలని బాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈరోస్ ఇంటర్నేషనల్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఈరోస్ వాదనలతో ఏకీభవించిన కోర్టు అఖండ2 సినిమాపై స్టే విధించింది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ఫైనాన్షియల్ సమస్యలు అన్ని క్లియర్ అయ్యాయి. దీంతో అఖండ 2 సినిమా విడుదలకు మద్రాసు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని వీలైనంత త్వరగా రిలీజ్ చేయాలని భావిస్తున్నారట మేకర్స్. ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం అఖండ 2 చిత్రాన్ని డిసెంబర్ 12న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. రెండు తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 11న రాత్రి నుంచి ప్రీమియర్ షోలు పడనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా విడుదల పై అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది . ఈ చిత్రంలో సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు.

## నారి నారి నడుమ మురారి' సంక్రాంతి రిలీజ్ కి రెడీ



శర్వానంద్ 'నారి నారి నడుమ మురారి' సంక్రాంతి రిలీజ్ కి రెడీ అయ్యింది. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాని అనిల్ సుంకర నిర్మించారు. సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలు. ఈ సినిమా రిలీజ్ టైం లాక్ చేశారు. ఈ సంక్రాంతికి జనవరి 14న సినిమా విడుదల కానుంది. ప్రీమియర్ షో సమయం – సాయంత్రం 5:49. సాధారణంగా సినిమాలు ఉదయం లేదా తెల్లవారుజామున షోలతో ప్రారంభమవుతాయి. ఈ సినిమా సాయంత్రం రిలీజ్ ని ఎంచుకుంది శర్వానంద్ నటించిన శతమానం భవతి, ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాలు జనవరి 14న విడుదలయ్యాయి. ఆరకంగా ఈ సినిమాకి పాజిటివ్ సెంటిమెంట్ వుంది. ఈ పండుగకి చాలా పోటీ వుంది. పండగ చివర్లో సినిమాకు కాస్త పోటీ తగ్గుతుంది, సెలవలు కూడా మిగిలే ఉంటాయనే ఆలోచనలో వుంది టీమ్. అందుకే సాయంత్రం ఆటలతో సినిమా మొదలుపెడుతున్నారు. రామ్ అబ్బరాజు మంచి ఫ్యామిలీ టచ్ వున్న సినిమాలు తీసే దర్శకుడు. సామజవరగమన చిత్రానికి పని చేసిన నందు భాను ఈ టీమ్ లోనూ ఉన్నారు. ఇది పక్కగా పండగకి రావాల్సిన సినిమా అని దర్శక నిర్మాతల నమ్మకం. అందుకే ఇంతపోటీలోనూ కూడా వదులుతున్నారు.

## 'మోగ్లీ' సినిమా దర్శకుడికి అండగా సాయి ధరం తేజ్





బాలకృష్ణ 'అఖండ 2' అనుకున్న టైమ్ రిలీజ్ అయి ఉంటే ఈ వారం దాదాపు 15 కొత్త సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యేవి. అయితే అఖండ 2 మూవీ అనూహ్యంగా వాయిదా పడడం, రిలీజ్ డేట్ పై ఇంకా క్లారిటీ రాకపోవడంతో ఈ వారం సినిమాల రిలీజ్‌పై సందిగ్ధత నెలకొంది. ఒకవేళ 'అఖండ 2' డిసెంబరు 12న బాక్సాఫీసు ముందుకు వస్తే.. ఆ రోజు విడుదలయ్యేందుకు సిద్ధమైన పలు సినిమాలు వాయిదా పడే అవకాశాలున్నాయి. అందులో సుమ కుమారుడు రోషన్ హీరోగా నటించిన మోగ్లీ కూడా ఉంది. కలర్ ఫొటోతో జాతీయ అవార్డు అందుకున్న సందీప్ రాజ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. చాలా రోజులుగా కష్టపడి తెరకెక్కించిన మోగ్లీ సినిమా వాయిదా పడే అవకాశాలుండడంతో ఈ ట్యాలెంటెడ్ డైరెక్టర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. 'సినిమాపై ఎంతో ప్యాషన్ ఉన్న వ్యక్తులు ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు. కలర్ ఫొటో, మోగ్లీ ఈ ఈ రెండు సినిమాలకు సంబంధించి రెండు కామన్ పాయింట్స్ ఏంటంటే.. 1. అంతా సవ్యంగానే జరుగుతోందని అనుకుంటే.. విడుదల విషయంలో దురదృష్టం ఎదురవడం. 2. నేను. నాదే 'బ్యాడ్‌లక్' అనుకుంటున్నా.. 'డైరెక్టెడ్ బై సందీప్‌రాజ్' అని సిల్వర్ స్క్రీన్ పై నా పేరు చూసుకోవాలన్న కల రోజు రోజుకూ కష్టతరమవుతోంది. . రోషన్, సరోజ్, సాక్షి, హర్ష, డీవోపీ మారుతి, మ్యూజిక్ డైరెక్టర్ కాల భైరవ.. ఇలా అంకిత భావం ఉన్న ఎంతోమంది కష్టంతో 'మోగ్లీ' రూపొందింది. వారి కోసమైనా ఈ సినిమా విషయంలో మంచి జరగాలని ఆశిస్తున్నా' అని తన ఆవేదనకు అక్షర రూపమిచ్చారు సందీప్ రాజ్. కాగా సందీప్ ట్వీట్‌పై మెగా హీరో సాయి దుర్గాతేజ్‌స్పందించారు. 'డియర్ సందీప్.. మీ కష్టానికి తగ్గ ప్రతిఫలం ఊహించని విధంగా దక్కుతుంది. ధైర్యంగా ఉండండి. మీ విషయంలో మీరు గర్వపడండి. చివరకు సినిమా గెలుస్తుంది' అని సందీప్ కు భరోసా ఇచ్చాడు సాయి దుర్గాతేజ్. ఇక బేబీ నిర్మాత ఎస్కేఎన్ స్పందిస్తూ.. 'డియర్ సందీప్.. జాతీయ అవార్డు చిత్రం 'కలర్ ఫోటో'లో మీరు ఒక భాగం. ఈ అడ్డంకులన్నీ తాత్కాలికం. దిగులు పడొద్దు. మీ కష్టాన్ని ప్రేక్షకులు గుర్తిస్తారు, మద్దతు ఇస్తారు. ఆల్ ది బెస్ట్' అని విషెస్ చెప్పారు.

## ఉస్తాద్' పాటలపై ఫ్యాన్స్ ఆసక్తి

పవన్ కల్యాణ్ తో దేవిశ్రీ ప్రసాద్ కాంబో ఎప్పుడూ మిస్‌ఫైర్ కాలేదు. 'జల్సా' పాటలన్నీ సూపర్ హిట్టే. 'గబ్బర్ సింగ్' అయితే.. ఇక చెప్పాల్సిన పనిలేదు. 'సర్దార్ గబ్బర్ సింగ్' సినిమా ఫ్లాప్ అయినా, ఆల్బమ్ మాత్రం నిరుత్సాహ పరచలేదు. ఇప్పుడు మ-రోసారి వీరి కాంబోని చూసే ఛాన్స్ దక్కింది. 'ఉస్తాద్ భగత్‌సింగ్' తో. హరిష్ శంకర్‌కు మ్యూజిక్ విషయంలో మంచి టేస్ట్ వుంది. తన సినిమాల్లో పాటలన్నీ బాగుంటాయి. పైగా డీఎస్‌పీతో మంచి రాపో ఉంది. అందుకే 'ఉస్తాద్' లో పాటలెలా ఉంటాయో అని ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఉస్తాద్ నుంచి ఫస్ట్ సింగిల్ గా 'దేఖ్‌లేంగే' రాబోతోంది. ఈరోజు ప్రోమో వదిలారు. 'స్టెప్పేస్తే భూకంపం' అనే హుక్ లైన్ తో ప్రోమో వదిలారు. ఆ కాసేపటి ప్రోమోకే పవన్ ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. పవన్ లుక్, గ్రేస్, డ్రస్సింగ్ ఇవన్నీ ఫ్యాన్స్‌కి బాగా నచ్చేశాయి. పవన్ పై తన అభిమానాన్ని దేవిశ్రీ మరోసారి ఈ సినిమాతో చాటుకోబోతున్నాడని అనిపిస్తోంది. ఈమధ్య ఓ ఇంటర్వ్యూలో కూడా -ఉస్తాద్ ఆల్బమ్ గురించి ప్రస్తావించాడు దేవిశ్రీ. ఈ సినిమాలో పాటలు అదిరిపోయాయని, తాను ఓ పాట చూశానని, వన్స్ మోర్ అనాలనిపించేలా ఈ పాటన్ని డిజైన్ చేశారని, పవన్ కూడా చాలా కాలం తరవాత స్టెప్పులేయాలన్న ఉత్సాహం చూపించారని చెప్పుకొచ్చాడు దేవి. బహుశా.. ఈ పాటలోనే పవన్ శ్రద్ధగా స్టెప్పులేశారేమో అనిపిస్తోంది. సాధారణంగా ఆల్బమ్ లోని ది బెస్ట్ సాంగ్ నే ఫస్ట్ సింగిల్ గా వదులుతుంటారు. ఈ ఆల్బమ్ లోని బెస్ట్ సాంగ్ కూడా ఇదే అనిపిస్తోంది. ఈనెల 13న పూర్తి పాట బయటకు రాబోతోంది. ఆ రోజు హైదరాబాద్ లో ఓ ఈవెంట్ నిర్వహించే ఛాన్స్ వుంది. మార్చిలో -ఉస్తాద్‌ని రిలీజ్ చేసే ప్లానింగ్ లో ఉన్నారు నిర్మాతలు.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861